www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 అనంతపురం
గురువారం 31 ఆగస్టు 2017



హెచ్చెల్సీకి నీరు విడుదల



రేపటికి ఆంధ్రా సరిహద్దుకు చేరనున్న జలాలు

వివరాలు 12 లో



'అది నగర నడిబొడ్డు. మంత్రుల నుంచి జిల్లా కలెక్టర్ స్థాయి అధికారుల వరకూ అందరూ నిత్యం సంచరించే ప్రాంతం. అంతేకాదు.. ఉన్నతాధికారుల నుంచి ముఖ్యమంత్రి స్థాయి వరకు విడిది చేసే ప్రదేశం. అదే అనంతపురం నగరపాలక సంస్థ మున్సిపల్ గెస్ట్‌హౌస్. అయితే అలాంటి ప్రభుత్వ విడిది కేంద్రమే కబ్జాకు గురైంది. ఏకంగా గెస్ట్‌హౌస్ కాంపౌండ్‌లోనే అనుమతి లేకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్నారు. అయినా పాలకులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోకుండా కళ్లుమూసుకున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.'

అనంతపురంలోని మున్సిపల్ గెస్ట్‌హౌస్ స్థలంలో అక్రమ నిర్మాణం

- అనుమతి లేకున్నా.. కాంపౌండ్ లోపల పాగా
- రూ.లక్షల్లో చేతులు మారిన ముడుపులు
- కళ్లు మూసుకున్న పాలకులు, అధికారులు
- తెర వెనుక ఓ కీలక నేత అండదండలు

ఎవరి అండతో

బరితెగింపు



మున్సిపల్ గెస్ట్ హౌస్ కాంపౌండ్ లోపల అనుమతి లేకుండా నిర్మిస్తున్న దుకాణం షెడ్

అనంతపురం కార్పొరేషన్: నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎదురుగా మున్సిపల్ గెస్ట్‌హౌస్ ఉంది. అయితే గత కొన్నేళ్ల కిందట గెస్ట్ హౌస్ కాంపౌండ్‌కు, అగ్ని మాపక శాఖ కార్యాలయానికి మధ్యలో ఒక దుకాణం వెలసింది. అయితే దీనికి సుమారు 17 ఏళ్ల కిందట మున్సిపల్ కౌన్సిల్ నుంచి అనుమతి తీసుకున్నట్లు తెలుస్తోంది. నామమాత్రపు అద్దె చెల్లిస్తూ...దుకాణం పెట్టుకోడానికి అనుమతి ఉన్నట్లు సమాచారం. అయితే ఈ దుకాణం కేవలం రోడ్డు మార్జిన్‌లో నిర్మించుకోవాలని ...మిగతా 6లో

అధికారులపై కీలక నేత

కస్సు బుస్సు..



- కబ్జా తొలగింపునకు వెళ్లిన అధికారులపై ఓ నేత దురుసు ప్రవర్తన
- కంటతడి పెట్టిన మహిళా ఉద్యోగి
- ఉన్నతాధికారి వర్సెస్ కీలక నేత

వివరాలు 6లో...

టమోటా ధర

తగ్గుముఖం



మార్కెట్‌కు వచ్చిన టమోటా

అనంతపురం సప్తగిరిసర్కిల్

జిల్లాలో కొద్దిరోజులుగా భగ్గుమంటున్న టమోటా ధరలు ప్రస్తుతం తగ్గుముఖం పట్టాయి. దీంతో వినియోగదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే పంట సాగుచేసిన రైతన్నలు మాత్రం ఆందోళన చెందుతున్నారు. వారం రోజుల క్రితం వరకు మేలిరకం 15 కేజీల బాక్స్ ధర రూ. 300 నుంచి రూ.500 వరకు పలికింది. అలాంటిది ప్రస్తుతం వ్యాపారులు, రైతులు ఊహించని రీతిలో ధరలు తగ్గిపోయాయి. 15 కేజీల బాక్స్ రూ.250కి పడిపోయింది. జిల్లాలోని కళ్యాణదుర్గం, కంబదూరు, తనకల్లు, రాయదుర్గం, కణేకల్లు, బ్రహ్మసముద్రం, నల్లచెరువు, అనంతపురం రూరల్, రాప్తాడు, ధర్మవరం, కదిరి, నల్లమాడ, తాడిమర్రి, నార్పల, బత్తలపల్లి మండలాల్లో అత్యధికంగా టమోటా సాగుచేశారు. జిల్లా వ్యాప్తంగా 2 వేల హెక్టార్లలో సాగుచేసినట్లు ఉద్యానశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. 20 రోజుల క్రితం వరకూ వెయ్యి హెక్టార్ల పంటచేతికొచ్చింది. ధర కూడా బాగా పలకడంతో రై తులకు కాసుల వర్షం కురిసింది. గత ఏడాది పూర్తిగా నష్టపోయిన రైతులను అంతో ఇంతో ఊపిరి పీల్చుకునేలా చేసింది. అయితే మళ్లీ పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. ఇప్పుడు చేతి కొచ్చిన పంటకు గిట్టుబాటు ధర లభించ కపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధర ఇలాగే తగ్గుకుంటూ పోతే తమ పరిస్థితి మరింత అధ్వానంగా మారవచ్చునని ...మిగతా 12లో

వారం రోజుల్లో 15 కేజీల బాక్సు రూ.250కి పడిపోయిన వైనం


రైతన్నల దిగాలు

16

2

8న సీఎం చంద్రబాబు రాక!

- ఉరవకొండలో జలహారతికి ఏర్పాట్లు



పరిటాల రవీంద్ర పేదల గుండె చప్పుడు



పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మంత్రులు దేవినేని ఉమా, కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, బీకే పార్థసారథి, చమన్ తదితరులు

తాగునీటికే తొలి ప్రాధాన్యం

- మంత్రులు దేవినేని, కాలవ



6

8న సీఎం చంద్రబాబు రాక!

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, అనంతపురం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 8న జిల్లాకు రానున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న జలహారతి కార్యక్రమానికి ఆయన హాజరుకానున్నట్లు తెలిసింది. 6న ఉత్తరాంధ్ర, 7న కోస్తా, 8న రాయలసీమ జిల్లాల్లో పర్యటించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇం దులో భాగంగా ఉరవకొండలో కార్యక్రమం నిర్వహించే అవకాశాలున్నాయని సమాచారం. ఎంపీటీసీ సభ్యుల నుంచి ఎమ్మెల్యేలు, మంత్రుల వరకు టీడీపీ శ్రేణులన్నీ జలంతో అనుసంధానం కావాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి జలహారతి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. ఇందులో భాగంగా ఉరవకొండ ప్రాంతంలో 36వ ప్యాకేజీకి శంకుస్థాపన చేయవచ్చునని అధికార వర్గాల సమాచారం. బుధవారం తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి నీటిని విడుదల చేసినందున ముఖ్యమంత్రి వచ్చే సమయానికి పీఏబీఆర్‌లో కొంత నీరు చేరే అవకాశం ఉంది. ఇందులో భాగంగానే జలహారతికి అక్కడ సౌకర్యంగా ఉంటుందని భావించి ముఖ్యమంత్రి పర్యటించే అవకాశాలున్నాయి. హంద్రీనీవా సుజలస్రవంతి కాలువ వెడల్పు పనులు 60 శాతం పూర్తయినందున ఈ కార్యక్రమాన్ని హంద్రీనీవా కాలువ మీదుగానే చేసే అవకాశాలున్నట్లు సమాచారం.

2019లోనూ టీడీపీదే అధికారం

ప్రతిపక్ష నాయకుడిగా జగన్ అనర్హుడు

విలేకరుల సమావేశంలో ఎంపీ నిమ్మల

చెన్నేకొత్తపల్లి: టీడీపీ మూడేళ్ల పాలనలో రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలయ్యాయని, సీఎం చంద్రబాబునాయు డి పాలన పట్ల ప్రజల్లో రోజురోజుకూ విశ్వాసం పెరుగుతోందని, 2019 ఎన్నికల్లోనూ టీడీపీదే మళ్లీ అధికారమని హిందూపురం ఎంపీ నిమ్మల కిష్టప్ప పేర్కొన్నారు. చెన్నేకొత్తపల్లిలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల స మావేశంలో మాట్లాడారు. రాష్ట్రం విడిపోకముందు చంద్రబాబునాయుడు ఎన్నో వాగ్దానాలు చేశారని, అయితే ఒక్కసారిగా రాష్ట్ర విభజనతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తాయన్నారు. అయినా ప్రతివాగ్దానం నెరవేరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనం నంద్యాల ఉప ఎన్నిక ఫలితమేనన్నారు. అయితే ప్రతిపక్ష నేత జగన్ ప్రజల్లోకి వచ్చి ముఖ్యమంత్రిపై అనుచితవ్యాఖ్యలు చేయడం, తనవెంట ఉన్న అనుచరవర్గం కూడా అదేదారిలో పయణించడాన్ని ప్రజలు అసహ్యించుకున్నారన్నారు. జగన్ వ్యవహారశైలిని చూస్తుంటే ప్రతిపక్షనేతగా కూడా అనర్హుడని, ఇక రాష్ట్ర సీఎంగా ఆయనను ప్రజలు అంగీకరించరన్నారు. తన భాష మార్చుకోకపోతే చివరికి ప్రతిపక్ష హోదా కూడా పోతుందని, వైసీ పీ చాప చుట్టేయాల్సి ఉంటుందన్నారు. త్వరలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తూ ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ యజ్జే శంకర్, కన్వీనర్ రామకృష్ణారెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీరాములు, మాజీ సర్పంచ్ రామాంజినేయులు, బసంపల్లి బయన్న, కాన శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ రామాంజినేయులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో కుప్పం తరువాత రాప్తాడే




రామగిరిలో కార్మిక భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు, మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమ

పలు ప్రారంభోత్సవాల్లో మంత్రి దేవినేని ఉమా

రామగిరి: మండలంలో జరిగిన అభివృద్ధిని చూస్తుంటే ఆనందంగా ఉందని, కుప్పం తరువాత అంతటి అభివృద్ధిని రాప్తాడు నియోజకవర్గంలో మంత్రి పరిటాల సునీత చేశారని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కొనియాడారు. పరిటాల రవీంద్ర 60వ జయంతి సందర్భంగా బుధ వారం మంత్రి దేవినేని ఉమాతో పాటు, సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీని వాసులు చేతుల మీదుగా సుమారు రూ. 4కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రామగిరిలో రూ.50 లక్షలతో ని ర్మించిన కార్మిక భవనాన్ని, రూ.7 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. కంచికుంటలో రూ.7 లక్షలతో అంగన్‌వాడీ భవనం, కొత్తగేరిలో రూ.13.80 లక్షలతో వాటర్‌ప్లాంటు, రూ.2కోట్లతో నసనకోట-ముత్యాలంపల్లి రోడ్డు, రూ.90 లక్షలతో ఆర్.కొత్తపల్లిలో సీసీ.రోడ్డు, రూ.12.10 లక్షలతో పీర్లచావడికి ప్రారంభోత్సవాలు చేశారు. ఆర్.కొత్తపల్లిలో రూ.8 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. రామగిరి కార్మికభవన్ వద్ద జరిగిన సమావేశంలో మంత్రి దేవినేని మాట్లాడుతూ... ఇక్కడ అభివృద్ధిని చూస్తుంటే సంతోషం కలుగుతోందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక్కరూపాయి కూడా ఇవ్వకపోవడంతో ఆ కసి, పట్టుదలతో మంత్రి పరిటాల సునీత అభివృద్ధి పనులు చేశారన్నారు. సునీత చేసిన ఈ అభివృద్ధి పనులతో పరిటాల రవీంద్ర ఆత్మ శాంతిస్తుందన్నారు. పరిటాల సునీత మాట్లాడుతూ..ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రుల సహకారంతో ఇంతటి అభివృద్ధి సాధించానన్నారు. జడ్పీచైర్మన్ చమన్, నాయకులు ఎల్.నారాయణచౌదరి, రంగయ్య, రామ్మూర్తినాయుడు, ఎంపీపీ బడగొర్ల ఆంజనేయులు, మండల కన్వీనర్ సుబ్బరాయుడు, ఉపాధ్యక్షుడు పరంధామయాదవ్, గాలిమరల కార్మిక సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, అధికారులు, సర్పంచ్ శ్రీనివాసులు, కాంట్రాక్టర్ నందగోపాల్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

కనగానపల్లిలో...

మండలంలోని ముక్తాపురంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని, బీసీ కమ్యూనిటీహాల్‌ను మంత్రులు దేవినేని, పరిటాల సునీత బుధవారం ప్రారంభించారు. ఆదర్శకాలనీలో రూ.7 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. రూ.5 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు, సర్పంచ్ సూర్యశేఖర్‌రెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నెట్టెం వెంకటేశు, కన్వీనర్ అంజినప్ప, ముకుందనాయుడు, రాజాకృష్ణ, రామకృష్ణ, మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు దానిమ్మ సాగుపై శిక్షణ

అనంతపురం కలెక్టరేట్: అనంతపురం ప్రాంతీయ ఉద్యాన శిక్షణ కేంద్రంలో గురువారం దానిమ్మ సాగుపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉద్యాన డీడీ సుబ్బరాయుడు, శిక్షణకేంద్రం ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గుప్తా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాస్త్రవేత్తలు శ్రీనివాసులు, విజయశంకర్‌బాబు ముఖ్యఅతిథులుగా హాజరై రైతులకు శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణకు హాజరయ్యే రైతులకు ఉచిత భోజన సదుపాయంతోపాటు బస్సు చా ర్జీలు ఇవ్వనున్నామన్నారు. ఈ అవకాశాన్ని ఔత్సాహిక రైతులు సద్వినియో గం చేసుకోవాలని కోరారు.

ప్రజానాయకుడు పరిటాల రవీంద్ర

మాంస ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాష్‌నాయుడు

చంద్రదండు ఆధ్వర్యంలో అన్నదానం



పేదలకు అన్నదానం చేస్తున్న ప్రకాష్‌నాయుడు, రాజారావు

అనంతపురం అర్బన్: ప్రజానాయకుడు పరిటాల రవీంద్ర అని చంద్రదండు వ్యవస్థాపకుడు, మాంస ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాష్‌నాయుడు కొనియాడారు. పరిటాల రవీంద్ర 60వ జయంతిని చంద్రదండు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఝాన్సీలక్ష్మిబాయి నగరపాలక పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. తొలుత పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూజలు చేసి పూలమాలలు వేసి తమ అభిమానం చాటుకున్నారు. అదే పాఠశాలలోనే వందలాది పేదలకు, విద్యార్థులకు అన్నదానం చేశారు. అనంతరం ప్రకాష్‌నాయుడు మాట్లాడుతూ.. బడుగుల కోసం పరిటాల రవీంద్ర చేసిన సేవలు జీ వితాంతం గుర్తుండిపోతాయన్నారు. ఆయన బతికున్నంత కాలం పేదల పక్షా న నిలబడి పోరాటాలు చేశారన్నారు. నాయకుడుగా, కార్యకర్తలకు అండగా నిలిచి ఆత్మస్థైర్యం నింపారన్నారు. అందుకే ఆయన మరణించినా ఇంకా తమ కళ్ల ముందు కదులుతున్నట్లు ఉంటుందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. మంత్రి పరిటాల సునీత, యువనేత శ్రీరామ్ రవీంద్ర ట్రస్టు పేరుతో చేపడుతున్న సేవలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో చంద్రదండు జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ రాజారావు, నాయకులు జాఫర్‌వలి, సలీం, ఖాజానిజాముద్దీన్, ఐవీ నాయుడు, దివాకర్ నా యుడు, సుదర్శన్, చంద్ర, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

కసాపురం: కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



ఖాద్రి: శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 31 న గురువారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 గంటల నుండి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది.



మినీ లోకం






శుభాకాంక్షలు : శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త అశోక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న సాగునీటి సంఘం అధ్యక్షుడు దండు శ్రీనివాసులు, చెన్నయ్య, సూర్యనారాయణరెడ్డి తదితరులు, కేక్ కట్ చేస్తున్న శమంతకమణి, అశోక్, యామినీబాల, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దేగల కృష్ణమూర్తి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ మాసూలు చంద్ర, గ్రంథాలయ డైరెక్టర్ రవీంద్రారెడ్డి, టీడీపీ నాయకుడు గంగాధర్



అశోక్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు అమ్మలదిన్నె చితంబరదొర, ఆదినారాయణ



శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు నాగప్రసాద్ నాయుడు, తరిమెల విజయ్‌కుమార్



శుభాకాంక్షలు తెలుపుతున్న మారుతీనాయుడు, కొండయ్య

గుంతకల్లులో దాహం.. దాహం

పక్షం రోజుల కౌంట్ డౌన్

రెండు వారాల్లో నీరు రాకపోతే అవస్థలే..

హెచ్చెల్సీ నీటిపైనే ఆశలు

చర్యలపై కుస్తీపడుతున్న మున్సిపల్ అధికారులు

గుంతకల్లు: పక్షం రోజుల్లో ఎస్ఎస్ ట్యాంకులకు నీరందకపోతే గుంతకల్లు పట్టణానికి తాగునీటి గండం తప్పేలా కనిపించడంలేదు. పట్టణంలో రెండు ఎస్ఎస్ ట్యాంకులున్నా ఎనిమిది నెలలు సంపూర్ణంగా తాగునీటిని అందించలేని దుస్థితి ఏర్పడుతోంది. సమ్మర్ స్టోరేజి ట్యాంకుల్లో నిల్వచేస్తున్న నీటిపై రోజుల వారీగా వేసుకున్న లెక్కలు ఇప్పుడు తారుమారవుతున్నాయి. పది నెలలు నిరాటంకంగా నీటిని వాడుకోవచ్చుననే అంచనాలు ఐదు నెలలు తిరిగేసరికల్లా తిరగబెడుతున్నాయి. రోజు విడిచి రోజు (రెండు రోజులకోసారి) పరిస్థితి నుంచి ఐదు రోజులకోసారి నీటిని వదిలే స్థితికి పురపాలక సంఘం చేరుకుంది. ఇప్పటికే పట్టణంలో తాగునీటి ఎద్దడితో జనం అవస్థలు పడుతున్నారు. మరో రెండు వారాల్లో హంద్రీనీవా, హెచ్చెల్సీ నుంచి నీరు రాకపోతే మాత్రం పట్టణంలో దాహాకారాలు మిన్నంటనున్నాయి. అందులో గుంతకల్లులో పొంచి ఉన్న తాగునీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి పురపాలక సంఘ ఇంజనీరింగ్ అధికారులు సిద్ధమయ్యారు. బుధవారం నుంచి హెచ్చెల్సీకి నీరు విడుదల చేసినందున ఆ నీటిపై గుంతకల్లువాసులు ఆశలు పెట్టుకున్నారు. శ్రీశైలం డ్యాంలో 55 టీఎంసీల నీరుంటే తప్ప హంద్రీనీవాకు ఎత్తిపోతలు ప్రారంభం కావు. కానీ ప్రస్తుతం 22 టీఎంసీల నీరే ఉన్నందున ఆ నీటిపై ఎలాగూ ఆశలు లేవు కాబట్టి హెచ్చెల్సీ నీటిపైనే ఈ ప్రాంత్రపజలు ఆశలు పెట్టుకున్నారు. అయితే ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి అమలు చేయనున్నందున సమయానికి అవి చేరుకుంటాయా లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయి.



దాదాపుగా ఖాళీ అయిన గుంతకల్లు అదనపు ఎస్ఎస్ ట్యాంకు

‘పైసా వసూల్’ ప్రతిభా పురస్కారాలు

జిల్లాలో 10 మందికి రూ. 10 వేలు చొప్పున మంజూరు... చెక్కులు పంపిణీ చేసిన గ్రంథాలయ చైర్మన్

అనంతపురం అర్బన్: సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 101వ సినిమా ‘పైసావసూల్’ విడుదల నేపథ్యంలో ఆయన అభిమాన సంఘం నాయకుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్ మోద్దీన్ ప్రతిభాపురస్కారాలు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలైన తమ అభిమానుల పిల్లల్లో 101 మంది ప్రతిభావంతులను గుర్తించి.. వారికి నగదు ప్రోత్సాహకం అందజేయాలని బాలకృష్ణ నిర్ణయించారు. ఇందులో భాగంగా జిల్లాలో టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చూపిన 10 మందికి పురస్కారాలు మంజూరు చేశారు. సంధ్య (అనంతపురం), భార్గవ (అనంతపురం), వినయ్ కుమార్ (తాడిపత్రి), హరీఫ్ (ఉరవకొండ), వెంకటకార్తిక్ (ధర్మవరం), అస్మిత (హిందూపురం), కమలమ్మ (హిందూపురం రూరల్) తోపాటు అదే హిందూపురం నియోజకవర్గంలో మరో ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. సినిమా నిర్మాత ఆనందప్రసాద్ పంపిన చెక్కులను బుధవారం జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో గౌస్‌మోద్దీన్ ఐదుగురు విద్యార్థులకు పంపిణీ చేశారు. మిగతా ఐదుగురికీ గురువారం హిందూపురంలో అందజేయనున్నారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ.. పేద విద్యార్థులను ప్రోత్సహించడం కోసం ప్రతిభా పురస్కారాలు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. మిగతా జిల్లాల్లో ఇద్దరుముగ్గురికి చొప్పున ఇవ్వగా.. ఇక్కడ మాత్రం 10 మందికి మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణకు, నిర్మాత ఆనందప్రసాద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ అభిమానుల సంఘం నాయకులు గోపీనాథ్, రాయుడు, గోపాల్, ఆది, రంగనాయకులు, మణిరవి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

బ్రహ్మసముద్రం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల కింద అందజేసే సబ్సీడీ రుణాలకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, ఆయా బ్యాంకుల అధికారులు, ఈఓఆర్డీ ఆదినారాయణలు ఇంటర్వ్యూలను నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. అర్హులైన వారిని జన్మభూమి కమిటీ సభ్యులు ఎంపికచేసి వారికి రుణాలు అందేలా చూస్తామని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు తెలిపారు. ఆంధ్రాబ్యాంకు పరిధిలో బీసీలకు 32 యూనిట్లు, ఎస్సీలకు 24, కాపులకు 20, మైనార్టీలకు 2, ఎస్టీలకు 1యూనిట్లు మంజూరయ్యాయన్నారు. గుమ్మఘట్ట ఆంధ్రాబ్యాంకు పరిధిలో బీసీ 9, ఎస్సీ 6, కాపు 17 యూనిట్లు మంజూరయ్యాయని, అర్హులైన వారిని కమిటీసభ్యులు ఎంపికచేయగానే రుణాలు ఇస్తామన్నారు.

మున్సిపాలిటీకి 2,950 గృహాల మంజూరు

చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి వెల్లడి

కళ్యాణదుర్గం రూరల్: పురపాలక సంఘ పరిధిలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మొదటి విడతగా 2,950ఇళ్లు మంజూరయ్యాయని మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పురపాలక సంఘ పరిధిలో అపార్ట్‌మెంట్ హౌసింగ్ ప్రాజెక్టు కింద 1393 ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఉండి గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి (బీఎల్‌సీ) కింద 1557ఇళ్లను మంజూరు చేసిందన్నారు.

ఇప్పటికే సుమారుగా 4వేలకు పైగా ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్నారని, అర్హులైన వారిని గుర్తించే దిశలో అధికారులు సమాయత్తమవుతున్నారు. త్వరలోనే అర్హులైన వారందరికి ఇళ్లు మంజూరుచేస్తామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బిక్కి గోవిందప్ప, జీపీ నారాయణ, రాజశేఖర్, నూర్ మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 30, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 40, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : జయజానకి నాయక , **వెంకటేశ్వర** : ఆనందోబ్రహ్మ,
నూర్‌ముబారక్ : వివిపి 2

4న ఉపాధ్యాయులకు క్రీడాపోటీలు

శెట్టూరు: మండలవ్యాప్తంగా పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు గురుపూజోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 4న క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా ఉపాధ్యాయులకు చెస్, మ్యూజికల్ చైర్స్, పురుషులకు వాలీబాల్, క్యారంబోర్డు పోటీలను నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల బోధనలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం అన్న అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కావున ఉపాధ్యాయులు హాజరు కావాలన్నారు.

అనారోగ్యంతో చిన్నారి మృతి

శెట్టూరు: మండల పరిధిలోని మాకొడికి గ్రామానికి చెందిన వడ్డే చిన్ని (12) అనే బాలిక అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందింది. బంధువులు, గ్రామస్తులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. చిన్ని గత రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతూ బత్తలపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. వైద్య సిబ్బంది మాత్రం కిడ్నీ వ్యాధితో మృతిచెందిందని తెలిపారు. ఏదిఏమైనా చిన్నారి మృతి పలువురిని కలచివేసింది.

పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

బ్రహ్మసముద్రం: మండలంలోని నంజాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ ఓబులపతి తనిఖీ చేశారు. బుధవారం పాఠశాలకు వెళ్లి రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, తదితర వాటిని పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీచేసి విద్యార్థులతో ఆరాతీశారు. మెనూ ప్రకారం కోడిగుడ్డు, అరటిపండు సక్రమంగా అందజేస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, ఆకుకూరలు అధిక మోతాదులో ఉండేలా చూడాలని, పౌష్టికాహారం అందించేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు నయం



వైద్య శిబిరంలో పాల్గొన్న ఆయుర్వేద వైద్యులు

కంబదూరు: ఆయుర్వేద వైద్యంతోనే దీర్ఘకాలిక వ్యాధులకు విముక్తి లభిస్తుందని ఆయుర్వేద వైద్యాధికారి రాధాకుమారి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని జెక్కిరెడ్డిపల్లిలో ఆయుర్వేద వైద్య బృందం ఆధ్వ ర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ గ్రామంలో జ్వరాల బారిన పడిన గ్రామస్తులు అధికంగా ఉండడంతో వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జ్వరాలు, కీళ్లనొప్పులు, గ్యాస్ట్రిక్‌లకు ఆయుర్వేద మందులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో కాంపౌండర్ మహేంద్రబాబు, ఆయుర్వేద వైద్య సిబ్బంది, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే సబ్సిడీ రుణాలు మంజూరు చేయండి





మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ - ధ్రువీకరణ పత్రాలను స్వీకరిస్తున్న అధికారులు

కళ్యాణదుర్గం రూరల్: అర్హులైన వారికి సబ్సీడీ రుణాలు సకాలంలో మంజూరుచేసేలా బ్యాంకు అధికారులు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బిక్కి రామలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బీసీ, కాపు, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ల పరిధిలో సబ్సీడీ రుణాలు మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఆంధ్రాబ్యాంకు పరిధిలో బీసీ కార్పోరేషన్ పరిధిలో 8యూనిట్లు, కాపులకు 14యూనిట్లు, మైనార్టీలకు 5యూనిట్లు, ఎస్సీలకు 14, ఎస్టీలకు 2యూనిట్లు, గ్రామీణ బ్యాంకు పరిధిలో బీసీలకు 8యూనిట్లు, కాపులకు 14, మెనార్టీలకు 8, ఎస్సీలకు 13, ఎస్‌బీఐ పరిధిలో బీసీలకు 16, కాపులకు 28, మైనార్టీలకు 11, ఎస్సీలకు 13, ఎస్టీలకు 2యూనిట్లు, సిండికేట్ బ్యాంకు పరిధిలో బీసీలకు 8, కాపులకు 14, మైనార్టీలకు 7, ఎస్సీలకు 13, ఎస్టీలకు 2యూనిట్లు మంజూరయ్యాయన్నారు. వాల్మీకి, నాయిబ్రాహ్మణ ఫెడరేషన్లకు సంబంధించి 2 యూనిట్లు మంజూరయ్యాయని, వీటన్నింటికి కలిసి 754 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. అర్హులైన వారి ధ్రువీకరణ పత్రాలు పరిశీలించి బ్యాంకు రుణాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు మనోజ్, ప్రసాద్, తిరుమలేష్, జి.కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట గోపాల మిత్రల భిక్షాటన

అనంతపురం కలెక్టరేట్ : తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ... గోపాల మిత్రలు వినూత్న నిరసన తెలిపారు. పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట గోపాల మిత్రలు చేపట్టిన ధర్నా కార్యక్రమం బుధవారం 12వ రోజు కొనసాగింది. ఇందులో భాగంగా పశుసంవర్థక శాఖ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు మూకటి చేతపట్టుకొని భిక్షాటన చేస్తూ గోపాల మిత్రలు నిరసన తెలిపారు. తమను గత ఏడాది నిర్దాక్షిణ్యంగా తొలగించడం వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ... జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ప్రజాప్రతినిధులు తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జేడీకి ఆదేశాలు జారీ చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఆ మేరకు సంబంధిత అధికారులు గత ఏడాది తొలగించిన 67 మందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. తమ కుటుంబాలురోడ్డున పడేందుకు కారణమైన సంబంధిత అధికారి, సూపర్‌వైజర్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన గోపాల మిత్ర నరసింహులుకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకునే వరకూ నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

గ్రామాల్లో వైద్య సిబ్బంది పర్యటన



సీవీ తండాలో అవగాహన కల్పిస్తున్న ఎంపీహెచ్‌ఈఓ

కంబదూరు: వైద్య సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి ప్ర త్యేక వాహనంలో ఆయా గ్రామాల్లో విషజ్వరాల నివారణకు పర్యటించారు. బుధవారం ఎంపీహెచ్‌ఈఓ కుమార వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సీవీ తండా, వైసీపల్లి, నూతిమడుగు, కంబదూరు, కొత్తూరు గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విషజ్వరాల ని వారణకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో పర్యటించి అక్కడికక్కడే మందులను పంపిణీచేస్తున్నారు. కంబదూరు మండలంలో విషజ్వరాలు ఎక్కువగా సోకడంతో వైద్యబృందం ప్రత్యేక వాహనంలో గ్రామగ్రామాన పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ రాజేంద్రమ్మ, సూపర్‌వైజర్‌లు సత్యనారాయణ, మహమ్మద్, ఆరోగ్య కార్యకర్తలు ఎల్లమరాజు, నారాయణ, నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలపరిధిలోని మాకొడికి గ్రామంలో సీజనల్ వ్యాధులుప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డివిజనల్ ప్రత్యేక వైద్యాధికారి గంగాధర్‌రెడ్డి, వైద్యాధికారిణి ముబిసిరాభేగం, సూపర్‌వైజర్ మేరిలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం ఆశాజ్యోతి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్‌కు తరలిరండి : యూటీఎఫ్

శెట్టూరు: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ సెప్టెంబర్ 1న చేపట్టిన మిలియన్ మార్చ్‌కు తరలిరావాలని మండల యూటీఎఫ్ అధ్యక్షుడు అబ్దుల్ వహబ్‌ఖాన్, కార్యదర్శి రవిశంకర్, కోశాధికారి తిప్పేస్వామిలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన మిలియన్ మార్చ్‌కు ఉపాధ్యాయులు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.

కుందుర్పిలో భక్తిశ్రద్ధలతో మారెమ్మ జాతర

కుందుర్పి: మండలంలో మారెమ్మ జాతరను అంగరంగ వైభవంగా చేపట్టారు. మండల పరిధిలోని నిజవెళ్లి, మాయదార్లపల్లి, వడ్డుపాళ్యం, మలయనూరు, తదితర గ్రామాల్లో బుధవారం మారెమ్మ జాతరను నిర్వహించారు. ఆలయాల్లో మారెమ్మ దేవతకు తమలపాకులతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రధాన రహదారిలో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు. శాంతి కోసం ఆలయం ముందు జంతుబలి ఇచ్చారు. మహిళలు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

కేజీబీవీలో తాగునీటి ఎద్దడి

రెండురోజులకోసారి స్నానాలు చేస్తున్న విద్యార్థినులు - మరమ్మత్తులకు నోచుకోని మరుగుదొడ్లు

కుందుర్పి: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో తాగునీటి సమస్య నెలకొనడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం శ్రీరామిరెడ్డి తాగునీటి పైప్‌లైన్, బోరు కూడా వేశారు. అయితే బోరులో భూగర్భజలాలు అడుగంటిపోవడంతో నీరు సరఫరా కావడం లేదు. శ్రీరామిరెడ్డి పైప్‌లైన్ ద్వారా మూడు రోజులకు ఒకసారి నీరు సరఫరా అవుతున్నాయి. 250మంది విద్యార్థినులు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలోని విద్యార్థులకు నీటి సమస్య ఉండడంతో బాలికలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో నీరు లేకపోవడంతో విద్యార్థులు వారి దుస్తులను ఇళ్లకు తీసుకెళ్లి ఉతుక్కోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అదేవిధంగా రెండు రోజులకు ఒకసారి స్నానాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాలలోని కొన్ని మరుగుదొడ్లలోని పైప్‌లైన్‌లు బ్లాక్ అయి పాఠశాల పక్కనే మురికి గుంతగా మారింది. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. బ్లాక్ అయిన పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయించాలని, శ్రీరామిరెడ్డి నీరు మూడు రోజులకు ఒకసారి సరఫరా అవుతున్నాయని ప్రజాప్రతినిధుల దృష్టికి ఎన్నిమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.



పాఠశాల ఆవరణంలో మురికినీరు



కుందుర్పి కేజీబీ పాఠశాల

పాఠశాలకు నీటి సరఫరా చేయండి : నందిని



పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. రెండు రోజులకు ఒకసారి స్నానాలు చేయాల్సి వస్తోంది. మురికినీరు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలి.

నీటి సమస్య తీవ్రంగా ఉంది : వందన



పాఠశాలలో నీటి సమస్య తీవ్రంగా మారింది. శ్రీరామిరెడ్డి నీరు మూడు రోజులకు వస్తుండడంతో స్నానాలకు ఇబ్బందిగా ఉంది. బట్టలు కూడా ఉతుక్కోలేని పరిస్థితి. నీటి సమస్యను పరిష్కరించి ఇబ్బంది లేకుండా చూడాలి.

రాయదుర్గం సమాచారం

చెట్ల సంరక్షణతోనే వాతావరణ సమతుల్యత

బొమ్మనహాళ్ : పచ్చని చెట్లను సంరక్షించినప్పుడే వాతావరణ సమతుల్యత ఏర్పడుతుందని, పచ్చదనంతో వర్షాలు కురుస్తాయని ఎంపీడీవో గంగన్న, ఈసీ మునెప్ప అన్నారు. బుధవారం గోవిందవాడ, కందేపల్లి, కళ్లుహోళ, బొల్లనగుడ్డంలలో జరిగిన ఉపాధిహామీ పనులు, చెట్ల పెంపకం పనులను పరిశీలించారు. బొల్లనగుడ్డం వద్ద అవెన్యూ ప్లాంటేషన్ కింద నాటిన 1800 మొక్కలను పరిశీలించారు. కేవలం రెండేళ్లలోపే చెట్లు ఏపుగా ఎదిగాయని, పొలంలో నాటిన నేరేడు, ఉసిరి, జామ, సీతాఫలం మొక్కలతో పంచాయతీలకు ఆదాయం వస్తుందన్నారు. మూడేళ్ల పాటు ఉపాధి హామీ పథకం ద్వారా చెట్ల సంరక్షణ ఉంటుందని, అనంతరం పంచాయతీ పాలకులు ప్రజలు భాగస్వామ్యంతో మొక్కల సంరక్షణ జరిగినచో భవిష్యత్తు తరాలకు పంచాయతీకి ఆదాయం లభిస్తుందన్నారు. వివిధ గ్రామాల వద్ద నిర్మించిన ఊట కుంటలు, పంట కుంటలు, తదితర పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఈసీ మునెప్ప, ఆర్‌డబ్ల్యూఎస్ వర్క్‌ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, ఎంపీటీసీ గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్లు మల్లి, రామాంజి, రైతులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కోడిగుడ్లలో పురుగులు

ఆందోళనలో విద్యార్థులు



పాడైపోయిన కోడిగుడ్లు

కణేకల్లు : ప్రభుత్వం ఏజెన్సీల ద్వారా పాఠశాలలకు సరఫరా చేసిన కోడిగుడ్లలో పురుగులు వస్తుండగా, మరికొన్ని కోడిగుడ్లు కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. కణేకల్లులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు సరఫరా చేసిన కోడిగుడ్లలో ఇలా పురుగులు రావడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. బాలికల పాఠశాలలో 400 మంది విద్యార్థులుండగా రాయదుర్గానికి సంబంధించిన ఓ ఏజెన్సీనిర్వాహకులు రెండు వారాలకు సరిపోయే కోడిగుడ్లను ఒకేసారి అందజేసి వెళ్లిపోతారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వారానికి సరిపడా కోడిగుడ్లను ఒక్కసారి సరఫరా చేయాల్సి ఉంటుంది. కానీ ఏజెన్సీ నిర్వాహకులు ఇవేమీ పట్టించుకోకుండా 15 రోజులకొకసారి గుడ్లను పాఠశాలకు చేరవేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కాలయాపన జరిగి కోడిగుడ్లు పురుగులు పట్టడంతో పాటు కుళ్లిపోయి తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతాయి. ఈ పరిస్థితుల్లో వాటిని తినలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుండగా పిల్లలు అనారోగ్యానికి గురైతే తమపై ఎక్కడ వస్తుందోనని ఉపాధ్యాయులు భయపడుతున్నారు. మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఇదే పరిస్థితి ఉన్నట్లు పలువురు ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. హెచ్‌ఎం శాంతాబాయి దీనిపై మాట్లాడుతూ పురుగులు పట్టిన కోడిగుడ్ల వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యమైన కోడిగుడ్లు అందించాలన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆమె చెప్పారు.

నీటి సంరక్షణ పనులకే ప్రాధాన్యం

బొమ్మనహాళ్ : గ్రామాల్లో నీటి సంరక్షణ పనులకే ఉత్తమ ప్రాధాన్యతనిస్తున్నామని గ్రామాలు, రైతుల పొలాల వద్ద చెక్‌డ్యామ్‌లు, నీటి కుంటలు, పురాతన చెరువుల మరమ్మతు పనులను విరివిగా చేపడుతున్నట్లు రాయదుర్గం డివిజన్ మైనర్ ఇరిగేషన్ డీఈఈ నరసింహమూర్తి తెలిపారు. బుధవారం ఉంతకల్లు, బండూరు, దేవగిరి, ఉద్దేహాళ్, కళ్లుహోళ, బొల్లనగుడ్డం వద్ద నీరు-చెట్టు పథకం కింద చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ చెన్నయ్య, వర్క్ ఇన్స్‌పెక్టర్ హనుమంతరెడ్డి, ఎంపీటీసీ గోపాల్, శీనప్ప, అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించండి

కణేకల్లు : కణేకల్లు క్రాసింగ్‌లోని గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలను పరిశీలించారు. పాఠశాలకు సరఫరా అవుతున్న నీరు ఉప్పునీరుగా ఉండటంతో ఉపయోగపడటం లేదని పేర్కొన్నారు. లక్షలు ఖర్చుపెట్టి శ్రీరామిరెడ్డి పథకం ద్వారా పైపులైన్ వేసి నీరు సరఫరా చేసినప్పటికీ అవి కనీసం స్నానం చేయడానికి కూడా పనికిరావన్నారు. ఇక మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడంతో ప్రతినిత్యం టాయిలెట్లకు వెళ్లేందుకు విద్యార్థులు పడరానిపాట్లు పడుతున్నారని ఆరోపించారు. పాఠశాలలో శుభ్రమైన వాతావరణం కూడా లేకపోవడంతో విద్యార్థులు తరచూ అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అనిల్‌కుమార్, మహమ్మద్, పీరాబాషా, మారుతి పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న నాయకులు

మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు ఆలస్యం తగదు : సీపీఎం

అనంతపురం టౌన్: మహిళల రక్షణకోసం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు ఆలస్యం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ అన్నారు. బుధవారం ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి, సావిత్రిల ఆధ్వర్యంలో స్థానిక గణేనాయక్‌భవన్‌లో యువతులకు రాజకీయ శిక్షణాతరగతులను ప్రారంభించారు. కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో ఆలస్యం ఎందుకు వహిస్తున్నారో అధికారులు, పాలకులు ఎవరికివారు ప్రశ్నించుకోవాలన్నారు. మహిళలపై కేంద్ర, రాష్ట్ర ప్రభడుత్వాలకు చిత్తశుద్ధి లేదనడానికి ఈ బిల్లు అమలు చేయకపోవడమే ఉదాహరణ అని పేర్కొన్నారు. తొలిరోజు తరగతుల్లో ఐద్వా నగర అధ్యక్షురాలు యమున జాతీయోద్యమంలో మహిళల పాత్ర అనే అంశంపై బోదించారు. నాడు బ్రిటీష్ పాలనలో ప్రభుత్వం వ్యవహరించిన ధోరణినే నేడు మద్యం షాపుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అవలంబిస్తోందన్నారు. ఈ పరిస్థితులను ఎదుర్కోడానికి కూడా ఉద్యమాలు తప్ప మరో మార్గం లేదని వివరించారు. అనంతరం డాక్టర్ ప్రగతి మాట్లాడుతూ మహిళాలోకంపై టీవీ సీరియల్స్, సినిమాల ప్రభావం అనే అంశంపై బోధించారు. మంచి సినిమా, సీరియల్ ఏదైనా మనల్ని ఆలోచింపజేసేదిగా వుండాలన్నారు. కానీ ప్రస్తుతం వస్తున్న సినిమాలు మహిళల పాత్రను తగ్గించేలా వుంటూ, సీరియల్స్‌లో మహిళలను విలన్ల పాత్రలకు ఎక్కువగా ఎంపిక చేసుకుంటున్నారని, ఇది సరైంది కాదన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

కుందుర్పి: మండల కేంద్రంలో దోమల నివారణకు బుధవారం గ్రామ సర్పంచ్ పెద్దనరసింహప్ప ఆధ్వర్యంలో ఫాగింగ్ చేపట్టారు. మండల కేంద్రంలో ఎక్కడ చూసినా దోమలు అధికంగా ఉండడంతో దీని ద్వారా ప్రజలకు పలు వ్యాధులు సంభవించే అవకాశం ఉండడంతో ముందుజాగ్రత్త చర్యగా రెండు రోజులుగా గ్రామంలో ఫాగింగ్ చేపడుతున్నారు. కాలనీల్లో ఎక్కడైనా మురికినీరు నిల్వ ఉంటే వాటిని శుభ్రం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి గ్రామ సర్పంచ్ ద్వారా అన్ని గ్రామాల్లో ఫాగింగ్ చేపడుతున్నామని ప్రభుత్వ వైద్యాధికారి ప్రవీణ పేర్కొన్నారు. సాయంత్రం వేళల్లో వేపాకు పొగ వేసుకోవాలని, దోమతెరలు వాడాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా విష జ్వరాలతో బాధపడుతుంటే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకోవాలన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

బ్రహ్మసముద్రం: మండలకేంద్రంలో ప్రత్యామ్నాయ పంట విత్తనాలైన ఉలవలు, అలసందలు పంపిణీచేశారు. ఒక్కొక్క రైతుకు 25కేజీలు చొప్పున విత్తనాలను అందజేయడం జరిగింది. బయోమెట్రిక్ ఆధారంగా రైతులకు విత్తనాల పంపిణీ చేపట్టారు. కావాల్సిన రైతులందరికి ప్రత్యామ్నాయ విత్తనాలు అందజేస్తామని ఏఈఓ ఆంజినేయులు తెలిపారు. బుధవారం 208మంది రైతులకు 208బ్యాగుల ఉలవలు అందజేశామన్నారు.

ఎవరి అండతో.. బరితెగింపు!

(మొదటిపేజీ తరువాయి)

అనుమతి ఉన్నట్లు తెలుస్తోంది. అప్పటి నుంచి అక్కడే దుకాణం ఉంది. అయితే తాజాగా రాంనగర్ బ్రిడ్జి నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఈ వంతెన ఇంచుమించు మున్సిపల్ గెస్ట్ హౌస్ కాంపౌండ్ వరకూ వస్తుంది. ఈ క్రమంలో ఇప్పటికే ఆ వంతెన పరిధిలోకి వచ్చే పలు భవనాల కాంపౌండ్ వాల్స్, ఇతర నిర్మాణాలను కూడా అధికారులు ఖాళీ చేయించారు. ఈ క్రమంలో గెస్ట్ హౌస్ ముందు భాగంలో ఇంచుమించు రోడ్డుకు, మున్సిపల్ గెస్ట్‌హౌస్‌లో సగం వరకూ ఉన్న దుకాణం కూడా తొలగించాల్సి ఉంది. ఇది తొలగించడం ఖాయం. అయితే ఈ దుకాణాన్ని అనధికారికంగా నిర్వహిస్తున్న వ్యక్తులు మేల్కొన్నారు. ఆగమేఘాల మీద తాజాగా మున్సిపల్ గెస్ట్‌హౌస్ లోపల దర్జాగా మరో 10/15 అడుగుల విస్తీర్ణంలో కొత్తగా అనధికార నిర్మాణం చేపడుతున్నారు. అయితే దీనికి నగరపాలక సంస్థ నుంచి ఎలాంటి అనుమతి లేదని తెలుతోంది. సాక్షాత్తు ప్రభుత్వ విడిది గృహమైన గెస్ట్‌హౌస్‌లోనే ఏకంగా షెడ్డు నిర్మిస్తుంటే... అటు పాలకులుగానీ, ఇటు టౌన్ ప్లానింగ్ అధికారులు గానీ చూసీ చూడనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.

భారీగా ముడుపుల బాగోతం?

మున్సిపల్ గెస్ట్ హౌస్ స్థలంలోనే దర్జాగా అనధికార నిర్మాణం చేపట్టడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అధికార పార్టీ నేతల ప్రమేయం లేనిదే ఇది సాధ్యం కాదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ఈ అనధికార కట్టడం వెనుక ఓ నగరపాలక కీలక నేత హస్తమున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. కట్టడానికి పచ్చ జెండా ఊపినందుకు సుమారు రూ. 3 లక్షల నుంచి 5 లక్షల వరకు చేతులు మారాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇక మామూళ్లు ఇచ్చేశాం.... ఇక తమను ఎవరు టచ్ చేస్తారన్న ధోరణితోనే అనుమతి లేకుండా అనధికార నిర్మాణం చేపట్టారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండి

ఆస్పత్రి రోడ్డులో చిన్న దుకాణం బాడుగకు కావాలన్నా నెలకు కనీసం రూ. 15 వేల వరకు బాడుగ చెల్లించాల్సి ఉంటుంది. సుమారు 17 ఏళ్లుగా సదరు దుకాణం నిర్వాహకుల నుంచి ఎలాంటి అద్దె నగరపాలక సంస్థకు అందడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. సదరు షెడ్డు నుంచి నగరపాలక సంస్థకు కూడా ఎలాంటి పన్ను కూడా జమ కానట్లు తెలుస్తోంది. అయితే ప్రధానంగా గెస్ట్ హౌస్‌లో ఎలాంటి అనధికార నిర్మాణాలు చేపట్టడానికి కూడా వీలు లేదు. మరి ఇంత దౌర్జన్యంగా అనధికార నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం కూడా విమర్శలకు తావిస్తోంది.

నేను చూడలేదు : పీవీవీఎస్ మూర్తి, కమిషనర్

మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద అనధికారికంగా నిర్మాణం జరుగుతోందని మీరు చెబుతుంటే వింటున్నా. నేను ఇంకా చూడలేదు. విషయం సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుంటాను.

మేము అనుమతి ఇవ్వ లేదు : మునిచంద్రశేఖర్, టీపీఓ

ఆ దుకాణం నిర్మాణానికి మేము ఎలాంటి అనుమతులు ఇవ్వ లేదు. ఇంకా ఆ విషయం నాకు తెలియదు. ఆ ప్రాంతం చూసే టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌ను అడిగి తెలుసుకుంటా. అనధికార నిర్మాణం అయితే చర్యలు తీసుకుం టాం.

అధికారులపై కీలక నేత కస్సు బుస్సు..

అనంతపురం కార్పొరేషన్: నగరంలోని మున్సిపల్ గెస్ట్‌హౌస్‌లో కబ్జా బాగోతం అధికారులు, ఓ కీలక నేత మధ్య వాగ్వాదానికి, ఓ మహిళా ఉద్యోగి కంటతడి పెట్టడానికి దారితీసింది. ఆ కీలక నేత అధికారులపై కస్సుబుస్సుమన్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే...గెస్ట్‌హౌస్‌లో దర్జాగా కబ్జా చేసి అనధికార నిర్మాణం చేపట్టడంపై ఆంధ్రజ్యోతి క్షేత్రస్థాయికి వెళ్లింది. గెస్ట్ హౌస్‌లో దుకాణం నిర్మాణానికి అనుమతి ఉందా? అంటూ టౌన్ ప్లానింగ్ అధికారులు, కమిషనర్‌ను ఆరా తీయడంతో అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తమకు తెలియకుండా అనధికార నిర్మాణం చేపట్టడంపై విస్తుపోయారు. దీంతో బుధవారం ఏసీపీ ఇషాక్, టీపీఎస్ మునిచంద్ర ఆదేశాల మేరకు టీపీఎస్ అలివేలమ్మ, మరో ఉద్యోగి అనధికార నిర్మాణాన్ని పరిశీలించి, తొలగించేందుకు మున్సిపల్ గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు. ఎవరు కట్టారంటూ వారు ఆరా తీయడం మొదలు పెట్టగానే ఆ సమాచారం నగరపాలక సంస్థ కీలక నేతకు చేరింది. దీంతో ఆ నేత అక్కడికి వెళ్లిన అధికారులపై దుర్భాషలాడారు. 'ఏయ్...! ఎవరు మీరు? నా డివిజన్ పరిధిలోకి వస్తారా... ? మీకు ఎంత ధైర్యం' అంటూ కస్సుబుస్సుమన్నట్లు తెలిసింది. 'పనిచేయాలనుకుంటున్నారా...లేదా?' అంటూ ఆ కీలక నేత ఫైర్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో ఆ అధికారులు అక్కడి నుంచి కార్యాలయానికి చేరుకున్నారు. మహిళా ఉద్యోగి తోటి ఉద్యోగుల సమక్షంలో కంటతడి పెట్టుకున్నట్లు తెలిసింది. 'సజావుగా పనిచేసే హక్కు కూడా లేకపోతే ఎలా..? నోటికొచ్చినట్లు తిడితే ఎలా పనిచేయగలం' అంటూ ఆమె సహచరుల వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. అలాగే ఇదే విషయంపై ఆ కీలక నేత, నగరపాలక సంస్థ ఉన్నతాధికారి మధ్య కూడా ఫోన్‌లో వాగ్వాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. సుమారు అర గంట పాటు వాదోపవాదాలు జరిగినట్లు సమాచారం. అలాంటివి వదిలేయాలని, ఏవైనా ఉంటే తర్వాత చూద్దామని ఆ నేత ఆ అధికారితో అన్నట్లు తెలుస్తోంది. దీనికి ఆ ఉన్నతాధికారి స్పందిస్తూ మున్సిపల్ గెస్ట్ హౌస్ పరిధిలో అధికారులకు తెలియజేయకుండా ఎలా కట్టగలరంటూ అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇలా గెస్ట్ హౌస్ కబ్జా బాగోతం బుధవారం కార్యాలయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. అయితే ఆ కీలక నేత తమ అనుయాయుల కోసం ఇలా ఉద్యోగులపై దురుసుగా మాట్లాడడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరి నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా గెస్ట్ హౌస్‌నే కబ్జా చేసి నిర్మాణం చేపడుతుంటే.. వారిని ఆ నేత వెనకేసుకొచ్చేలా అధికారులపై కస్సుబుస్సు మనడం చూస్తుంటే...ఇదంతా మామూళ్ల ప్రభావమనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరి ఈ అనధికార నిర్మాణానికి అధికారులు, పాలకులు ఏ విధంగా చెక్ పెడతారో చూడాల్సిందే.



పాల్గొన్న అధికారులు

తాగునీటికే... తొలిప్రాధాన్యం

అనంతపురం వైద్యం: తుంగభద్ర జలాశయం నుంచి జిల్లాకు 10 టీఎంసీల నీరు విడుదలయ్యే అవకాశముందని, నీటి పంపకాల్లో విభేదాల్లేకుండా అ వసరాలకు తగ్గట్టు వినియోగించుకోవాలని జలవనరుశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. ఇందులో అందరికీ సమన్యాయం చేస్తామని స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో కలెక్టర్ వీరపాండ్యన్ అధ్యక్షతన బుధవారం నీటి సలహా మం డలి(ఐఏబీ) సమావేశం నిర్వహించారు. మంత్రులు కాలవ శ్రీనివాసులతో కలిసి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు నీటి విడుదల, పంపకాలు, కేటాయింపులు, జిల్లాలో సాగు, తాగునీటి పరిస్థితులు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. తుంగభద్ర జలాశయంలో ప్రస్తుతం 61 టీఎంసీల నీరుందని..త్వరలో 70 టీఎంసీలకు చేరుకునే అవకాశముందన్నారు. దీంతో జిల్లాకు సుమారు 10 టీఎంసీల వరకు నీరు రావచ్చునన్నారు. ఆన్ అండ్ అఫ్ పద్ధతి ద్వారా నీటిని విడుదల చేసి కణేకల్లు బ్రాంచ్ కెనాల్లో నింపుతామన్నారు. టీబీ డ్యాంలో నీరు తక్కువగా ఉన్నందున తాగునీటికే ప్రాధాన్యమిచ్చామన్నారు. కాబట్టి ప్రతిఒక్కరూ టీబీ డ్యాం నుంచి విడుదల చేసే నీటిని సాగునీటికి వాడకుండా కేవలం తాగునీటికే వినియోగించుకోవాలన్నారు. ఇందుకనుగుణం గా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ముందుస్తుగా ఏఏ ప్రాంతాలకు తాగునీరు అవసరమో ప్రణాళిక ప్రకారం ఆయా ప్రాంతలకు తరలించాలన్నారు. ఆయకట్టు రైతులందరూ కూడా వరి పంట సాగు చేయరాదన్నారు. ప్రత్యామ్నాయ పంటలు మాత్రమే సాగు చేసుకోవాలన్నారు. వీటికి కూడా శ్రీశై లం డ్యాం నుంచి నీరు వస్తే.. తాగునీటితో పాటు సాగునీరు కూడా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడా నీటి చౌర్యం జరగ కుండా ఇరిగేషన్ , రెవెన్యూ, పోలీసు, తదితర అధికారుల సహకారంతో అందరికీ నీటి పంపకాలు చేసి సమన్యాయం పాటించడానికి కృషి చేస్తామన్నారు. కాబట్టి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోకుండా అధికారులు, ప్రచాప్రతినిధులు సమన్వయం పాటించాలన్నారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల ప్రజానీకానికి తాగునీటి సమస్య తలెత్తకుండా తుంగభద్ర జలాలందించేలా చర్యలు చేపడతామన్నారు. అలాగే ముచ్చుమర్రి నుంచి నీటిని సరఫరా చేసేందుకు పంపులను సిద్ధం చేస్తున్నామన్నారు. సమాచార శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఈ ఏడాది అత్యంత దుర్భిక్షపరిస్థితులు నెలకొన్నాయన్నారు. శ్రీశైలం డ్యాంలో తగినంత నీరు లేకపోవడం బాధాకరమన్నారు. అలాగే తుంగభద్ర డ్యాంలో కూడా చాలా తక్కువగా నీరుందన్నారు. కాబట్టి విడుదల చేసే నీటిని ప్రతిఒక్కరూ పొదుపుగా.. తాగునీటికి మాత్రమే వినియోగించుకోవాలన్నారు. తాగునీటి అవసరాలు తీరిన తరువాత ఆఖరులో రైతులకు ఒకటి, రెండు తడులందిస్తే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి అధికారులు అందుకు తగ్గట్టు ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. టీబీ డ్యాం నుం చి వచ్చే నీటిని కణేకల్లు చెరువులో నిల్వ ఉంచితే తాగునీటికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. నీటి కొరత కారణంగా రైతులందరూ ఆరు తడి పంటలు మాత్రమే సాగుచేసుకోవాలన్నారు. జిల్లాకలెక్టర్ వీరపాండ్యన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాల ప్రజలకూ నీటినందించే దిశగా ముందుకెళుతున్నామన్నారు. హెచ్చెల్సీ నీటిని తాగునీటి అవసరాలకే వినియోగించుకోవాలని సూచించారు. అవసరమైతే సాగుకు రక్షక తడులందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. హెచ్చెల్సీ ఎస్ఈ శేషగిరి రావు మాట్లాడుతూ ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి ద్వారా నీటిని వదలడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని.. 30 రోజుల పాటు నిరంతరంగా నీరందించేలా బోర్డును కోరతామన్నారు. జలాశయంలో 16 టీఎంసీల పైన ఉన్న నీటిని ఎంత తొందరగా తీసుకుంటే అంత మంచిదన్నారు.

ఎవరి వాదన వారిదే....

● తాడిపత్రిలో 30 వేల ఎకరాల ఆయకట్టు ఉందని.. ఏనాడూ మూడు నుంచి నాలుగు వేల ఎకరాలకు మించి నీటిని పొందలేదని అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడి పేర్కొన్నారు. 40 ఏళ్లుగా తాడిపత్రికి ప్రాతినిధ్యం వహిస్తున్నా..తగినంత నీటిని తీసుకెళ్లలేదన్నారు. తాడిపత్రి ప్రజలు, రైతు లు నీటి వాటా కోసం ప్రశ్నిస్తే వారికి ఏమి సమాధానం చెప్పాలో ఆర్థం కావడం లేదన్నారు. ఎప్పుడు చూసినా కూడి కాలువ ద్వారా నీటిని పంపిణీ చేస్తున్నారని.. అలాకాకుండా ఎడమ కాలువ ద్వారా అందించాలని కోరారు. అందరితో సమానంగానే తమ కోటా ప్రకారం నీటిని అందించి న్యాయం చేయాలన్నారు.



● ప్రస్తుతం చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్)లో 0.1టీఎంసీల నీరు మాత్రమే ఉందని.. ఈ నీరు ఏమాత్రం సరిపోదని కదిరి ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా పేర్కొన్నారు. సీబీఆర్ నుంచే కదిరిలోని ఆరు మండలాలకు నీరు వెళుతోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ ప్రాంత ప్రజలకు నీటిని అందించేందకు సుమారు నెల రోజుల సమయం పడుతుందన్నారు. కాబట్టి ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా జీడిపల్లి పీఏబీఆర్ నుంచి యుద్ధప్రాతిపదికన కనీసం 0.5 టీఎంసీల నీటిని విడుదల చేసి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. సెప్టెంబర్ 15లోగా నీరు రాకపోతే తాగునీటి ఎద్దడి తీవ్రమయ్యే అవకాశముందన్నారు.



● గతంలో కూడా ఎన్నో ఐఏబీ సమావేశాల్లో చెప్పినట్లు నీరిచ్చిన దాఖలాలు లేవని ఎమ్మెల్సీ శమంతకమణి వాపోయారు. రానురాను తుంగభద్ర జలాశయం నుంచి తక్కువ నీరందుతోందని.. దీంతో నియోజవర్గ ప్రజలకు ఏమాత్రం సరిపడలేదన్నారు. ఈ సారైనా తమ సమస్యలు పరిష్కరించాకే మిగతా ప్రాంత వాసులకు తాగునీటిని అందించాలని కోరారు.

● ధర్మవరం నియోజవర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని.. తక్షణమే సీబీఆర్‌కు నీటిని అందించి సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే వరదాపురం సూరి కోరారు. ఇలా చేస్తే కదిరి, పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గ ప్రజల నీటి సమస్యను పరిష్కరించవచ్చునన్నారు. వచ్చే పది రోజుల్లో నీరివ్వకపోతే సుమారు 700 గ్రామాల్లో నీటి ఎద్దుడి ఏర్పడే ఆవకాశముందన్నారు.



● తుంగభద్ర జలాశయం నుంచి పెనుకొండకు నీరు రాదని..హంద్రీ నీవా నీరే శరణ్యమని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలకూ సమానంగా నీరందించి రైతులు, ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. సీబీఆర్‌కు త్వరితగతిన నీటిని విడుదల చేయాలన్నారు.

● కేవలం అనంతపురం జిల్లా వాసుల నీటి సమస్యను మాత్రమే పరిష్కరించకుండా సీబీఆర్‌కు వాటా ప్రకారం నీటిని విడదల చేసి.. పులివెందులకు దశల వారీగా కాకుండా ఒకేసారి విడుదల చేయాలని కడప ఎమ్మెల్సీ బీటెక్ రవి పేర్కొన్నారు. సీబీఆర్‌లో అధికంగా నీటిని నిల్వ ఉంచి.. ఇక్కడి ప్రజలు వాడకుండా పోలీసు రక్షణతో తమకు సరఫరా చేయాలన్నారు. దీనిపై మంత్రి దేవినేని స్పందించి గత ఏడాది 6 టీఎంసీల నీటిని గండికోట ద్వారా అందించామని..ఈ సారి 12 టీఎంసీలందించే దిశగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

● తుంగభద్ర జలాశయం నుంచి 0.5 టీఎంసీలు జీబీసీకి తాగునీటి కోసం ఇవ్వాలని ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ కోరారు. మిడ్ పెన్నార్ నుంచి పెన్నానదికి నీటిని విడుదల చేస్తే గుత్తి, పామిడి సత్యసాయి పథకాల ద్వారా ఆయా ప్రాంత ప్రజలకు నీరందుతుందన్నారు.

● ఆలూరు బ్రాంచ్ కెనాల్ కింద సుమారు 15వేల ఎకరాల ఆయకట్టు ఉందని.. అందుకనుగుణంగా ఆలూరు,పత్తికొండ తదితర ప్రాంత ప్రజలకు తాగునీరందించాలని ఆలూరు ఎమ్మెల్యే జయరాం కోరారు.

● తుంగభద్ర నీటిని అందరికీ సమానంగా కేటాయించాలని ఎమ్మెల్సీ వెన్నపూల వేణుగోపాల్ రెడ్డి కోరారు. ఎక్కడ పడితే అక్కడ గండికొట్టకుండా పోలీసు బలగాల ద్వారా రక్షణ కల్పించి అందరికీ నీరందేలా చూడాలని కోరారు.

● ఎంపీఆర్ నుంచి సీబీఆర్‌కు నీటిని విడుదల చేసి తమ నియోజవర్గ ప్రజలకు తాగునీటితో పాటు చీనీ చెట్లకు నీరందించాలని కడప ఎంపీ ఆవినాష్‌రెడ్డి కోరారు. ముందుగా తాగునీరందించాకే సాగునీటినందించేలా చూస్తామని మంత్రి దేవినేని స్పష్టం చేశారు.

● ఈసారైనా శింగనమల చెరువుకు నీరివ్వాలని ప్రభుత్వ విప్ యామినీబాల కోరారు. గార్లదిన్నె మండలంలో ఎంపీఆర్ ఉందని.. అయితే నాలుగు మండలాలకు పెనకచెర్ల నీరు రాకపోవడంతో నీటి సమస్య ఎక్కువగా ఉం దన్నారు. అయినా శింగనమల చెరువుకు నీరిస్తామని మంత్రి హామీ ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. తాడిపత్రి, శింగనమల తదితర ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్‌తో కలిసి పర్యటించి హెచ్‌ఎన్‌ఎస్ఎస్ ద్వారా తగిన నీటిని అందించేలా చూస్తామని మంత్రి దేవినేని హామీఇచ్చారు.



● తుంగభద్ర జలాశయం నుంచి ఉరవకొండ ప్రజలకు నీటిని అందించాలని ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కోరారు. ఎలాంటి సమస్యా తలెత్తకుండా తగిన నీటిని అందించేలా చూస్తామని మంత్రి దేవినేని హామీ ఇచ్చారు.

● ఐఏబీ సమావేశం ప్రారంభం కాకముందే తాడిపత్రి ప్రజలు, రైతులకు తమ వాటా ప్రకారం తగిన నీటిని అందించాలని కలెక్టర్ కార్యాలయం బయట ప్లకార్డులతో కొంతమంది నిరసనలు చేపట్టారు.

● ఈనెల 20న కర్నూలు ఎల్ఎల్‌సీ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కుమార్‌గౌడ్ ప్రమాదవశాత్తు మృతి చెందినందున ఆయన చిత్రపటానికి మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కార్యక్రమంలో జేసీ రమామణి, జేసీ-2 సయ్యద్ ఖాజామొహిద్దీన్, డీఆర్ఓ మల్లేశ్వరీదేవి, సాగునీటి సలహా మండలి కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి, ఇరిగేషన్ అధికారులు, సీఈ జలంధర్, నారాయణరెడ్డి, ఎస్ఈ సుధాకర్ బాబు, మైనర్ ఇరిగేషన్ అధికారి సుబ్బారావు, ఈఈ (కర్ణాటక) లక్ష్మప్ప, ఎస్ఈ శేషగిరిరావు, హెచ్చెల్సీ, మైనర్ ఇరిగేషన్, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితుడికి నాలుగేళ్ల జైలు

గుంతకల్లుటౌన్: ఇంట్లోకి చొరబడి దాడి చేసిన కేసులో నిందితుడికి గుంతకల్లు ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెల్లడించారు. టూటౌన్ ఎస్ఐ వలిబాషు కేసు పూర్వాపరాలను వెల్లడించారు. 2016 ఫిబ్రవరిలో పాతగుంతకల్లుకు చెందిన సునీల్ కుమార్ హౌసింగ్‌బోర్డు కాలనీలోని నారాయణ ఇంట్లోకి చొరబడ్డాడు. 'నీ కూతురిని ప్రేమిస్తున్నానని, ఎలాగైనా సొంతం చేసుకుంటాన'ంటూ బెదిరించి, అతడిపై అతనిపై దాడి చేశాడు. దీనిపై టూటౌన్ పోలీసు స్టేషన్‌లో నారాయణస్వామి ఫిర్యాదు చేశారు. సునీల్ కుమార్‌పై అప్పట్లో కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచారు. సాక్షుల వాగ్మూలాలను పరిశీలించిన న్యాయమూర్తి.. నిందితుడు సునీల్ కుమార్‌ను దోషిగా పరిగణిస్తూ.. నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.రెండు వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్ఐ వివరించారు.

కోర్టులో లొంగిపోయిన హత్య కేసు నిందితుడు

యల్లనూరు: మండలంలోని దుగ్గుపల్లి గ్రామానికి చెందిన రామేశ్వరయ్య హత్య కేసులో నిందితుడు శివరామిరెడ్డి అలియాస్ శివ బుధవారం తాడిపత్రి కోర్టులో లొంగిపోయాడు. ఇతడి కోసం యల్లనూరు పోలీసులు గట్టి గాలింపు చర్యలు చేపట్టినా.. నిందితుడు చాకచక్యంగా ఉదయం 10.30 గంటల సమయంలో కోర్టులో లొంగిపోయాడు. మిగిలిన నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

పశువుల దొంగల అరెస్టు

పుట్లూరు: మండలంలోని నాయకునిపల్లి గ్రామ శివార్లలో బుధవారం పశువులను మినీ వ్యాన్‌లో ఎక్కిస్తున్న దుండగులను పోలీసులు అరెస్టు చేశారు. గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ రెడ్డి రెండు గేదెలను మధ్యాహ్నం మేపునకు బయటకు వదిలాడు. దీనిని గమనించిన దొంగలు తాడిపత్రి నుంచి మినీ వ్యాన్‌ను తీసుకొచ్చారు. పశువులను వాహనంలోకి ఎక్కిస్తుండగా ఒక వ్యక్తి చూసి, పోలీసులకు సమాచారమిచ్చాడు. వెంటనే ఏఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో అక్కడికెళ్లి, నిందితులను అరెస్టు చేశారు. వాహనాన్ని స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు.

తూనికలు, కొలతల శాఖాధికారుల దాడులు

అనంతపురం కార్పొరేషన్: కిరాణా, ఫ్యాన్సీ, ఫైవుడ్ దుకాణాల్లో తూనికలు, కొలతల శాఖాధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. హిందూపురం ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ వైజీ శంకర్, సిబ్బంది హిందూపురంలోని పరిగి రోడ్డులోని దుకాణాల్లో తనిఖీలు చేశారు. తయారీదారుడి చిరునామా, ధరల వివరాలు ముద్రించకుండా విక్రయిస్తున్న ఉప్పు ప్యాకెట్లు, ఫ్లైవుడ్ డోర్లను అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న రామస్వామి క్రిస్టల్ సాల్ట్ పేరున్న 1350 ప్యాకెట్లు, 10 ఫ్లైవుడ్ డోర్లను సీజ్ చేశారు. వీటిపై రెండు కేసులు నమోదు చేశారు.



ఉప్పు ప్యాకెట్లను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్ శంకర్

వివాహేతర బంధమే మూలం..

కదిరిటౌన్: తనకల్లు మండలం మండ్లీవారిపల్లి సమీపంలో కారులోనే ప్రేయసి మల్లీశ్వరిని అశోక్ హత్య చేయడానికి వారిద్దరి మధ్య వివాహేతర సంబంధమే మూల కారణమని పోలీసుల విచారణలో తేలింది. స్థానిక రూరల్ సీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కేసు వివరాలను డీఎస్పీ వెంకటరమణ వెల్లడించారు. వివాహేతర బంధం నేపథ్యంలో వేరు కాపురం పెడదామంటూ అశోక్‌పై మల్లీశ్వరి ఒత్తిడి తెచ్చేది. ఇదే చొరవతో అశోక్ ఇచ్చిన డబ్బు కూడా తిరిగివ్వలేదు. దీంతో విసిగిపోయి అశోక్ హత్య చేశాడు. కదిరి ఎన్‌జీవో కాలనీకి చెందిన వివాహిత మల్లీశ్వరితో అదే ప్రాంతానికి చెందిన అశోక్‌కు వివాహేతర బంధం ఏర్పడింది. విషయం మల్లీశ్వరి భర్త కుమార్‌కు తెలిసింది. దీంతో అశోక్, కుమార్ రెండుసార్లు గొడవ పడి, పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. కుమార్‌కు భయపడి అశోక్ కుటుంబంతో తిరుపతి వెళ్లి, అక్కడే కారు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. వేరు కాపురం పెడితే భర్త, పిల్లలను వదిలేసి వస్తానంటూ మల్లీశ్వరి వేధించడం, ఇచ్చిన డబ్బు తిరిగి ఇవ్వమంటే గొడవకు దిగుతుండటంతో అశోక్ విసిగిపోయాడు. ఆమెను హత మార్చాలని నిర్ణయానికొచ్చాడు. అందులో భాగంగా ఈనెల 29న రాత్రి కారులో తీసుకెళ్లి, మండ్లీవారిపల్లి వద్ద వెంట తెచ్చుకున్న కొడవలితో ఆమె తలపై మోది, హత్య చేశాడు. ఆమె మృతదేహం, కారుతో తనకల్లు పోలీసు స్టేషన్‌లో లొంగిపోయాడు. దీనిపై పోలీసులు కేసే నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు. నిందితుడు అశోక్‌ను బుధవారం రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో సీఐ శ్రీధర్, ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రచందనం కేసు..
ఏమైనట్లు?

ఏడాది దాటినా కనిపించని పురోగతి.. తమకు సంబంధం లేదంటున్న పోలీసులు.. స్పందించని అటవీ అధికారులు..



ఎర్రచందనం దుంగలతో పట్టుబడిన లారీ (ఫైల్)

తాడిపత్రి: ఎర్రచందనం అక్రమ రవాణా కేసు అటకెక్కిందా అన్న సందేహాలకు అవుననే సమాధాలు వినిపిస్తున్నాయి. ఏడాది దాటినా కేసు దర్యాప్తులో పురోగతి కనిపించలేదు. నిర్లక్ష్య వైఖరితో అక్రమ రవాణా పెరిగే అవకాశం కల్పించిన వారవుతున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అప్పట్లో నిందితులు ఎంతటి వారైనా.. విడిచి పెట్టేదిలేదని చెప్పిన అధికారులు ప్రస్తుతం తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కోటి రూపాయలకు పైగా విలువైన ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించిన కేసు పరిస్థితి ఇలా వుంటే.. చిన్నాచితకా కేసుల పరిస్థితి ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 2016 ఏప్రిల్ 13న పెద్దవడుగూరు మండలం కాశేపల్లి టోల్‌ప్లాజా వద్ద పోలీసులు కోటి రూపాయల విలువ చేసే 107 ఎర్రచందనం దుంగలను పట్టుకున్నారు. కడప జిల్లా నుంచి కర్నూలు మీదుగా బెంగుళూరుకు ఎర్రచందనం దుంగలను తీసుకెళ్తున్న లారీని కాశేపల్లి సమీపంలోని టోల్‌ప్లాజా వద్దనున్న ఏఎస్ఐ గోపాల్, కానిస్టేబుల్ అడ్డుకున్నారు. బరువును బట్టి టోల్ వసూలు చేయడం జరుగుతుండంటూ పక్కనున్న వేయింగ్ మిషన్ వద్దకెళ్లి, బరువు వేయించుకు రావాలని ఆదేశించారు. వేయింగ్ మిషన్ వద్దకెళ్లి అరగంటయినా.. రాకపోయేసరికి అనుమానం వచ్చి ఏఎస్ఐ, కానిస్టేబుల్ లారీవద్దకెళ్లారు. దీనిని గమనించిన డ్రైవర్ బయటతో పారిపోయేందుకు ప్రయత్నించాడు. ఎర్రచందనం లారీకి పైలెట్‌గా వెనుక వస్తున్న కారును ఆపి, అందులో పరారయ్యాడు. వీరి కేకలు విన్న లారీలోని తమిళ కూలీలు భయభ్రాంతులకు లోనై, తలోదిక్కు పారిపోయారు. చివరికి పోలీసులు 21 మంది తమిళ కూలీలను అదుపులోకి తీసుకుని, కోర్టుకు పంపారు. ఎర్రచందనం దుంగలతో పట్టుబడ్డ లారీ కర్ణాటకలోని బెంగుళూరు సమీపంలోగల కోలార్‌కు చెందిన అన్న మల్లెదిగా పోలీసుల విచారణలో తేలింది. లారీ డ్రైవర్ పరారైన కారు యజమాని పేరుతోపాటు ఇతర వివరాలను సేకరిస్తున్నామని అప్పట్లో పోలీసులు తెలిపారు. ప్రస్తుతం పోలీసుల వివరణ మరోలా ఉంది. ఎర్రచందనం కేసు కావడంతో అప్పట్లోనే అటవీ అధికారులకు బదలాయించామంటున్నారు. కేసు పుర్వాపరాలు కావాలంటే వారినే అడగాలని సూచిస్తున్నారు. అటవీ అధికారులను వివరణ కోరే ప్రయత్నం చేసినా.. కేసు సంగతి ఉన్నతాధికారులను అడగాలంటూ తప్పించుకుంటున్నారు. మెత్తమ్మీద అప్పట్లో సంచలనం రేకెత్తించిన కోటి రూపాయల ఎర్రచందనం కేసు అటకెక్కిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం అప్పట్లో దొరికిన తమిళ కూలీలను కేసులో చూపించి, సూత్రధారులను వదిలేశారన్న ఆరోపణలున్నాయి.

ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లి.. పైపులైన్ ఎక్కేసి..

అదుపు తప్పిన కారు.. ఒకరి మృతి.. నలుగురికి గాయాలు..



మృతిచెందిన ప్రసాద్



ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లిన కారు

బుక్కరాయసముద్రం: అనంతపురం శివారులోని గుత్తి రోడ్డు వద్దగల తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ) వద్ద కారు అదుపు తప్పి, ముళ్ల పొదల్లోకి దూసుకెళ్లి, పైపులైన్ పైకెక్కేసింది. దీంతో కారులో కూర్చున్న ప్రసాద్ (30) అదే వాహనం కింద పడి మృతిచెందాడు. నలుగురు గాయపడ్డారు. బుక్కరాయసముద్రం గ్రామ పంచాయతీలోని ఎల్‌బీ కాలనీకి చెందిన బాషా కారు డ్రైవర్. బుధవారం అనంతపురంలోని ఓనర్ వాహనాన్ని తీసుకు రావడానికి ఉదయం కాలనీ నుంచి స్నేహితులు ప్రసాద్, నబీరసూల్, సురేష్ వెళ్లారు. అక్కడ వాహనం తీసుకుని హెచ్చెల్సీ మీద ఎల్‌బీ కాలనీకి వెళ్తుండగా మలుపు వద్ద అదుపు తప్పి, ముళ్లపొదల్లోకి వెళ్లింది. కారు వెనుక భాగంలో ఎడమ వైపున్న కూర్చున్న ప్రసాద్ కింద పడ్డాడు. అతడి తలకు కారు తీవ్రంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. నబీరసూల్, సురేష్, బాషా స్వల్పంగా గాయపడ్డారు. దారి మధ్యలో నడుచుకుంటూ వస్తున్న బాబయ్యను కారులో ఎక్కించుకున్నారు. అతడు స్వల్పంగా గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ప్రసాద్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ప్రమాదంపై బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కొడుకును కాపాడబోయి తండ్రి హతం





మృతి చెందిన పోతన్న, గాయపడిన ప్రతాప్

కనగానపల్లి: కన్న కొడుకును కాపాడుకునే ప్రయత్నంలో ఓ తండ్రి ప్రాణాలొదిలాడు. కొడుకుపై కోడలి బంధువులు దాడి చేస్తుండటంతో సర్ది చెప్పేందుకు వెళ్లిన తండ్రి ఆ దాడిలో మరణించాడు. కనగానపల్లికి చెందిన మీసాల పోతన్న (55) బుధవారం కోడలి బంధువుల దాడిలో చనిపోయాడు. ఇతడు గ్రామ సమీపంలోని మారెమ్మ గుడి వద్ద అరటి తోటకు కాపలాదారుగా ఉండేవాడు. ఇతడి కుమారుడు ప్రతాప్‌కు.. ఇటుకలపల్లికి చెందిన వరలక్ష్మితో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. వీరి మధ్య గొడవలు తలెత్తాయి. పలుమార్లు బంధువులు సర్దిచెప్పారు. అయినా గొడవలు ఆగలేదు. దీంతో వరలక్ష్మి తల్లిదండ్రులు గంగాదేవి, నరసింహులు మంగళవారం రాత్రి కనగానపల్లికి వచ్చి, గొడవపడ్డారు. బుధవారం ఉదయం మళ్లీ తమ బంధువులతో కలిసి వెళ్లి.. అల్లుడు ప్రతాప్ అరటి తోటలో ఉండగా.. అక్కడ గొడవ పడ్డారు. దాడి చేసి, గాయపరిచారు. అక్కడే ఉన్న ప్రతాప్ తండ్రి పోతన్న.. కళ్ల ముందే కొడుకును చితకబాదడాన్ని చూసి, అడ్డుపడ్డాడు. ఈ క్రమంలో గంగాదేవి, నరసింహులు, బంధువులు గంగాద్రి, లింగమయ్య, హరి, లక్ష్మీదేవి.. పోతన్నపై ముష్టిఘాతాలు వేయడంతో ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే అతడిని కనగానపల్లి ప్రాథమిక ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రామగిరి సీఐ యుగంధర్, ఎస్ఐ రామారావు మృతదేహాన్ని పరిశీలించి, ధర్మవరం ఆస్పత్రికి తరలించారు. పోతన్న బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య

ధర్మవరం/అనంతపురం సెంట్రల్: ఆంధ్రజ్యోతి/అనంతపురం జిల్లాలో వేర్వేరుచోట్ల బుధవారం ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. ధర్మవరంలోని యాదవవీధికి చెందిన పారిశుధ్య కార్మికుడు దుర్గన్న (28) ఉరేసుకుని, మరణించాడు. అవివాహితుడైన దుర్గన్న తల్లి నాగమ్మతో కలిసి యాదవవీధిలో నివాసముండేవాడు. మూడురోజుల క్రితం నాగమ్మ బంధువుల ఊరి కెళ్లింది. దుర్గన్న ఇంట్లో ఒక్కడే ఉండేవాడు. బుధవారం సాయంత్రం దుర్గన్న సోదరుడు, వదిన కలిసి ఇంటికెళ్లి తలుపు తట్టగా.. ఎంతసేపటికీ తీయలేదు. పక్కనే ఉన్న కిటికీ నుంచి చూశారు. అప్పటికే దుర్గన్న ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. తలుపులు బద్దలుకొట్టి, దుర్గన్నను కిందకు దించారు. అప్పటికే అతడు మృతిచెందడంతో బోరున విలపించారు. మధ్యాహ్నమే ఉరి వేసుకుని ఉంటాడని అక్కడి పరిస్థితిని బట్టి తెలుస్తోంది. ఇతడి తండ్రి, మున్సిపల్ ఉద్యోగి అయిన గరుడప్ప కొన్నేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. తండ్రి తరపున దుర్గన్నకు మున్సిపాలిటీలో ఉద్యోగం వచ్చింది. కొన్నాళ్లుగా వివాహ ప్రయత్నాలు చేస్తున్నా.. కలిసి రాలేదని తెలుస్తోంది. ఈ క్రమంలోనే జీవితంపై విరక్తి చెంది దుర్గన్న ఆత్మహత్య చేసుకుని, ఉంటాడని బంధువులు అభిప్రాయ పడుతున్నారు. తాగుడుకు బానిస కావడంతోనే సంబంధాలు కుదరలేదని తెలుస్తోంది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, శవాన్ని ధర్మవరం ఆస్పత్రికి తరలించారు.

అనంతలో ఆటో డ్రైవర్..

అనంతపురం నగరంలోని సూర్యనగర్ సర్కిల్ ప్రాంతానికి చెందిన ఆటోడ్రైవర్ ప్రసాద్ (35) మంగళవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో ఇతడు కొంతకాలంగా మదనపడుతుండేవాడు. ఈ నేపథ్యంలోనే మనస్తాపం చెంది, ఇంట్లోనే ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని, మరణించాడు. వన్‌టౌన్ పోలీసులు.. శవాన్ని పరిశీలించి, అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రసాద్ భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుటుంబ కలహాలతో రైలు కింద పడి..

జిల్లా కేంద్రంలోని రజక నగర్‌కు చెందిన చాకలి హరిప్రసాద్ (22) బుధవారం స్థానిక పీటీసీ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడి తండ్రి నాగరాజు ఓటీఆర్‌లో అటెండర్‌గా పనిచేస్తూ.. ఈ మధ్యలోనే పదవీ విరమణ పొందారు. తండ్రి నూతన ఇంటి నిర్మాణానికి విపరీతంగా అప్పులు చేసినట్లు సమాచారం. పదవీ విరమణ సొమ్ము మొత్తం అప్పులకు చాలకపోవడంతో నాగరాజు, అతడి భార్య నిత్యం గొడవ పడుతుండేవారు. ఇలాగే గొడవ పడుతుంటే తాను ఆత్మహత్య చేసుకుంటానని హరిప్రసాద్ చెబుతుండేవాడు. అయినా వారిలో మార్పు రాకపోవడంతో మంగళవారం వినాయక నిమజ్జనం కోసమని మిత్రులతో కలిసి వెళ్లిన హరిప్రసాద్ పీటీసీ సమీపంలో రైలు కిందపడి మరణించాడు. శవాన్ని రైల్వే జమేదార్ వేణుగోపాల్ పోస్టుమార్టంకు తరలించారు.





ప్రణాళికే ముఖ్యం!



బీటెక్.. ఓ కలల ప్రపంచం.. బంగారు భవితకు తొలి మెట్టు. అలాంటి బీటెక్‌లో కలల గమ్యం చేరాలంటే ప్రణాళికే ముఖ్యమంటున్నారు నిపుణులు. ఆ మేరకు చదివితేనే బీటెక్ దాటగలరని వారు స్పష్టం చేస్తున్నారు. ఇంజనీరింగ్ పట్టా పొంది, కోరుకున్న ఉద్యోగం పొందాలంటే పలు జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

జేఎన్‌టీయూ

ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి, అందులో ఉన్న ఇబ్బడిముబ్బడి అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఎందరో విద్యార్థులు బీటెక్‌లో చేరారు. బావి ఇంజనీర్లు తమ నాలుగేళ్ల కోర్సు ప్రయాణంలో కొన్ని ప్రణాళికలను వేసుకోవాలి. ఈ దశలో మొదటి సంవత్సరంలో ఎలా చదవాలి? ఏయే అదనపు మెలకువలు నేర్చుకోవాలన్న వాటిని తెలుసుకోవాలి. ఇంజనీరింగ్ ఇతర వృత్తి విద్యలకన్నా విభిన్నమైనది. ఈ రంగంలో దేశ ఆర్థికాభివృద్ధిని నిర్దేశించే బహుళ ప్రయోజనాల సంస్థలు, కర్మాగారాలు ఉండటం వల్ల ఇంజనీర్ల బృందం కలిసి సేవలందించే అవసరం ఉంటుంది. అందుకే సమాజానికి ఎక్కువమంది ఇంజనీర్లు అవసరం. దీంతో వృత్తి విద్యలన్నింటికన్నా ఇంజనీరింగ్‌కు ఎక్కువ గిరాకీ. సృజనాత్మకత ఉన్న వారికి అంతులేని అవకాశాలను ఇంజనీరింగ్ రంగం అందిస్తోంది. దేశంలో ఏటా 15 లక్షలకుపైగా ఇంజనీరింగ్ ముగించిన విద్యార్థులు తయారవుతున్నారు. నిపుణుల అంచనా మేరకు 80 శాతంపైగా విద్యార్థులు తగిన మెలకువలు, నైపుణ్యాలు లేక ఉద్యోగాలు పొందలేకపోతున్నారు. కోర్సు ముగిశాక ఎక్కువ శాతం మంది ఉద్యోగాలవైపే మొగ్గు చూపుతారు. నాలుగేళ్ల ఇంజనీరింగ్ నలభై ఏళ్ల భవితకు పునాది. కాబట్టి కోర్సు ద్వారా కేవలం ఉద్యోగానికో... కెరియర్‌కో కాకుండా జీవితానికి ప్రణాళికలు వేసుకోవాలి.

మూడు నైపుణ్యాలు అవసరం...

బీటెక్ డిగ్రీలో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రధానంగా రెండు రకాల నైపుణ్యాలు అవసరం. మొదటిది అభిజ్ఞా వికాసం. రెండోది ప్రవర్తన. ఈ మూడూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తించడానికి కావాలి. విద్యార్థులు ఇంజనీరింగ్ చేసే సమయంలోనే సాంకేతిక పరంగానే కాకుండా వ్యక్తిత్వం విషయంలోనూ పూర్తిగా రూపాంతరం చెందడానికి అవసరమైన అన్ని మెలకువలూ నేర్చుకోవాలి. సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం, సరైన సమాధానాల అన్వేషణకు అవసరమైన కిటుకులు పెంపొందించుకోవాలి. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుంచే ఉద్యోగ సంసిద్ధతకు అడుగులు వేయడం నేర్చుకోవాలి. తమ బాధ్యతను గుర్తెరిగి, ఈ వృత్తిలో రాణించేందుకు సిద్ధమవ్వాలి. అంతర్జాలం ద్వారా లభించే అపార విద్యా వనరులను సద్వినియోగం చేసుకోగల సామర్థ్యాన్ని పెంచుకోవాలి.



బీటెక్ విజయ రహస్యమిదే..

ఇంజనీరింగ్‌లో అవకాశాలను అందిపుచ్చుకోవాలి..

కోర్సులో చేరినప్పట్నుంచే మెరవాలి..



ఆరంభం నుంచే ఒత్తిడి

బీటెక్ మొదటి సంవత్సరం నుంచే సెమిస్టర్ పద్ధతి కారణంగా విద్యార్థులపై కోర్సులో చేరినప్పట్నుంచే ఒత్తిడి ఉంటుంది. క్రెడిట్ల ఆధారంగా డిటెన్షన్ పద్ధతి కూడా అమలులోకి వచ్చింది. విద్యార్థులు ఈ విధానాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకోవాలి. అలసత్వం ప్రదర్శిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. ఇంటర్మీడియట్ వరకూ ఒత్తిడితో చదివాం కదా.... ఈ కోర్సులో కాస్త ఊపిరి పీల్చుకుందామనుకుంటే మాత్రం ఊపిరి ఆడని పరిస్థితి దాపురిస్తుంది. కాబట్టి మొదటి నుంచే జాగ్రత్త వహించడం చాలా అవసరం. కొత్త వాతావరణానికి ఎంత త్వరగా అలవాటు పడితే అంత మంచిది. మన ఆలోచనలకు అనుగుణంగా ఉన్న స్నేహితులు, సీనియర్లతో పరిచయాలు మేలు చేస్తాయి. తద్వారా లక్ష్య సాధనకు మార్గం సులువవుతుంది. వీలైనంత వరకూ తరగతులకు గైర్హాజరు కాకుండా ఉండాలి. తప్పనిసరి పరిస్థితుల్లో గైర్హాజరైతే స్నేహితులను అడిగి నోట్స్ తయారు చేసుకోవాలి. అప్పుడే నాలుగేళ్ల బీటెక్ సాఫీగా సాగుతుంది. కోర్సు పూర్తి చేశాక ఏ పరిస్థితులనైనా ఎదుర్కొనగలనన్న ఆత్మస్థైర్యంతో ఉద్యోగంలోకి అడుగుపెట్టొచ్చు. నాలుగు సంవత్సరాల విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం విద్యార్థుల లక్ష్యం కావాలి.





సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి

ఇంజనీరింగ్ మెకానిక్స్, డ్రాయింగ్, భౌతిక శాస్త్రం కొంచెం కష్టమనిపిస్తాయి. వాటి పట్ల జాగ్రత్త వహించాలి. బట్టీపట్టి పరీక్షలను ఎదుర్కోవాలనుకోవడం ఏమాత్రం మంచిది కాదు. సబ్జెక్టులను అర్థం చేసుకుని, నోట్స్ రాసుకుని చదువుకోవాలి. తరగతిలోనే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలి. గైడ్ల జోలికెళ్లకూడదు. పరీక్షల్లో మార్కులు గమ్యం కాదు... వాటి సాధన ఒక లక్ష్యం మాత్రమే.

- ఆచార్య దుర్గాప్రసాద్, మెకానికల్ విభాగాధిపతి, జేఎన్‌టీయూ

అంతర్గత మార్కులదే కీలక పాత్ర

ఇంజనీరింగ్‌లో అంతర్గత మార్కులు కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి సబ్జెక్టులోనూ గరిష్టంగా 25 మార్కులకు ఈ పరీక్షలుంటాయి. వీటి మూల్యాంకనం పాఠాలు బోధించే అధ్యాపకులే చేస్తారు. బీటెక్ పరీక్షల్లో ప్రతిభ కాలేజీ, విశ్వవిద్యాలయాల సమష్టి బాధ్యత. విశ్వవిద్యాలయం నిర్వహించే పరీక్షలు ఉత్తీర్ణతను నిర్ణయిస్తే.. అంతర్గత మార్కులు విద్యార్థి శ్రేణిని నిర్ణయిస్తాయి. ప్రతి సబ్జెక్టులోనూ రెండు సార్లు అంతర్గత పరీక్షలు నిర్వహించి వాటి సగటును గణించి వచ్చిన మార్కులు విద్యార్థికి కేటాయిస్తారు. సెమిస్టర్ పద్ధతిలో పరీక్షల సమయం చాలా త్వరగా దగ్గర పడినట్లు అనిపిస్తుంది. అందువల్ల పరిస్థితులను తమకు తాము రూపాంతరీకరించుకునే మానస్థితిని మార్చుకోవాలి.

- ఆచార్య సుబ్బారావు, రెక్టార్, జేఎన్‌టీయూ





విశ్లేషణాత్మకంగా చదవాలి

డిటెన్షన్, క్రెడిట్లపై అవగాహన పెంచుకోవాలి. విఫలమవ్వడానికి చదవకూడదు. ప్రతీ అంశంపై హేతుబద్ధ, స్థిరమైన అభిప్రాయాన్ని ఏర్పరచుకోవాలి. ఒకే అంశాన్ని వివిధ కోణాల నుంచి విశ్లేషించి సారాంశాన్ని గ్రహించాలి. అలాగే ఆ అంశాన్ని ఇతరులు ఎలా విశ్లేషిస్తున్నారో తెలుసుకోవాలి. ఇంగ్లీష్ భాషలో మంచి పునాదులు వేసుకోవాలి. మౌఖిక, లిఖిత భావ ప్రకటన మెలకువలు చాలా అవసరం.

- డా. అంకారావు, జేఎన్‌టీయూ

లోతుగా అధ్యయనం చేయాలి

ఇంజనీరింగ్ స్థాయిలో విద్యాబోధన పద్ధతులు ఇంటర్మీడియట్ స్థాయికన్నా భిన్నంగా ఉంటాయి. విద్యార్థులు ఈ పద్ధతికి అతి త్వరగా మానసికంగా సంసిద్ధులు కావడం ఎంతో అవసరం. ఇంటర్మీడియట్ వరకూ స్పూన్ ఫీడింగ్ పద్ధతిలో అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణలో చదువుకుంటారు. అధ్యాపకుల సహాయ సహకారాలు నిరంతరం అందుబాటులో ఉంటాయి. సాంకేతిక కోర్సులో పరిస్థితి అలా ఉండదు. అధ్యాపకులు తక్కువ సమయంలో ఎక్కువ లోతుగా చెప్పవలసి ఉంటుంది. ఈ వ్యవహారంలో సమయాభావం పెద్ద సమస్య. మొదటి సంవత్సరంలో ఇంటర్మీడియట్ స్థాయికన్నా ఎక్కువ లోతుగా చదువుకోవాలని అర్థం చేసుకోవాలి.

- ఆచార్య ప్రశాంతి





ఎప్పటి పని అప్పుడే ముగించాలి

తరగతిలో విన్న పాఠాలను అదేరోజు పునశ్చరణ చేసుకోవాలి. దీనివల్ల సబ్జెక్టులోని అంశాలపై మంచి పట్టు లభిస్తుంది. గత సంవత్సరం ప్రశ్నాపత్రాలకు సమాధానం తయారు చేసుకోవాలి. రోజూ రెండు గంటలపాటు చదువుకోవాలి. సెలవు రోజుల్లో ప్రాంగణ నియామకాల్లో అడిగే ప్రశ్నలను అభ్యసనం చేయాలి. ఆంగ్ల వార్త పత్రికలు చదివే అలవాటు ముఖ్యం. సమకాలీన సమస్యలపై అవగాహన ఏర్పరచుకోవాలి.

- ఆచార్య శశిధర్, జేఎన్‌టీయూ

నీటి గండం!

- 20 రోజులుగా ఆగిన సరఫరా..
- పండుగ రోజూ తప్పని కష్టాలు..
- ఓటికుండలా కన్పిస్తున్న సీబీఆర్..
- వర్షపు నీటితో పట్టణవాసుల స్నానాలు..



చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో డెడ్ స్టోరేజీకి చేరుకున్న నీటి నిల్వ

కదిరిలో మంచినీటికి కటకట..

కదిరి అర్బన్

పట్టణం నీటి గండంలో చిక్కుకుంది. చుక్క నీటికి కటకటగా మారింది. లక్షకు పైగా జనాభా కలిగిన కదిరి మున్సిపాలిటీలో తీవ్ర మంచినీటి సమస్య ఏర్పడింది. 20 రోజులుగా మంచినీటి సరఫరా నిలిచి పోవడంతో పట్టణ వాసులు అల్లాడిపోతున్నారు. స్థానికంగా ఉన్న చేతిపంపులు, పవర్ మోటార్ల ద్వారా సేకరించిన నీటిని ట్యాంకర్లతో సరఫరా చేస్తున్నా అవసరాలు అంతంత మాత్రంగానే తీరుతున్నాయి. దీంతో పట్టణవాసులు ప్రైవేటు ట్యాంకర్లపై ఆధార పడుతున్నారు. రెండు రోజులు ఇదే పరిస్థితి తప్పదని మున్సిపల్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. వినాయక చవితి పండుగ రోజు సైతం కొళాయిల్లో నీరు రాకపోవడంతో పట్టణవాసులు నానా ఇక్కట్లు పడ్డారు. అంతకు ముందు రోజు కురిసిన వర్షపు నీటిని పట్టుకుని, పండుగ నాడు స్నానాలు చేయాల్సి వచ్చింది. పండుగ రోజు కురిసిన వర్షపు నీటిని బిందెలతో పట్టుకుని, తొట్టెల్లో నిల్వ ఉంచుకుని, వినియోగిస్తున్నారు. కదిరి పట్టణానికి రోజుకు 8 మిలియన్ల నీరు అవసరం. ఇందుకోసం పార్నపల్లి వద్ద ఉన్న చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (సీబీఆర్) నుంచి పట్టణానికి మంచినీటిని సరఫరా చేసేవారు. 10 టీఎంసీల సామర్థ్యమున్న ఈ రిజర్వాయర్ నుంచి కదిరి, ధర్మవరం, పుట్టపర్తి, కడప జిల్లా పులివెందుల, తుమ్మలపల్లి యురేనియం ప్లాంట్‌కు నీటిని తరలిస్తారు. అటు కర్ణాటక, ఇటు రాయలసీమలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రిజర్వాయర్‌లో నీటిమట్టం పూర్తిగా పడిపోయింది. దీంతో రిజర్వాయర్ ఓటికుండలా దర్శనమిస్తోంది. రిజర్వాయర్‌లో కదిరి మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన ఇన్‌టేక్‌వెల్ వద్ద నీరు అడుగంటిపోవడంతో రెండు వారాలుగా నీటి పంపింగ్ ఆగిపోయింది. అంతకు ముందు బురద నీటిని పంపింగ్ చేయడం వల్ల పైపుల్లో పూడిక పేరుకుపోయి, కష్టాలు మొదలయ్యాయి. సమస్యను గుర్తించిన అధికారులు ఇన్‌టేక్ వెల్ వద్ద పైపులను 15 మీటర్ల లోతుకు దింపాలని నిర్ణయించారు. వారం రోజులుగా ఆ పనులు సాగుతూనే ఉన్నాయి. రెండు రోజుల్లో పూర్తవుతాయని మున్సిపల్ అధికారులు వారం రోజులుగా చెబుతూనే ఉన్నారు. పనులు పూర్తయితే వర్షాలు రాకపోయినా కదిరిలో నెలరోజులు మంచినీటి సమస్య ఉండదని పట్టణ వాసులను నమ్మిస్తున్నారు. రోజులు గడుస్తున్నా సమస్య పరిష్కారం కాలేదు. ఎగువ ప్రాంతంలో వర్షాలు కురిసి, రిజర్వాయర్‌లో నీరు చేరే వరకు సమస్య ఇలాగే కొనసాగుతుందని అనధికార వర్గాలు చెబుతున్నాయి.



పైపులను అమరుస్తున్న కార్మికులు

త్వరలోనే పరిష్కరిస్తాం



సమస్యను త్వరలో పరిష్కరించి, పట్టణవాసులకు నీరు సరఫరా చేస్తాం. సీబీఆర్ వద్ద మరమ్మతులు శరవేగంగా సాగుతున్నాయి. వినాయక చవితికి సరఫరా చేయడానికి తీసుకున్న చర్యలు సఫలం కాలేదు. మంచినీటి సమస్య నివారణకు మినరల్ వాటర్‌ప్లాంట్ల యజమానులతో సంప్రదింపులు సాగిస్తున్నాం.

- సురయాభాను, మున్సిపల్ చైర్‌పర్సన్

తుంగభద్ర బోర్డుపైనే ఆశలు..

ప్రస్తుతం చేస్తున్న మరమ్మతులు, ప్రయత్నాలన్నీ తాత్కాలికమైనవే. నెలరోజుల వరకు జిల్లాలో వర్షాలు కురవకపోతే నీటి కష్టాలు మరింత ఎక్కువయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఈ తరుణంలో తుంగభద్ర డ్యాం నుంచి సీబీఆర్‌కు కేటాయించిన నీటిపైనే అధికారులు ఆశలు పెట్టుకున్నారు. తుంగభద్ర ప్రాజెక్టు ఎగువన వర్షాలు బాగా కురుస్తుండటంతో రిజర్వాయర్‌కు త్వరలో నీరు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 3 వరకు రోజుకు 1000 క్యూసెక్కుల నీరు ఇవ్వడానికి తుంగభద్ర బోర్డు అంగీకరించడం అధికారుల్లో కొత్త ఆశలు నింపుతోంది.

శరవేగంగా పనులు చేస్తున్నాం: పీవీ రమణ, మున్సిపల్ ఇంజనీర్



రిజర్వాయర్ వద్ద పైపుల పొడిగింపు పనులు వేగంగా సాగుతున్నాయి. త్వరలోనే కదిరి పట్టణానికి నీరు సరఫరా చేస్తాం. తీవ్ర ఎద్దడి నెలకొన్న కాలనీలు, వార్డులకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నాం. ఇందుకోసం ఎనిమిది ప్రైవేటు ట్యాంకర్లను అద్దెకు తీసుకున్నాం. పట్టణ వాసులు కూడా నీటిని పొదుపుగా వాడి, మున్సిపాలిటీకి సహకరించాలి.

తాగునీటి సమస్య పరిష్కరిస్తాం



వర్షాలు సకాలంలో పడకపోవడం, సీబీఆర్‌లో నీటి నిల్వ తగ్గిపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడింది. దీనిని వెంటనే పరిష్కరిస్తాం. ప్రజలు అధైర్య పడాల్సిన అవసరం లేదు. గత రెండు రోజుల క్రితం సీబీఆర్ పనులను పరిశీలించా. వేగవంతంగా పూర్తి చేసి, నీరు సరఫరా చేయాలని ఆదేశించా. పైపులు ఏర్పాటు చేసి, పంపింగ్ చేశాం. **- చాంద్‌బాషా, ఎమ్మెల్యే**

తెలతెలవారకముందే..
పట్టేలు.. పగ్గాలు.. చేత పట్టి..
ఎద్దులను బండికి కట్టి..
సందడిగా.. సంబరంగా.. బయల్దేరేవాళ్లం..

ఎద్దు మెడ గంట శబ్దాలు..
కొమ్మల గజ్జెల సవ్వడులు..
బండి ఇరుసు కీచుకీచులతో..
సప్తస్వర సంగమంలా సాగేవాళ్లం..

చేనులో ఎద్దు నడకను చూసి..
మురిసిపోయే వాళ్లం..
పది మందికీ చెప్పుకుని
మీసాలు మెలేసే వాళ్లం..

ఇదంతా తెరమరుగైన ఘన చరిత..
కరువు రక్కసి రాకతో అంతా తిరగబడింది..
చేనులో పంట పోయింది..
అప్పుల కుప్ప మిగిలింది..

ఎద్దుకు వేద్దామంటే మేత లేదు..
దాహం తీరుద్దామంటే నీరు లేదు..
అట్టిపెట్టుకునే దారి లేదు..
అమ్ముకోవటం తప్పా.. మరో దారి లేదు..

ఇంకేముంది? మేం చేయగలిగిందేముంది?
ఇలా.. సైకిల్ చక్రాల సేద్యం తప్పా..
కాడెక్కడుంది? ఆలిబిడ్డలు తప్పా..

ఇంతకన్నా.. ఏం చేయగలం?



అనంత కరువును వర్ణించే పదం లేదు. రచించే కవి లేడు. అంతటి దుర్భరం. దైన్యం. దినదినగండం. భయంకర దిగజారుడుకు ఉదాహరణం. అందుకు చిన్నపాటి ప్రతిబింబాలే ఈ ఫొటోలు. గుంటక, ఎద్దులు కూడా లేని సేద్యానికి సజీవ సాక్ష్యాలు.

హిందూపురం

ఇటీవలిగా జిల్లాలో వర్షాలు కురుస్తున్నాయి. ఇంకేముంది రైతన్నలో ఒక్కసారిగా జోష్. అప్పులు కుప్పలుగా ఉన్నా.. వాటిని లెక్కచేయలేదు. ఉరకలెత్తే ఉత్సాహంతో చేనువైపు సాగుతున్నాడు. ఎంతో మక్కువతో పంటలు సాగు చేస్తున్నాడు. ఇంతలోనే కలుపులకు వేళయింది. కలుపును తీసేద్దామంటే కాడెద్దులేవీ? లేవు. అద్దెకు తెచ్చుకుందామంటే డబ్బుల్లేవు. దీంతో చక్ర సేద్యానికి ఉపక్రమించాడు. చిన్నకారు రైతులు సైకిళ్ల చక్రానికి గుంటకను అమర్చి, కలుపు తీస్తున్న దృశ్యాలు ఇటీవలిగా హిందూపురం గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. పరిగి మండలం కొడిగెనహళ్లి గ్రామానికి చెందిన రైతు చౌడప్ప 60 సెంట్ల మెట్ట భూమిలో మొక్కజొన్న సాగు చేశాడు. ఇందులో కలుపు తీయాలంటే కాడెద్దులకు రూ.వెయ్యి, కూలీలకు రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఈ భారాన్ని మోయలేని రైతు వినూత్నంగా ఆలోచించి, సైకిల్ చక్రానికి గుంటకను అమర్చి, యంత్రాన్ని తయారు చేశాడు. దీనికి ముందు వైపు తాడు కట్టి, కుటుంబ సభ్యులు ముందుకు లాగుతూ కలుపును తొలగిస్తున్నాడు. రైతు చౌడప్ప మాట్లాడుతూ.. అరెకరా భూమిలో మొక్కజొన్న సాగు చేశాననీ, ఈ కాస్తకు కాడెద్దులకు కూలీలు చెల్లించలేక తామే ఈ గుంటకతో కలుపును తొలగించుకుంటున్నామన్నాడు.

కొడిగెనహళ్లిలో మొక్కజొన్న పంటలో సైకిళ్ల చక్రానికి గుంటకతో కలుపు తీస్తున్న రైతు చౌడప్ప





‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?


ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. **‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?**
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)
2. **చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)
3. **పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?**
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)
4. **ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?**
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)
5. **ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?**
ఎ) హార్వీ బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా
6. **భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?**
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్
7. **ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘నంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?**
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్
8. **తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?**
ఎ) కుప్వారా బి) కధువా సి) కార్గిల్ డి) రాజౌరి
9. **అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?**
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్
10. **రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?**

ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా
11. **జాతీయ క్రీడా దినోత్సవం?**
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30
12. **ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?**
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ
13. **101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనందసేన్ గుప్తా ఎవరు?**
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత
14. **ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?**
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్
15. **ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?**
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్
16. **దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?**
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై
17. **ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?**
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి
18. **‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?**
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. **ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?**
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి
20. **దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?**
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)
21. **రైల్వే బోర్డు నూతన చైర్మన్?**
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్థితి నారాయణ్ కాకరే డి) అశ్వని లొహాని
22. **ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?**
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు
23. **తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?**
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి
24. **కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?**
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)
25. **ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?**
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్‌ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్‌ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)
26. **ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?**
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ
27. **ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?**
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్
28. **జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?**
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్
29. **లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?**
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా
30. **భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?**
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు
31. **ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?**
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా
32. **స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?**

ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ
33. **ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?**
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు
34. **2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?**
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ
35. **నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?**
ఎ) మోచి నది బి) తముర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది
36. **షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?**
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హాంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)
37. **2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?**
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్
38. **బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?**
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్
39. **‘జాట్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?**
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్
40. **2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?**
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

		13) బి	20) ఎ	27) బి	34) బి
1) సి	7) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
2) డి	8) డి	15) బి	22) బి	29) డి	36) డి
3) బి	9) ఎ	16) బి	23) బి	30) ఎ	37) సి
4) ఎ	10) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
5) ఎ	11) బి	18) సి	25) బి	32) ఎ	39) డి
6) బి	12) డి	19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్ఆర్‌బి)- ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్స్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్‌టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆర్థోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) ఆస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపౌడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ పెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ప్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ప్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

		15) సి	23) బి	31) ఎ	39) ఎ
		16) డి	24) సి	32) సి	40) ఎ
1) బి	8) బి	17) సి	25) డి	33) ఎ	41) డి
2) బి	9) ఎ	18) ఎ	26) ఎ	34) డి	42) ఎ
3) సి	10) ఎ	19) సి	27) డి	35) ఎ	43) సి
4) ఎ	11) ఎ	20) బి	28) బి	36) ఎ	44) డి
5) డి	12) సి	21) ఎ	29) బి	37) డి	45) సి
6) సి	13) ఎ	22) సి	30) సి	38) ఎ	
7) సి	14) బి				

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపీటి), హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్‌ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.
ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమి బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్‌ఇ) నిర్వహిస్తుంది.
స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్:
నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఏ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ:సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఏఓ, ఐఎన్‌బిఓ, ఐఎన్‌సిహెచ్ఓ, ఐఎన్‌జెఎస్ఓ, ఐఎన్‌పిహెచ్ఓ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

పింఛన్లకు రూ. 44.29 కోట్లు విడుదల

రేపటి నుంచి యథాతథంగా పంపిణీ

అనంతపురం అర్బన్: పండుటాకుల పింఛన్లకు ఫైసలొచ్చాశాయి. ఈసారి జిల్లాలో 4,07,416 మంది లబ్ధిదారులకు పింఛన్ల సొమ్ము మంజూరైంది. వారికోసం రూ. 44.29 కోట్ల నిధులు విడుదల చేశారు. ఆ సొమ్మును సంబంధిత మండల అధికారులు, మున్సిపల్ కమిషనర్ల ఖాతాల్లోకి జిల్లా డీఆర్‌డీఏ యంత్రాంగం జమ చేయించింది. ఇందులో వృద్ధులు 1,82,322 మంది ఉండగా.. చేనేత కార్మికులు 12,232 మంది, వితంతువులు 1,33,842 మంది, వికలాంగులు 19,204 మంది, అభయహస్తం పింఛన్‌దారులు 19,531 మంది ఉన్నారు. వీరందరికీ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఆగస్టు నెల పింఛన్ సొమ్ము అందజేయనున్నామని పీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. యథాతథంగా నగదు రూపంలోనే పంపిణీ చేస్తామన్నారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. సర్వర్ సమస్య తలెత్తకుండా 4.2 వర్షన్‌ను ముందుగానే డౌన్‌లోడ్ చేయించామన్నారు. ఉదయం 7 గంటల నుంచే పింఛన్ల పంపిణీ మొదలవుతుందన్నారు. ఆయా గ్రామాల లబ్ధిదారులు హాజరై వాటిని తీసుకోవాలని పీడీ కోరారు.

రేపటి నుంచి బీఏఎస్

ప్రవేశ విద్యార్థులకు కౌన్సెలింగ్

అనంతపురం సెంట్రల్: బెస్ట్ అవైలబుల్ స్కూల్స్(బీఏఎస్)లో ప్రవేశానికి జిల్లాలోని గిరిజన విద్యార్థులకు సెప్టెంబర్ 1 నుంచి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి కొండల రావు తెలిపారు. జిల్లాకేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. 1న మూడో తరగతి(సుగాలి), 4న మూడో తరగతి (ఎరుకుల), 5న ఐదో తరగతి (సుగాలి, ఎరుకల), 6న ఎనిమిదో తరగతి (సుగాలి, ఎరుకల) అభ్యర్థులకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 08554-220543 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

రేపు సీపీఐ జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం

అనంతపురం సెంట్రల్: స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి జగదీష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నెలకొన్న తీవ్రకరువు పరిస్థితులు, ఉపాధిహామీ పథకం అమలు, రైతులు, కూలీల వలసలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

హెచ్చెల్సీకి నీరు విడుదల

రాయదుర్గం: తుంగభద్ర జలాశయం నుంచి ఎగువకాలువ (హెచ్చెల్సీ)కు బుధవారం ఉదయం ఆంధ్ర వాటా కింద 500 క్యూసెక్కుల నీటిని బోర్డు కార్యదర్శి రంగారెడ్డి విడుదల చేశారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి షట్టర్లకు సంబంధించిన స్విచ్ బోర్డును ఆన్ చేసి నీరు విడుదల చేశారు. రెండు షట్టర్ల ద్వారా ప్రతి గంటకు వంద క్యూసెక్కుల ప్రకారం నీటి పరిమాణం పెంచుతూ వచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంటకల్లా 500 క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేశారు. ముఖ్యంగా ఆంధ్ర ఇండెంట్ కింద రోజుకు 500 క్యూసెక్కుల ప్రకారం సెప్టెంబర్ 5వ తేదీ వరకు నీరు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అనంతరం కర్ణాటక వాటా కింద 5వ తేదీ నుంచి 1200 క్యూసెక్కుల ప్రకారం..ఆంధ్ర వాటాను కలిపి విడుదల చేస్తామన్నారు. అలాగే బళ్లారికి తాగునీటి అవసరాల కోసం ఇండెంట్ సమర్పించడంతో 200 క్యూసెక్కుల నీటిని కర్ణాటక వాటా కింద జోడించి 1వ తేదీ నుంచి 700 క్యూసెక్కుల నీరు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విడుదల చేసిన జలాలు సెప్టెంబర్ 1వ తేదీ నాటికి ఆంధ్ర సరిహద్దులోని 105వ కిలోమీటర్ వద్దకు చేరుకోనున్నాయి. ముఖ్యంగా జలాశయంలో ఉన్న 62 టీఎంసీల నీటిలో హెచ్చెల్సీ వాటా కింద 9.5 టీఎంసీలు కేటాయించారు. దీంతో జిల్లాలో తాగునీటి అవసరాలు తీర్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు ఆంధ్ర వాటా నీటిని ముందస్తుగా విడుదల చేసినట్లు వారు స్పష్టం చేశారు. నీటి విడుదల కార్యక్రమంలో అసిస్టెంట్ కార్యదర్శి రమేష్, తోరణగల్లు డీఈ శ్రీనివాసనాయక్, లక్ష్మణ్ణ పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న టీబీ బోర్డు కార్యదర్శి రంగారెడ్డి





సమస్యలను వివరిస్తున్న జానకమ్మ, ఆలకిస్తున్న పరిటాల శ్రీరామ్, సిద్దార్థ, స్నేహలత

ఓ ఆడబిడ్డ తండ్రి ఆవేదనతో కలత చెందా..

గిరిజన మహిళలకు సేవ చేసేందుకు ముందుకు వచ్చా..

గాజులవారిపల్లి తాండా బిడ్డగా ఉంటా..

సామాజిక సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులు కొనసాగిస్తా: పరిటాల శ్రీరామ్

కదిరి: పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న గిరిజన యువతులకు మాయమాటలు చెప్పి వ్యభిచార గృహాలకు తరలిస్తే.. వారు అక్కడ ఉండలేక, ఇక్కడికి రాలేక.. పడిన ఇబ్బందుల గురించి ఓ యువతి తండ్రి తనకు చెప్పగా చలించిపోయానని, అందుకే జిల్లాలో ఏదైనా ఒక గిరిజనతాండాను దత్తత తీసుకోవాలనుకున్నానని, ఇందుకు సరిగ్గా అలాంటి పరిస్థితులున్న గాజులవారిపల్లి తాండాను ఎంపిక చేసుకున్నానని పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 60వ జయంతి సందర్భంగా గాండ్లపెంట మండలం గాజులవారిపల్లి తాండాలో తెలుగుదేశం పార్టీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సిద్దార్థ, పరిటాల స్నేహలతలతో కలిసి పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆ తాండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీరామ్ మాట్లాడుతూ ఆ మధ్య కదిరి ప్రాంతానికి చెందిన వ్యక్తి వచ్చి తన కుమార్తె వ్యభిచార కూపంలో చిక్కుకుపోయిందని, కాపాడాలని కోరడంతో చలించిపోయానన్నారు. మహిళలకు స్థానికంగా ఉపాధి కల్పించి, వలసలు వెళ్లకుండా చేయాలనే తపన తనలో పెరిగిందన్నారు. ఇందుకోసం చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లోని 20 గ్రామాల్లో సర్వే చేయించి గాజులవారిపల్లి తాండాను ఎంపిక చేసుకున్నామన్నారు. ఇది రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా జరిగే కార్యక్రమమన్నారు. మొదట గ్రామంలో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ షెడ్‌కు మరమ్మతులు చేయించామన్నారు. గ్రామస్థుల అభిప్రాయం మేరకు గ్రామంలో అభివృద్ధి పనులకు వినియో గించేలా రూ. 5 లక్షలు డిపాజిట్ చేశామన్నారు. అలాగే గ్రామస్థుల సూచనల మేరకు తన వంతు సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. స్థానికంగా ఉపాధి కల్పించేందుకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్‌బాను, చంద్రశేఖర్‌నాయుడు, వెంకటరమణారెడ్డి, దామోదర్ రెడ్డి, కొండయ్య, రమణానాయక్, సీఎండీ ఇస్మాయిల్, బాబ్‌జాన్, మధు, శంకర్, పోల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గాజులవారిపల్లి తాండాకు బిడ్డగా ఉంటా..

పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అభివృద్ధికి కృషి చేయడం ద్వారా ఈ తాండాకు తాను బిడ్డనవుతానని శ్రీరామ్ పేర్కొన్నారు. గ్రామస్థులను తన కుటుంబ సభ్యులుగా చూసుకుంటానన్నారు. దీంతో తాండావాసులు, మహిళలు పరిటాల శ్రీరామ్‌ను అభినందించి.. గ్రామానికి మొదట రోడ్డు వేయాలని కోరారు. ఈ మేరకు వారికి హామీ ఇచ్చారు.

మహిళల ఆరోగ్యంపై స్నేహలత ఆరా

గ్రామంలోని గిరిజనమహిళల ఆరోగ్యంపై శ్రీరామ్ సోదరి డాక్టర్ పరిటాల స్నేహలత ఆరా తీశారు. మహిళలతో ఆమె ప్రత్యేకంగా సమావేశమై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు.

టమోటా ధర తగ్గుముఖం

(మొదటిపేజీ తరువాయి)

వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పెరిగిన దిగుబడి..

జిల్లాలో టమోటా దిగుబడి బాగా పెరిగింది. ప్రతి రోజూ మార్కెట్‌కు వస్తున్న కాయలే ఇందుకు నిదర్శనం. జిల్లా వ్యాప్తంగా సాగుచేసిన టమోటా పంట పూర్తిస్థాయిలో చేతికివస్తోంది. దీంతో అనంతపురం రూరల్ మండల పరిధిలోని కక్కలపల్లి వద్ద గల టమోటా మార్కెట్‌కు భారీస్థాయిలో టమోటా కాయలను రైతులు తీసుకువస్తున్నారు. వారంరోజుల కిందట రోజుకు 50 నుంచి 80 వేల టన్నుల టమోటా మార్కెట్‌కు వచ్చేది. ప్రస్తుతం మార్కెట్‌లోని 12 మండీల్లో ఒక్కొక్క మండీకి రోజుకు 12 నుంచి 17 టన్నుల వరకూ టమోటా కాయలు వస్తుండడం గమనార్హం. ఈ లెక్కన మార్కెట్‌కు రోజుకు సుమారు 1.50 లక్షల టన్నులకు పైగా టమోటాలు మార్కెట్‌కు వస్తున్నాయి. ఈస్థాయిలో టమోటా రావడం చూసి వ్యాపారులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది ఇదే సమయానికి లక్ష టన్నులకు మించి రాలేదు. అలాంటిది ఈఏడాది 1.50 లక్షల టన్నుల టమోటా మార్కెట్‌కు రావడం చర్చనీయాంశంగా మారింది.

రైతన్నల దిగాలు

ప్రస్తుతం టమోటా ధరలు తగ్గుముఖం పట్టాయి. మార్కెట్‌కు కాయల దిగుబడి పెరగడం, ఎగుమతులు అంతంత మాత్రంగా ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. రాత్రనకా.. పగలనకా శ్రమించి.. పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నా రు. వారం రోజులుగా తగ్గుతున్న ధరలను చూసి వారు మరింత ఆందోళనకు గురవుతున్నారు. వారం రోజుల క్రితం మేలిరకం టమోటాలు (15 కేజీల బాక్స్) రూ.450 నుంచి రూ.570 వరకూ పలికాయి. అలాగే ఆ తరువాతి స్థాయి రకం టమోటాకు రూ.350 నుంచి రూ.450 వరకూ ధరలు పలికేవి. అయితే ప్రస్తుతం మేలిరకం టమోటా రూ. 400లకు మించడం లేదు. దీంతో వేలకు వేలు అప్పులుచేసి పంటసాగుచేసిన రైతులు.. ధరలు ఇలాగే తగ్గుకుంటూ పోతే పెట్టుబడులు కూడా చేతికి రావనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేక్రమంలో అప్పుల ఊబిలోకి కూరుకుపోయే అవకాశం కూడా లేకపోలేదని పలువురు రైతులు తమ ఆవేదన వెలిబుచ్చుతున్నారు.

మార్కెట్లో కనిపించని ధరల డిజిటల్ స్క్రీన్లు..

జూలై నెల మొదట్లో మార్కెట్ ప్రారంభమైంది. సాధారణంగా మార్కెట్ ప్రారంభం నుంచి కోలారు, మదనపల్లి, పీలేరు తదితర ప్రాంతాల్లో ట మోటా ధరలు ఎలా ఉన్నాయనే విషయమై.. ఏరోజుకారోజు డిజిటల్ స్క్రీన్ల ద్వారా ప్రదర్శిస్తూ ఉంటారు. వాటిని రైతులు గమనిస్తూ ఉండేవారు. అయితే ప్రస్తుతం వాటిని పూర్తిగా నిలిపివేశారు. దీంతో ఎక్కడ ఏ రేటు ఉందో దిక్కుతోచని స్థితిలో రైతులున్నారు. మార్కెట్‌కు వచ్చిన రైతులు మదనపల్లి, కోలారు తదితర ప్రాంతాల్లో టమోటా రేటు ఎలా ఉందంటూ, అక్కడి సిబ్బందిని అడగటం మొదలుపెట్టారు. అయితే ప్రస్తుతం ఇతర ప్రాంతాల కంటే ఇక్కడే ధరలు బాగుండడంతో స్క్రీన్లు ఏర్పాటు చేయలేదని మండీల నిర్వాహకులు చెబుతున్నారు.

మందుల ఖర్చులు ఎక్కువయ్యాయి: తిమ్మారెడ్డి, తుమిగినూరు, కణేకల్లు మండలం



ఒకటిన్నర ఎకరాలో టమోటా పంట సాగు చేశాను. తొలి కోత కోశాను. పెద్దబాక్సులు (30కేజీలు) తీసుకువచ్చాను. ధరలు చూస్తే తగ్గిపోతున్నా యి. అప్పులు చేసి మందులు కొట్టించాను. వచ్చే మొత్తం మందులకే సరిపోయేలా ఉంది. రాబోయే రోజుల్లో మరింత తగ్గుతాయంటున్నారు. ఏమి చేయా లో అర్థం కావడం లేదు.

రూ.200లు పలికినా రైతులకు లాభమే: అమర్, వ్యాపారి, సీఆర్‌పీ మండీ



ప్రస్తుతం ధరలు తగ్గుతున్నప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేదు. ఇతర ప్రాంతాలతో పోల్చుకుంటే ఇక్కడ ధరలు బాగానే ఉన్నాయి. గిట్టుబాటు లభిస్తోంది. బాక్సు కనీసం రూ.200 పలికినా రైతులకు మంచి లాభాలే వస్తాయి.

పెట్టుబడులు దక్కేపరిస్థితి కనిపించడం లేదు: నాగేంద్ర, రైతు గొల్లపల్లి , నార్పల మండలం

సుమారు రూ.50 వేలకు పైగా పెట్టుబడి పెట్టి టమోటా సాగు చేశాను. ప్రస్తుతం ధరలు తగ్గిపోతున్నాయి. మార్కెట్‌కు 15కేజీల బాక్సులు సుమారు 100 తీసుకువచ్చాను. రూ.240తో కట్టించారు. కమీషన్, బాడుగలు, కూలీలు, మందుల ఖర్చులు పోతే మిగిలిలేది ఏమీ ఉండదు. ధరలు తగ్గిపోవడంతో పెట్టుబడులు దక్కేలా లేవు.




నిమజ్జనానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

రాయదుర్గంటౌన్ : పట్టణంలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరగడానికి సహకరించిన అందరికీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం జ్యోతి కృతజ్ఞతలు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, మున్సిపల్, అగ్నిమాపక అధికారులు, విద్యుత్ శాఖాధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. వినాయక నిమజ్జనం శోభాయమానంగా నిర్వహించేందుకు, అదేవిధంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులందరూ సమన్వయంతో పనిచేశారని ఆమె కొనియాడారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు గురువారం విజయవాడలో ఉంటారు.



రాయదుర్గం : మధు : వివేకం
కేవీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్వీ సినిమాక్స్ : వీఐపీ-2
కణేకల్లు - శ్రీ చిక్కణ్ణేశ్వర : పిదా
ఉద్దేహాళ్ : తాజ్ : జయ జానకి నాయక

పంటకు కనీస మద్దతు ధర కల్పించాలి



వినతిపత్రాన్ని సమర్పిస్తున్న సీపీఎం నాయకులు

రాయదుర్గంటౌన్ : పంటకు కనీస మద్దతు ధరను ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం రూపొందించాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం రెవెన్యూ అధికారులకు అందజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు ఆత్మహత్యలు పెరిగాయన్నారు. రైతు పెట్టిన పెట్టుబడులు రాక, చేసిన అప్పులు తీరక ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరారు. హంద్రీనీవా రెండవ దశ పూర్తికి అవసరమైన నిధులను కేటాయించాలన్నారు. పంటల బీమా డబ్బులను రైతుల ఖాతాలో తక్షణం జమ చేయాలన్నారు. ఇన్సూరెన్స్ చట్టాలను సక్రమంగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం కార్యకర్తలు సర్మస్, శంకర్, నాగరాజు, మల్లికార్జున పాల్గొన్నారు.

బొమ్మనహాళ్ కళాశాలలో అధ్యాపకుల కొరత తీర్చండి

అనంతపురం సప్తగిరిసర్కిల్ : బొమ్మనహాళ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని అధ్యాపకుల కొరతను తీర్చాలని బీసీ జనసభ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం గృహనిర్మాణ శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులును కలిసి వినతి పత్రం అందజేశారు. కళాశాలలోని అధ్యాపకుల కొరత, ఇంటర్ సైన్స్‌గ్రూపు విద్యార్థులు పడుతున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పవన్‌కుమార్ మాట్లాడుతూ కళాశాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులే ఎక్కువగా ఉన్నారన్నారు. ఎంపీసీ, బైపీసీ, హెచ్‌ఈసీ, సీఈసీ కోర్సులను నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులు ఎంచుకున్న ఎంపీసీ, బైపీసీ వంటి ప్రధానమైన కోర్సులకు అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ద్వితీయ సంవత్సరం చదువుతుండటంతో పరిస్థితి మరింత దయనీయంగా తయారైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో అధ్యాపకుల కొరతతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. దీనిపై కళాశాల ప్రిన్సిపల్‌ను కూడా కలిశామన్నారు. కార్యక్రమంలో రాము, ప్రకాష్ పాల్గొన్నారు.

179 మంది రైతులకు విత్తనాల పంపిణీ

బొమ్మనహాళ్ : మండలంలోని ఏళంజి, ఉంతకల్లు గ్రామాలకు చెందిన 179 మంది రైతులకు విత్తన పంపిణీ చేసినట్లు ఏవో అహ్మద్ బాషా తెలిపారు. 136 మంది రైతులకు 27.2 క్వింటాళ్ల ఉలవలు, 31 మంది రైతులకు 2.48 క్వింటాళ్ల పెసలు, 12 మంది రైతులకు మూడు క్వింటాళ్ల అలసందలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఏఈవో వెంకట నారాయణ, ఎంపీఈవోలు ఇలియాజ్, అవినాష్, అనిల్, ధనుశ్రీ, నాగరత్న, రైతులు పాల్గొన్నారు.

డీ హీరేహాళ్‌లో : రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు అవసరమైన అలసందలు, ఉలవలను బుధవారం పంపిణీ చేసినట్లు ఏవో నిర్మల్‌కుమార్ చెప్పారు. 492 మంది రైతులకు అలసందలు, 68 మందికి ఉలవలు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను అందిస్తోందన్నారు.

సెప్టెంబర్ మొదటి వారంలో కేంద్ర బృందం రాక



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

రాయదుర్గంరూరల్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించేందుకు సెప్టెంబర్ మొదటి వారంలో కేంద్ర బృందం వచ్చే అవకాశాలున్నాయని ఏపీడీ పరంధామయ్య సిబ్బందికి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2014-15 నుంచి 2017-18 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన రికార్డులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పని వివరాలు, వర్క్ డిమాండ్స్, ఎంబుక్, మెటీరియల్ పేఆర్డర్ కాపీలు, వర్క్ అడ్మిషన్ సర్టిఫికెట్లు సిద్ధంగా ఉంచాలన్నారు. 2017-18 సంవత్సరంలో 1400 ఫారమ్‌పాండ్‌లు మంజూరు కాగా ఇప్పటివరకు 215 పూర్తయ్యాయన్నారు. 418 నీటి కుంటలు వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. కేంద్ర బృందం తనిఖీలకు వస్తున్నారని అందుకు సంబంధించిన ఉపాధి హామీకు సంబంధించిన అన్ని వివరాలు పక్కాగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో అప్పస్వామినాయుడు, ఈసీ మురళి, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

నేడు రెవెన్యూ గ్రామసభలు

రాయదుర్గంరూరల్ : 74 ఉడేగోళం, బీఎన్ హళ్లి గ్రామాల్లో గురువారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. చిన్న చిన్న సమస్యలతో కాలయాపన చేయకుండా వాటిని పరిష్కరించుకునేందుకు రైతులు ముందుకు రావాలన్నారు. సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామసభల్లో వారి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

రాయదుర్గంరూరల్ : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ట్రైనింగ్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సుజాత, అసిస్టెంట్ మలేరియా అధికారి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. బుధవారం 74 ఉడేగోళం గ్రామాన్ని జిల్లా వైద్యాధికారులు సందర్శించారు. గ్రామానికి చెందిన రామాంజనేయులు కుమార్తె మూడేళ్ల చిన్నారి జ్ఞానవి డెంగీ లక్షణాలు ఉన్నట్లు అనంతపురంలోని ప్రభుత్వాస్పత్రి వైద్యులు నిర్ధారించడంతో గ్రామాన్ని సందర్శించినట్లు తెలిపారు. 65 ఇళ్లకు పైరిత్రియం ఔషధాన్ని పిచికారి చేసినట్లు తెలిపారు. దోమ లార్వాను సేకరించి ల్యాబ్‌కు పంపనున్నట్లు తెలిపారు. దోమలు పెరగకుండా, కుట్టకుండా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స చేయించాలన్నారు. దోమతెరలతో పాటు వేపాకు పొగను వేసుకోవాలన్నారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో ఫాగింగ్ చేశారు. అనంతపురంలో చిన్నారి జ్ఞానవి చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎక్స్‌టెన్షన్, ఎడ్యుకేషన్ అధికారి లక్ష్మీనరసింహ, వైద్యులు కార్తీక్‌కుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోఆర్డీ వన్నూరప్ప, సర్పంచ్ గురుసిద్దప్ప, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.



గ్రామాన్ని సందర్శిస్తున్న జిల్లా వైద్యాధికారులు

విద్యను ప్రోత్సహిస్తేనే బాల్య వివాహాల నిర్మూలన

కణేకల్లు : బాలికలు చదువుకున్నప్పుడే బాల్య వివాహాలను నిర్మూలించవచ్చునని తహసీల్దార్ శ్రీవాణి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ కౌసల్య అధ్యక్షతన ఎంపీడీవో రెహనాబేగం, సీడీపీవో పార్వతి, ఎంఈవో బసవరాజుగౌడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశమయ్యారు. తహసీల్దార్ మాట్లాడుతూ విద్య ద్వారా బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. అధిక నిరక్షరాస్యత కారణంగానే పల్లెల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ ఆడపిల్లలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలన్నింటినీ ఉపాధ్యాయులు గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రధానంగా 18 ఏళ్లలోపు వయసున్న యువతులకు పెళ్లి చేస్తే రెండేళ్ల పాటు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా ఉంటుందనే విషయాన్ని గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సర్పంచ్ కౌసల్య మాట్లాడుతూ ఆడపిల్లలంటే ప్రతి తల్లిదండ్రి ఒక కుంపటిలా భావిస్తూ వారి బరువును ఎప్పుడు తీర్చుకుందామనే ఆలోచనలో ఉంటారని, అటువంటి వాటికి స్వస్తి చెప్పి సరైన వివాహ వయసు వచ్చినప్పుడే వివాహం జరిపించాలన్నారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ నజీర్, మల్లేష్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీవాణి

రహదారి పరిశీలన

రాయదుర్గంటౌన్ : వినాయక సర్కిల్ నుంచి కొండ ప్రాంతానికి వెళ్లే రహదారిని బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి పరిశీలించారు. ఆ ప్రాంతంలోని రోడ్డు అభివృద్ధి కోసం సీఎం గ్రాంట్ కింద రూ.25 లక్షలతో ప్రతిపాదనలు పంపారు. నిధులు మంజూరు కావాల్సి ఉంది. ఇందులో భాగంగానే ఆమె రోడ్డును పరిశీలించారు. కారు కూడా సక్రమంగా వెళ్లలేని పరిస్థితిలో ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించారు. రహదారిని అభివృద్ధి పరిచేందుకు కనీసం రోడ్డుకిరువైపులా ఐదు అడుగుల చొప్పున ఆక్రమణలు తొలగించాల్సి ఉంది. దీనిపై మంత్రి కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లి చర్చించిన అనంతరం ఆక్రమణదారులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఆక్రమణదారులతో చర్చించి రోడ్డు అభివృద్ధికు కృషి చేస్తామని తెలిపారు.

నేడు మున్సిపల్ సాధారణ సమావేశం

రాయదుర్గంటౌన్ : పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం జ్యోతి తెలిపారు. సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడంతో పాటు కీలక అంశాలపై నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తప్పకుండా సమావేశానికి హాజరుకావాలని కోరారు.

బీటీపీకి నీరందించి రైతులను ఆదుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

రాయదుర్గంరూరల్ : నియోజకవర్గంలోని బీటీపీ ప్రాజెక్టు ఆయకట్టుకు నీరందిస్తామని ప్రకటనలతోనే సీఎం చంద్రబాబునాయుడు కాలయాపన చేస్తున్నట్లు సీపీఐ డివిజన్ కార్యదర్శి నాగార్జున ఎద్దేవా చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులకు పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బీటీపీ ప్రాజెక్టు పనులు ఆగస్టు 15న ప్రారంభమవుతాయని సాక్షాత్తు ముఖ్యమంత్రి చెప్పినప్పటికీ నేటికీ ఒక్కపని కూడా జరగలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. వలసలను నివారించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. చేనేత రంగాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నరసింహులు, చెన్నవీర, గురుస్వామి, దుర్గప్ప, ఖలీల్‌సాబ్ పాల్గొన్నారు.

ఘనంగా పరిటాల జయంతి



కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

బొమ్మనహాళ్ : మండలంలోని వివిధ గ్రామాల్లో పరిటాల 60వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఉద్దేహాళ్ సొసైటీ వద్ద టీడీపీ నాయకులు పరిటాల రవి చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు, టెంకాయలు సమర్పించి జయంతిని నిర్వహించుకున్నారు. నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లను వృద్ధులకు, పిల్లలకు, ప్రజలకు పంచిపెట్టారు. ఉంతకల్లు, బొమ్మనహాళ్‌లలో పరిటాల యూత్ సభ్యులు, తెలుగు యువత సభ్యులు పరిటాల జయంతిని నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు కార్యదర్శి వెంకటేశులు, వీరారెడ్డి, శ్రీనివాసులు, సొల్లాపురం బాబు, దుర్గాప్రసాద్, హనుమంతు, ప్రసాద్, కృష్ణ, రంగస్వామి పాల్గొన్నారు.

ఆటలతోనే ఆరోగ్యం, ఆనందం

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించాలి
పీడీలు, పీఈటీలు బాధ్యతగా పనిచేయాలి
డీఈఓ పగడాల లక్ష్మీనారాయణ


మాట్లాడుతున్న డీఈఓ లక్ష్మీనారాయణ

అనంతపురం అర్బన్: ఆటలతో ఆరోగ్యం, ఆనందం లభిస్తాయని డీఈఓ పగడాల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. స్థానిక క్రిష్ణకళామందిరంలో బుధవారం నిర్వహించిన పీడీలు, పీఈటీల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువు ఎంత ముఖ్యమో.. క్రీడలు కూడా పిల్లలకు అంతే ముఖ్యమన్నారు. ఆటలు ఆడించడం వల్ల ఒత్తిడిపోయి ఉల్లాసం కలుగుతుందన్నారు. దానివల్ల ఆరోగ్యంతో పాటు పిల్లల్లో జ్ఞాపకశక్తి కూడా మెరుగుపడుతుందన్నారు. అందుకే ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యమిచ్చి ప్రోత్సహిస్తున్నాయన్నారు. అలాంటప్పుడు పీడీలు, పీఈటీలు ఎంతో బాధ్యతగా పనిచేయాల్సిన అవసరముందన్నారు. అయితే కొంతమంది చాలా అధ్వానంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ స్థాయికి పిల్లలను తీసుకెళ్లి అనంత కీర్తిని చాటిచెప్పాలన్నారు. క్రీడల పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంచి.. ప్రోత్సహించాలని సూచించారు. సీనియారిటీ ప్రాతిపదికన స్కూల్ గేమ్స్ సెక్రటరీని నియమిస్తామన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి క్రీడల్లో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రాంతీయ క్రీడాధికారి రామకృష్ణ మా ట్లాడుతూ... పాఠశాల స్థాయిలో క్రీడలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉం దన్నారు. అప్పుడే వారు ఆరోగ్యవంతులై ఉన్నత చదువులు చదువుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. తాను జిల్లావాసినని, ఇక్కడి క్రీడారంగం అగ్రస్థానంలో ఉండాలని ఆశిస్తున్నానన్నారు. ఇందుకు తనవంతు సహాయసహకారాలందిస్తామన్నారు. అనంతరం పాఠశాల స్థాయి క్రీడాపోటీలపై చర్చించి ప్రణాళిక సిద్ధం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఏడీ చంద్రలీల, జిల్లా పరిషత్ డిప్యూటీ డీఈఓ వేణుగోపాల్, హెచ్ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశులు, ప్రధాన కార్యదర్శి జయరామిరెడ్డి, పీఈటీల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లింగమయ్య, ప్రభాకర్, ఏడీఎస్ఎస్ఏఏ సెక్రటరీ నరసింహారెడ్డి, కోశాధికారి సంజీవరాయుడు, నాయకులు అక్కులప్ప, నాగరాజు, సిరాజుద్దీన్, కుమార్‌రాజాతో పాటు జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

రేపటి నుంచి మాస్టర్ సీవీవీ గురుపూజా మహోత్సవాలు



అనంతపురం టౌన్: జగద్గురు పీఠం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1, 2 తేదీల్లో ఆర్టీసీ బస్టాండు వద్ద గల సాయి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించను న్న మాస్టర్ సీవీవీ 6వ గురు పూజామహోత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు వావిలాల రామకృష్ణశాస్త్రి, ప్ర కాష్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేడుకలకు జగద్గురు పీఠం అం తర్జాతీయ గౌరవాధ్యక్షుడు మాస్టర్ కంభంపాటి పార్వతీకుమార్ ముఖ్య అతిథిగా హా జరవుతారన్నారు. ఈ సందర్భంగా 1వ తే దీ ఉదయం 9 గంటలకు మాస్టర్ కం భంపాటి పార్వతీకుమార్‌కు పూర్ణకుంభ స్వా గతం, అనంతరం గణపతి పూజ ఉంటా యన్నారు. 9.30 గంటలకు ఆధ్యాత్మిక ప్రవచనాలుంటాయన్నారు. 11.30 గంటలక ఇష్టా గోష్టి, 12.30 గంటలకు వస్త్ర సమర్పణ, అదేరోజు సాయం త్రం కార్యకర్తల సమావేశం, 6 గంటలకు ప్రార్థనలు, పార్వతీకుమార్ ప్రవచనాలు, రాత్రి 8.30 గంటలకు నీరాజనం ఉంటాయన్నారు. 2వ తేదీ ఉదయం 6 గంటలకు మ రో అంశంపై కంభంపాటి పార్వతీకుమార్ ప్రవచనాలతో వేడుకలు ముగుస్తాయన్నారు.

సినిమా గైడ్
అనంతపురం

గంగ	: అర్జున్‌రెడ్డి
గౌరి	: ఫిదా
గాయత్రి	: వీఐపీ-2
గౌతమి	: లై
త్రివేణి	: వివేకం
తరంగిణి	: ఆనందో బ్రహ్మ
తేజస్విణి	: ఏ జెంటిల్‌మెన్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: అర్జున్‌రెడ్డి
స్వప్న	: లయన్స్ గేట్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకీ నాయక
నీలిమా	: డీజే

కవి కెరె జగదీష్‌కు గిడుగు పురస్కారం

రాయదుర్గంటౌన్: తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పట్టణానికి చెందిన ప్రముఖ కవి కెరె జగదీష్‌కు గిడుగు రామ్మూర్తి పంతులు సాహితీ పురస్కారం అందించి ఘ నంగా సత్కరించారు. తెలుగు భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి పం తుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు సిట్టింగ్ జడ్జి చల్లా కోదండరామ్‌తోపాటు గిడుగు రామ్మూర్తి పంతుల మనుమరాలు సీతామహాలక్ష్మీ, విశ్రాంత హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్, ప్రముఖ విమర్శకుడు బిక్కి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కవి కెరె జగదీష్‌కు గిడుగు పురస్కార మెమెంటో అందజేసి శాలువాతో సన్మానించారు.


కెరె జగదీష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ప్రీ పీహెచ్‌డీ పరీక్షలకు 177 మంది హాజరు

ఎస్కేయూ: ఎస్కేయూ భువన విజయం ఆడిటోరియం లో రెండు రోజుల పాటు నిర్వహించే ప్రీ పీహెచ్‌డీ పరీక్షలకు బుధవారం 177 మంది హాజరయ్యారు. మెథడాలజీకి మొత్తం 27 విభాగాల్లో 194 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా... పరీక్షలకు 177 మంది హాజరయ్యారు. వర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీఎన్ కృష్ణానాయక్ పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌గా వ్యవహరించారు. పరీక్షల విభాగాధిపతి శ్రీరాములు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సూర్యనారాయణ, డిప్యూటీ రిజిస్ట్రార్ లోకేష్ పరీక్షలను పర్యవేక్షించారు.

3న ప్రభుత్వ జూనియర్ కళాశాలల నాన్ టీచింగ్ సిబ్బంది సమావేశం

అనంతపురం అర్బన్: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమావేశం ఈ నెల 3న నిర్వహించనున్నట్లు ఆ సంఘం నాయకులు నరసింహులు తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సమావేశం ప్రా రంభమవుతుందన్నా రు. సమస్యలు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడంతో పాటు నూతన జిల్లా కార్యవర్గ ఎన్నిక జరుగుతుందన్నారు.

17న సీమ అభివృద్ధిపై జాతీయ సదస్సు

అనంతపురం టౌన్: రాయలసీమ వెనుకబాటు, సమస్యలు, పరిష్కార మార్గా లు తదితర అంశాలపై దృష్టిసారించి, అభివృద్ధికి చేపట్టాల్సిన విధివిధానాలపై రాయలసీమ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న నగరంలోని జడ్పీ సమావేశమందిరంలో జాతీయసదస్సు నిర్వహించనున్నట్లు ఆ కమిటీ కన్వీనర్ ఓబులు పేర్కొన్నారు. స్థానిక గణేనాయక్‌భవన్‌లో సభ్యుడు రాంభూపాల్‌తో కలిసి బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దశాబ్దాలుగా కరువు విలయతాండవం చేస్తూండడంతో రాయలసీమ వెనుకబాటుకు గురవుతోందన్నారు. వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయం సంక్షోభంలో పడిందన్నారు. దీని కారణంగా రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని, వలసలు వెళ్లాల్సి వస్తోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు పూర్త యినా 15 శాతం లోపు భూమికే నీటిపారుదల సౌకర్యముందని, మిగతా భూములు వర్షాధారంపైనే ఆధారపడ్డాయన్నారు. వరుస కరువులతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. రాయలసీమ కరువును ప్రభుత్వాలు అంగీకరిస్తున్నప్పటికీ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాయలసీమలో చెప్పుకోదగ్గ పరిశ్రమలు లేకపోవడంతో ప్రజలకు ఉపాధి లభించడం లేదన్నారు. ప్రభుత్వాలు శాశ్వత కరువు నివారణాచర్యలు తీసుకోవాల్సిన అవసరముందన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జడ్పీ సమావేశమందిరంలో వివిధ అంశాలపై సదస్సు ఉంటుందన్నారు. కాబట్టి రాయలసీమవ్యాప్తంగా గల మేధావులు, కవులు, అధికారులు, ప్రజలు, రైతులు పెద్దఎత్తున హాజరై సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు : 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



మీకు తెలుసా?
వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!
మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి
అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు
తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగిచూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000
ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేలపైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600
ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400
పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27
ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300
మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

1500
(పునరుజ్జీవన కాలం)
యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

18వ శతాబ్దం
ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865
'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879
థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950
విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్స్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1960
మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1970
స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1990
నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012
ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K

YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు
చెప్పగలరా? : ఉద్యమం
జంతర్‌మంతర్ : 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సౌభాగ్యం 4. మురుమ్

టంగ్ ట్విస్టర్స్


1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాభ్యం ▸ ....
4. రుమ్రుమె ▸ ....

రంగులు వెయ్యండి



పరిటాల రవీంద్ర ఆశయ సాధనకు కృషి





పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి పరిటాల సునీత, కుటుంబ సభ్యులు, కేక్‌కట్‌చేస్తున్న మంత్రులు

పేదల గుండెచప్పుడు ఆయన..

ప్రజల కోసమే బతికారు..

ప్రజల కోసమే చనిపోయారు

మంత్రులు దేవినేని ఉమా, కాలవ, సునీత

ఘనంగా 60వ జయంతి

రామగిరి: పరిటాల రవీంద్ర ఆశయసాధన కోసం కృషి చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, గృహ నిర్మాణశాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు, స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నా రు. రామగిరి మండలం వెంకటాపురం గ్రా మంలో బుధవారం పరిటాల రవీంద్ర 60వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట ఆయన కుటుంబ సభ్యులు ఘాట్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నివాళులర్పించిన మంత్రులు ఘాట్ వద్దే మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిటాల రవీంద్ర అభిమానులు జయంతి వేడుకలు నిర్వహించుకుంటున్నారని, ఆయనను పేదప్రజలు ఎన్నటికీ మరవరన్నారు. ఉద్యమ స్ఫూర్తితో పేదప్రజలకు ఆయన దగ్గరై.. వారి అభ్యున్నతి కోసం, పేదరిక నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు. అరాచకశక్తుల్ని ఎదిరించి ప్రజల మనిషి అయ్యారన్నారు. పరిటాల రవీంద్రను కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందన్నారు. ఇప్పుడు కూడా ప్రతిపక్షాలు తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని, ఇలాంటి ఉన్మాదులను 2019 ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో తరిమికొడదామన్నారు. శత్రువు ఎంత బలవంతుడైనా ప్రజలు వెంట ఉంటే ఎదిరించవచ్చునని పరిటాల రవీంద్ర నిరూపించారన్నారు. అతి త క్కువకాలమే రాజకీయాల్లో ఉన్నా చెరగని ము ద్ర వేశారన్నారు. జిల్లాలో పేదరికం పోవాలని, జిల్లాను సస్యశ్యామలం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని పరిటాల రవీంద్ర పనిచేశారన్నారు. సామూహిక వివాహాలు, ఇతర సేవా కార్యక్ర మాలు అనేకం చేపట్టారన్నా రు. సునీత మా ట్లాడుతూ పరిటాల రవీంద్ర ఆశయసాధన కో సం తమ కుటుంబం ఎప్పుడూ కట్టుబడి ఉం టుందన్నారు. తన కుమార్తె డాక్టర్‌గా గైనిక్ సమస్యల పరిష్కారానికి రెండురోజుల పాటు ఉచితంగా వైద్య సేవలందించనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి మాట్లాడుతూ..రాజకీయాల్లో ఎంతో మందికి పరిటాల రవీంద్ర భిక్ష పెట్టారన్నారు. జడ్పీచైర్మన్ చమన్‌సాబ్ మాట్లాడుతూ..పరిటాల రవన్న జయంతి అంటే ఆనందం ఉన్నా.. ఆయన లేరనే బాధ మనసును కలచివేస్తోందన్నారు. ఎంపీ ని మ్మల కిష్టప్ప మాట్లాడుతూ...పరిటాల రవీంద్ర మరువలేని వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో పరిటాల కుటుంబ సభ్యులు శ్రీరామ్, సిద్ధార్థ, స్నేహలత, టీడీపీ నాయకులు ఎల్.నారాయణచౌదరి, కొం డన్న, రామ్మూర్తినాయుడు, రంగయ్య, పరిటాల మహేంద్ర, పరిటాల గజ్జల ప్ప, పరిటాల సుబ్రహ్మణ్యం, రా మ్మోహన్ చౌదరి, ఎంపీపీ బడగొర్ల ఆంజనేయులు, మండల కన్వీనర్ సుబ్బరాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మండలాధ్యక్షులు, మండల కన్వీనర్లు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న మంత్రులు

60 కిలోల కేక్ కట్ చేసిన మంత్రులు

పరిటాల రవీంద్ర 60వ జయంతి సందర్భంగా రామగిరిలోని టీడీపీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో 60 కిలోల కేక్ తెప్పించి మంత్రులచే కట్ చేయించి జయంతి వేడుకలు జరుపుకున్నారు. పాఠశాలల నుంచి వచ్చిన చిన్నారులు, స్థానిక టీడీపీ నాయకులు ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు.

ఏడాది నాటికి పేరూరు డ్యాంకు నీరు



పేరూరు డ్యాంను పరిశీలిస్తున్న మంత్రులు

తుంగభద్ర జలాశయ సమాచారం

30-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1621.95	1617.55
సామర్థ్యం (టీఎంసీలు)	63.67	51.85
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	23,438	7, 107
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	700	10, 343



పరిటాల రవీంద్ర కల, ఆశయం నెరవేరుస్తాం

మాట నిలుపుకుంటున్న సీఎం చంద్రబాబు

మంత్రులు దేవినేని ఉమ, పరిటాల సునీత



మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమా

రామగిరి: ఏడాది నాటికి పేరూరు డ్యాం, భైరవానితిప్ప ప్రాజెక్టు(బీటీపీ)కు నీరిస్తామని నీటిపారుదలశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పేరూరు డ్యాంను బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దేవినేని ఉమా మాట్లాడుతూ...పరిటాల రవీంద్ర కల, ఆశయం అయిన పేరూరు డ్యాంకు నీరు తీసుకొస్తామని, సీఎం చంద్రబాబునాయుడు ఇదే విషయాన్ని రైతులకు తెలియజేయాలని తనను ప్రత్యేకంగా పంపారన్నారు. పేరూరు డ్యాంకు నీరు వస్తే సుమారు 50 వేల ఎకరాలు ప్ర త్యక్షంగా, పరోక్షంగా సాగులోకి వచ్చి.. ఈ ప్రాంతమంతా కోనసీమగా తయారవుతుందన్నారు. డ్యాం నిర్మించిన తరువాత ఇప్పటివరకు 9సార్లు మాత్ర మే నీరు వచ్చిందన్నారు. కర్ణాటకలో అడ్డుకట్టలు వేయడంతో ఆగి పోయిందన్నా రు. చంద్రబాబునాయుడు ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు పాదయాత్ర ద్వారా పే రూరులో బస చేసి డ్యాంను పరిశీలించేలా పరిటాల సునీత చేశారని, టీడీపీ ప్రభుత్వం వస్తే తప్పకుండా డ్యాంకు నీరిస్తామని ఆయన మాట ఇచ్చారని, దాన్ని నేడు నిలబెట్టుకుంటున్నారన్నారు. సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జలహారతులు నిర్వహించనున్నామన్నారు. సెప్టెంబర్‌లో టెండర్లు ఆహ్వానించి ఏడాదిలోపు ఏకకాలంలో పేరూరుడ్యాం, బీటీపీని పూర్తి చేస్తామన్నారు. మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ పరిటాల రవీంద్ర జీవించి ఉన్నంత కాలం డ్యాంకు నీరు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చే యాలని తపన పడేవారని, ఆయన ఆశయం ఇప్పుడు నెరవేరనుందన్నారు. డ్యాంకు నీరు రాగానే ఎక్కడా లేనివిధంగా సీఎం చంద్రబాబునాయుడుకు, జలవనరుల శాఖ మంత్రి ఉమామహేశ్వరరావుకు కృతజ్ఞత సభ ఏర్పాటు చేయనున్నామన్నారు. డ్యాంలు, చెరువులకు నీళ్లిస్తామంటే ఎక్కడి నుంచి తెస్తారు, ఎలా తెస్తారు అని ప్రశ్నించిన వారి నోళ్లు మూతపడేలా చేస్తామన్నారు. పేరూరు డ్యాంను పరిశీలించడానికి వెళ్లినప్పుడు డ్రిల్స్ కోసి ఉండడాన్ని వారు చూశారు. వెంటనే వాటిని వేయించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అక్కడే ఉన్న కలెక్టర్‌నుద్దేశించి.. ఈ పని త్వరగా పూర్తి చేసేలా చూడాలని ఆదేశించారు. అనంతరం ఎంపీ నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ...సీఎం చంద్రబాబునాయుడు తాగు, సాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించి.. ఎత్తిపోతల పథకం ద్వారా రాయలసీమకు నీరు తేవడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ...ఈ ప్రాంతప్రజల ఆకాంక్ష, పరిటాల రవీంద్ర కల నెరవేరనున్నదన్నారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతోనే అగ్నిప్రమాదాల నివారణ

అనంతపురం సెంట్రల్: అగ్నిప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని స్టేషన్ అగ్నిమాపక అధికారి లింగమయ్య సూచించారు. బుధవారం రెడ్‌క్రాస్ సొసైటీలో సిబ్బందికి స్థానిక ఆర్ట్స్ కళాశాలలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేసి ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన అంశాలపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, జిల్లా అగ్నిమాపక అధికారి సత్యనారాయణ, రెడ్‌క్రాస్ సొసైటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగిన ఏడీసీసీ బ్యాంకు ఉద్యోగుల నిరసన

అనంతపురం సెంట్రల్: కేంద్ర సహకార బ్యాంకులో జరుగుతున్న విచారణను రద్దు చేయాలని చేపట్టిన నిరసన కొనసాగుతోంది. బుధవారం బ్యాంకు ముందు నిరసన కార్యక్రమంలో భాగంగా బ్యాంకు కో-ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షుడు రుషేంద్రబాబు హాజరై నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న విచారణను వెంటనే రద్దు చేయాలన్నారు. విచారణ పేరుతో సిబ్బందిని వేధింపులకు గురిచేయడం తగదన్నారు. వెంటనే 51 విచారణను రద్దు చేయాలన్నారు. సెప్టెంబర్ 4 నుంచి రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు సుఖదేవ్‌బాబు, అనంతపద్మనాభం, దుర్గాప్రసాద్, రమేష్, రమణారెడ్డి, శ్రీధర్, ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ పనులు పూర్తి చేయండి

ఎస్కేయూ: తుంగభద్ర వసతి గృహంలో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తులో త్వరితగతిన ఎలక్ట్రికల్ పనులు పూర్తి చేయాలని ఎస్కేయూ రెక్టార్ ఆచార్య లజపతిరాయ్ పేర్కొన్నారు. తుంగభద్ర వసతి గృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమర్పించిన వినతి పత్రంపై స్పందించిన రెక్టార్ బుధవారం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సీఎన్ కృష్ణానాయక్‌తో కలిసి తుంగభద్ర వసతి గృహాన్ని సందర్శించారు. ఒకే గదిలో ఎక్కువ మంది ఉంటున్న వారికి ప్రత్యేక గదులలో వసతి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ మధుసూదనరెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఐఓ పోస్టర్ల ఆవిష్కరణ

అనంతపురం సప్తగిరిసర్కిల్: స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న మానవ ఆదరణ ఉద్యమ పోస్టర్లను బుధవారం కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి హనీఫ్ మాట్లాడుతూ ప్రస్తుతం కొన్ని హింసాత్మక వర్గాలు, మతోన్మాద గ్రూపులు బలహీనవర్గాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగుతున్నాయన్నారు. మానవత్వం మసకబారుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు అహమ్మద్, సిద్దిక్, జిలాన్ పాల్గొన్నారు.

పనితీరు ఆధారంగా ఉపాధ్యాయులను గుర్తించాలి

అనంతపురం అర్బన్: దరఖాస్తులు కోరడం సరికాదని.... పనితీరు ఆధారంగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయాలని ఆపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి కోరారు. దరఖాస్తులు అడగడం వల్ల చాలా మంది చేసుకోలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా మంచిగా పనిచేసే వారిని గౌరవించలేకపోతున్నామన్నారు. పనిచేసే టీచర్లను స్వయంగా గుర్తించి అవార్డులు అందజేసి గౌరవిస్తే అవార్డులకు ఔన్నత్యం పెరుగుతుందన్నారు. యూనిఫామ్స్ వెంటనే అందించాలని, ఉన్న పాఠ్యపుస్తకాలను సరఫరా చేయాలని బుధవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

నేడు ఆర్టీసీ ఈడీఈ రాక

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఏపీఎస్ఆర్టీసీ ఈడీఈ కోటేశ్వరరావు గురువారం జిల్లాకు రానున్నారు. ఆ మేరకు ఏపీఎస్ఆర్టీసీ ఎండీ కార్యాలయం నుంచి జిల్లా అధికారులు సమాచారం వచ్చింది. ఈయన అనంతపురం గ్యారేజీని పరిశీలించనున్నట్లు అధికారులు తెలిపారు.

పీపీని కలిసిన ఎస్సీ,ఎస్టీ నాయకులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఎస్సీఎస్టీ కులాలకు చెందిన వారి కేసులను వాదిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాణిబాయిని ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కలిశారు. బుధవారం ఆమెను కలిసి నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ కులాల కోర్టు కేసులు త్వరితగతిన పూర్తిచేసి న్యాయం చేయాలని కోరామన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బీసీఆర్ దాస్, ఓబిలేసు, సుబ్బరాయుడు, జయరామ్‌నాయక్, రవికుమార్, నాగరాజు, చిరంజీవి పాల్గొన్నారు.

'కార్పొరేటర్ ఉమాపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం'

అనంతపురం కార్పొరేషన్ : టీడీపీ నాయకుడు, కార్పొరేటర్ ఉమామహేశ్వర్ అనుచిత ప్రవర్తనపై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం డిప్యూటీ మేయర్ గంపన్న, కార్పొరేటర్ బంగి సుదర్శన్, టీడీపీ నగర సహాయ కార్యదర్శి మారుతీ గౌడ్ సంయుక్తంగా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమామహేశ్వర్ మతిస్థిమితం లేకుండా మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, మేయర్ స్వరూపపై విమర్శలు చేయడం సబబుకాదన్నారు. విజయనగర్ కాలనీలో చెరువు పోరంబోకు స్థలం అని తెలిసి కూడా ప్రజలతో కొట్టాలు వేయించారన్నారు. కలెక్టర్ ఉత్తర్వుల మేరకు అధికారులు వాటిని తొలగించారన్నారు. అయితే ఆయన అనుచిత వైఖరిపై టీడీపీ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు.

నడిమివంకపై నాలుగు వంతెనలు

- రూ.3.50 కోట్లతో నిర్మాణం
- భూమిపూజలో ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని నడిమివంకపై నాలుగు వంతెనలు నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. నగరంలోని 5వ రోడ్డు, 6వ రోడ్డు మధ్య ఉన్న హనుమాన్ కాలనీ వద్ద వంతెన నిర్మాణానికి బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మురికి వాడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందన్నారు. నగరంలో 5 కిలోమీటర్లు ప్రవహించే వంకపై నాలుగు చోట్ల వంతెనలు నిర్మించనున్నామన్నారు. ఇందు కోసం ప్రభుత్వం రూ. 3.50 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వాలు వీటిని నిర్లక్ష్యం చేశాయన్నారు. 1995లో తాను మున్సిపల్ చైర్మన్‌గా ఉన్నప్పుడే వంకకు రక్షణ గోడ నిర్మించేందుకు కృషి చేశామన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక మళ్లీ నడిమి వంకకు ఐరన్ మెష్ ఏర్పాటుచేయించామన్నారు. 40,41,42,46 డివిజన్లలో పలు కాలనీ ప్రజలు ఎన్నేళ్లు గా ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం లభించనుందని ఆయన స్పష్టం చేశారు. మురికి వా డల్లో తాగునీటి సమస్యను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ గంపన్న, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆదినారాయణ, కార్పొరేటర్లు విజయశ్రీ, సరళ, బంగారక్క, కో ఆప్షన్ సభ్యుడు చంద్రశేఖరయ్య పాల్గొన్నారు.




భూమి పూజ తర్వాత మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, పూజలు చేస్తున్న కార్పొరేటర్లు విజయశ్రీ, సరళ

గోపాల మిత్రల వినూత్న నిరసన

అనంతపురం కలెక్టరేట్ : తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ... గోపాల మిత్రలు వినూత్న నిరసన తెలిపారు. పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట గోపాల మిత్రలు చేపట్టిన ధర్నా కార్యక్రమం బుధవారం 12వ రోజు కొనసాగింది. ఇందులో భాగంగా పశుసంవర్ధక శాఖ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు మూకటి చేతపట్టుకొని భిక్షాటన చేస్తూ గోపాల మిత్రలు నిరసన తెలిపారు. తమను గత ఏడాది నిర్దాక్షిణ్యంగా తొలగించడం వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ప్రజాప్రతినిధులు తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జేడీకి ఆదేశాలు జారీ చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఆ మేరకు సంబంధిత అధికారులు గత ఏడాది తొలగించిన 67 మందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. తమ కుటుంబాలురోడ్డున పడేందుకు కారణమైన సంబంధిత అధికారి, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన గోపాల మిత్ర నరసింహులుకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకునే వరకూ నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.



భిక్షాటన చేస్తున్న గోపాలమిత్రలు

'బలహీన వర్గాల అభ్యున్నతికి పరిటాల కృషి'




ఎస్కేయూలో నివాళులర్పిస్తున్న ఆచార్యులు, విద్యార్థులు, ధర్మవరంలో కేక్‌కట్ చేసి వేడుకలు నిర్వహిస్తున్న పరిటాల యూత్

ఎస్కేయూ: పేదల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన పోరాట వీరుడు పరిటాల రవీంద్ర అని ఎస్కేయూ పరీక్షల విభాగం డైరెక్టర్ ఆచార్య శ్రీరాములు పేర్కొన్నారు. ఎస్కేయూ ముఖద్వారం వద్ద బుధవారం పరిటాల జయంతి వేడుకలను నిర్వహించారు. పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆచార్యులు శ్రీరాములు మాట్లాడుతూ..... జిల్లాలో పేదల పక్షపాతిగా, వారి అభివృద్ధి కోసం పరితపించిన వ్యక్తి పరిటాలరవీంద్ర అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సీఎన్ కృష్ణానాయక్, వార్డెన్ ఆచార్య ఉస్సేన్‌రెడ్డి, ఆచార్య వెంకటప్ప, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వెంకీ, సురేష్, రమేష్, రాజేంద్ర, నాన్ టీచింగ్ సిబ్బంది తిమ్మప్ప, ఉమాపతి, దివాకర్, సుధాకర్‌నాయుడు, రమేష్, చంద్రశేఖర్‌నాయుడు పాల్గొన్నారు.

చిన్నూరు బత్తలపల్లి పరిటాల యూత్ ఆధ్వర్యంలో..

అనంతపురం సప్తగిరిసర్కిల్: మాజీమంత్రి పరిటాల రవీంద్రజయంతిని పురస్కరించుకుని చిన్నూరు బత్తలపల్లి పరిటాల యూత్ ఆధ్వర్యంలో ధర్మవరంలో కేక్ కట్‌చేసి కోలాహలంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం ధర్మవరం ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి పరిటాల రవీంద్ర అమర్‌రహే అనే నినదించారు. పరిటాల యూత్ నాయకులు మధుసూధన్‌నాయుడు, ఆల్లూరి చౌదరి, మల్లి చంద్రశేఖర్, జనార్ధన్, ఆర్‌వీసీ రమేష్‌లు మాట్లాడుతూ దివంగత రవీంద్ర రాయలసీమకు అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ధర్మవరం పరిటాల అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

ఎస్కేయూ: ఇంజనీరింగ్ విద్యార్థులకు కేటాయించిన తుంగభద్ర హాస్టల్‌లోని మొదటి ఫ్లోర్‌ను ప్రారంభించి విద్యార్థుల వసతి సౌకర్యాలను మెరుగుపరచాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్)ఆధ్వర్యంలో రెక్టార్‌ను, ప్రిన్సిపాల్‌ను కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ నీటి, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు 1300 మంది ఉన్నా.. వారికి సరైన వసతి లేదని, ఒక్కొక్క గదికి 10 మంది విద్యార్థులతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జాన్సన్‌బాబు, ఎస్కేయూ అధ్యక్షుడు వీరుయాదవ్, శ్రీధర్, సుబ్బరాయుడు, శివ పాల్గొన్నారు.

3న జేఎన్‌టీయూ సిమెన్స్ ఎక్స్‌లెన్స్ సెంటర్‌పై సమీక్ష

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ సిమెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను పరిశీలించడానికి సెప్టెంబర్ 3న రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ గంటా సుబ్బారావు, డైరెక్టర్ లక్ష్మీనారాయణ జేఎన్‌టీయూకు రానున్నట్లు వర్సిటీ వర్గాల ద్వారా తెలిసింది. ల్యాబ్‌లను పరిశీలించి, జేఎన్‌టీయూ సాక్షిలో కడప, కర్నూలు అనంతపురం అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించనున్నారు. అనుబంధ కళాశాల ప్రిన్సిపాళ్లకు శిక్షణ ఇవ్వనున్నారు. సమావేశంలో వీసీ ఆచార్య రాజగోపాల్, రిజిస్ట్రార్ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ ప్రహ్లాదరావు, ఆచార్య దుర్గాప్రసాద్ పాల్గొంటారు.

ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయండి

అనంతపురం సప్తగిరిసర్కిల్: సమైక్యాంధ్ర ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు పాల్గొన్న సమ్మెకాలాన్ని ప్రత్యేక సెలవులుగా ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ మేరకు ఆర్టీసీ ఎండీకి ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలను అమలు చేయాలని నేషనల్ మజ్దూర్ యునియన్ రాష్ట్రనాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు బుధవారం యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావులు ఎండీని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమైక్యాంధ్ర సమ్మెకాలం 60 రోజులను ప్రత్యేక సెలవులుగా ఇవ్వడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారన్నారు. ఇదే క్రమంలో ఈ నెల 18న ప్రభుత్వం ఆర్టీసీకి లేఖ రాసిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు అమలు చేయాలని కోరారు.

జిల్లా జూడో జట్టు ఎంపిక

అనంతపురం స్పోర్ట్స్: విజయవాడలో వచ్చే నెల 1 నుంచి 3వ తేదీ వరకూ జరుగు రాష్ట్రస్థాయి జూడో పోటీల్లో పాల్గొనే జూనియర్ జట్టును ఎంపికచేసినట్లు ఏపీ జూడో సంఘం కార్యదర్శి కేవన్‌బాబు తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్, సెంటర్ మేనేజర్ సురేంద్రబాబు, జిల్లా యోగా సంఘం కార్యదర్శి శ్రీనివాస్ హాజరయ్యారు. కోచ్ మురళీకాంత్‌ను నియమించారు.

జట్టు వివరాలు :

బాలికలు : నేషాజాస్మిన్, మహాలక్ష్మి, నమత్ర, ఇందు, వి షెహ్నశ్రీ, వర్షిణి, జ్యోతి, గంగోత్రి, శ్రీలక్ష్మి, కీర్తన, ఖాసింబీ, గాయత్రి

బాలురు : మధుమోహన్, పుల్లారెడ్డి, లోకేష్, సాగర్, సుమన్, మౌర్య, నందకుమార్, ఉజ్వల్, సంతోష్, దేవేంద్ర, టి. మధుమోహన్, ప్రహ్లాదరెడ్డి

విజేతగా తిరిగి రండి..

అనంతపురం స్పోర్ట్స్: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నీలో జిల్లా జట్టు విజేతగా తిరిగి రావాలని ఆర్డీటీ స్పోర్ట్స్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్ తెలిపారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకూ జరుగు అండర్-14 రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నీలో పాల్గొనే జిల్లా బాలురు, బాలికల జట్లకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏపీ సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి వెంకటేశులు, జిల్లా సంఘం అధ్యక్షులు నాగరాజు, కోచ్‌లు జగదీష్, ఓబులేసు పాల్గొన్నారు.

124 జీఓ ప్రకారం సిబ్బందిని నియమించాలి

అనంతపురం వైద్యం : ప్రభుత్వాస్పత్రుల్లో 124 జీఓ ప్రకారం నాల్గోతరగతి ఉద్యోగులతో పాటు తగిన సిబ్బందిని నియమించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు నాయకులు సూపరింటెండెంట్ జగన్నాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రిలో 124 జీఓ కన్నా సిబ్బంది తక్కువగా ఉండటంతో ఉన్న ఉద్యోగులపై పనిభారం అధికంగా ఉందన్నారు. దీంతో పాటు చాతీ విభాగంలో సెంట్రల్ ఆక్సిజన్ సదుపాయం కల్పించాలని, సిబ్బందికి రాయితీతో కూడిన క్యాంటీన్ సదుపాయం ఆస్పత్రిలో నెలకొల్పాలని కోరారు. కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆలస్యం తగదు'

అనంతపురం టౌన్ : మహిళల రక్షణకోసం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు అమలుకు ఆలస్యం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ అన్నారు. బుధవారం ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మిదేవి, సావిత్రి ఆధ్వర్యంలో స్థానిక గణేనాయక్‌భవన్‌లో యువతులకు రాజకీయ శిక్షణాతరగతులను ప్రారంభించారు. కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులో ఆలస్యం ఎందుకు వహిస్తున్నారో అధికారులు, పాలకులు ఎవరికివారు ప్రశ్నించుకోవాలన్నారు. మహిళలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదనడానికి ఈ బిల్లు అమలు చేయకపోవడమే ఉదాహరణ అన్నారు. తొలిరోజు తరగతుల్లో ఐద్వా నగర అధ్యక్షురాలు యమున జాతీయోద్యమంలో మహిళల పాత్ర అనే అంశంపై బోధించారు. అ నంతరం డాక్టర్ ప్రగతి మాట్లాడుతూ... మహిళాలోకంపై టీవీ సీ రియల్స్, సినిమాల ప్రభావం అనే అంశంపై బోధించారు.

అలరించిన అరంగేట్రం

అనంతపురం టౌన్ : అదివో... అల్లదివో.. అంటూ చిన్నారులు చేసిన నాట్యప్రదర్శన వీక్షకులను విశేషంగా అలరించింది. బుధవారం సాయంత్రం నగర శివారు శారదానగర్‌లోని శృంగేరి శారదా శంకర మఠంలో గురుకృప సంగీత నృత్యకళానిలయం నాట్యాచార్యులు పట్నం శివప్రసాద్ శిష్యబృందంచే అరంగేట్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృతిక, లాలిత్య, స్నేహితలు నాట్యప్రదర్శనతో అలరించారు. ప్రదర్శనలో గాత్రం రాజశేఖర్, వయోలిన్ నందకుమార్, మృదంగం సుధాకర్, నృత్యదర్శకత్వం పట్నం శివప్రసాద్‌లు అందించారు.

అటవీశాఖ అధికారులకు జింకపిల్ల అప్పగింత

ఆంధ్రజ్యోతి, అనంతపురం : రూరల్ మండలం ఆలమూరు గ్రామానికి చెందిన చెండ్రాయుడు గ్రామ సమీపంలో నడుచుకుంటూ వెళ్తుండగా జింక పిల్లను కుక్కలు వెంబడించడం గమనించారు. దీంతో ఆ కుక్కలు చంపుతాయని భావించి, వాటి నుంచి జింక పిల్లను రక్షించాడు. ఆ జింక పిల్లను అనంతపురం రూరల్ పోలీసులకు అప్పగించాడు. ఈ నేపథ్యంలో సదరు సీఐ కృష్ణమోహన్ అటవీ శాఖ అధికారులకు ఆ జింక పిల్లను అప్పగించారు.

ఎంఎల్ఎస్ పాయింట్‌లో విజిలెన్స్ తనిఖీలు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగర శివారులోని మార్కెట్ యార్డులో ఉన్న అనంతపురం అర్బన్, రూరల్ మండల పరిధిలోని ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ గోదాములను విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ ఎస్పీ అనిల్‌బాబు ఆదేశాల మేరకు ఆ శాఖాధికారులు రెడ్డెప్ప, ఉమాపతిలు బుధవారం ఎంఎల్ఎస్ పాయింట్ గోదాములోని బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు.

చిన్నారి, అనాథవృద్ధుడి మృతదేహాలకు అంత్యక్రియలు

అనంతపురం కలెక్టరేట్ : సంజీవిని హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో చిన్నారి, అనాథ వృద్ధుడి మృతదేహాలకు బుధవారం అంత్యక్రియలు చేశారు. నగరంలోని ఐఎంఏ హాల్ సమీపంలో ప్లాట్‌ఫాంపై గుర్తు తెలియని ఓ వృద్ధుడు అనారోగ్య కారణాలతో బుధవారం మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు సంజీవిని సంస్థ వ్యవస్థాపకులు రమణారెడ్డి కమిటీ సభ్యులతో కలిసి అంత్యక్రియల నిర్వహించారు. అదే విధంగా తాడిపత్రికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దంపతులకు అనంతపురం నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చిన్నారి జన్మించాడు. పూర్తిగా నెలలు నిండని చిన్నారి పుట్టడంతో అనారోగ్యంతో మరణించాడు. రెండు మృతదేహాలను స్థానిక గుత్తిరోడ్డులోని హరిశ్చంద్ర స్మశానంలో అంత్యక్రియలు నిర్వహించారు.

'విపత్తుల సమయంలో యువత సేవలందించాలి'


కార్యక్రమంలో మాట్లాడుతున్న యువజన సంక్షేమశాఖ అధికారి వెంకటేశం

అనంతపురం వైద్యం : విపత్తులు తలెత్తినప్పుడు బాధితులకు సేవలందించడంలో యువత బాధ్యతగా భావించాలని జిల్లా యువజన సంక్షేమశాఖాధికారి వెంకటేశం పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం యువజన సంక్షేమశాఖ సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ, విపత్తు స్పందన సర్వీస్‌ల శాఖ సంయుక్తంగా స్థానిక ఆర్ట్స్‌కళాశాలలో విపత్తుల నిర్వాహణ - ప్రథమ చికిత్సపై విద్యార్థులకు శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా యువజన సంక్షేమశాఖాధికారి వెంకటేశం, జిల్లా ఫైర్ ఆఫీసర్ సత్యానారయణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ రామక్రిష్ణ హాజరయ్యారు. విపత్తులు తలెత్తినపుడు.. సాటి పౌరులుగా విద్యార్థులు, యువత బాధితులకు చేయాల్సిన ప్రథమ చికిత్స.. గతంలో జరిగిన విపత్తులు.. విపత్తు నిర్మూలించడం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ రీజనల్ కో ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, రియాజుద్దీన్, డాక్టర్ నరసింహులు, మనోరంజన్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్రీరాములు, యువజన సంక్షేమ ప్రతినిధి భవాణి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీరామ్, సలీంబాషా, శ్రీధర్, రెడ్‌క్రాస్ పీల్డ్ ఆపీసర్ రమేష్, వలంటీర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్, షటిల్ పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థుల సత్తా


క్రీడాకారులను అభినందిస్తున్న ఏజీఎం తదితరులు

అనంతపురం అర్బన్: నగరంలోని కోర్టు నందుగల శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు మరోసారి క్రీడా పోటీల్లో సత్తా చూపించారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్, షటిల్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. బాస్కెట్‌బాల్ పోటీలలో హర్ష, కైఫ్, జీవన్, ఆకాస్, కృష్ణకార్తీక్, నితిన్‌లు రన్నర్స్‌గా నిలిచారు. షటిల్ పోటీల్లో హేమశివాని, సాయివైష్ణవి, మోహన్‌సాయి, సాయిప్రసాద్, ఫాతిమా, సాయిశ్రీధన్య ప్రతిభ చూపి రన్నర్స్‌గా నిలిచారు. క్రీడారంగంలో రాణించి పాఠశాల ప్రతిష్టలు పెంచిన ఆ విద్యార్థులను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రిన్సిపాల్ రాజశేఖర్‌నాయుడు, డీన్ సతీష్, ఏఓ గోపాల్ బుధవారం అభినందించారు.

ప్రీ రిపబ్లిక్ పేరెడ్ క్యాంప్‌నకు ఎంపిక

అనంతపురం వైద్యం : వైద్యకళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్‌కు 2కే14 బ్యాచ్‌కు చెందిన వైద్యవిద్యార్థి సీకే చైతన్య, నర్సింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి దివ్యభారతి అక్టోబర్ 1న హైదరాబాద్‌లో జరిగే వెస్ట్‌జోన్ ప్రీ రిపబ్లిక్ పేరెడ్ క్యాంప్‌నకు ఎంపిక కావడం అభినందనీయమని ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరావు పేర్కొన్నారు. ఈమేరకు ఎంపికైన విద్యార్థులకు స్థానిక మెడికల్ కళాశాలలోని ఆయన చాంబర్‌లో పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ యూనివర్సిటీ తరుపున వైద్యకళాశాల, నర్సింగ్‌కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈనెల 29న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన ప్రీ రిపబ్లిక్ డూ యూనివర్సిటీ స్థాయిలో జరిగిన పోటీలలో అనంతకు చెందిన బాలుర విభాగంలో సీకే చైతన్య, బాలికలవిభాగంలో దివ్యభారతిలు ఎంపికకావడంతో ఆ ఇద్దరూ విద్యార్థులకు ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి టీ రవిరాజు, రిజిస్ట్రార్ సంబంగి అప్పలనాయుడు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ కరుణామూర్తి ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారన్నారు. అక్కడ జరిగే పోటీలలో రాణించి డిల్లీలో జరిగే రిపబ్లిక్ డే పేరేడ్‌కు అర్హత పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉషదేవి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు శ్రీకృష్ణశశి, ఆదిరెడ్డి పరదేశినాయుడు, అనంతమ్మ, అనురాధలు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ షాంషాద్‌బేగం తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు అన్నదానం

అనంతపురం ప్రెస్‌క్లబ్: బుద్ధిమాంధ్య వికలాంగులు మూగ, చెవిటి విద్యార్థులకు బుధవారం జాతీయ మానవహక్కుల కౌన్సిల్ ఆధ్వర్యంలో శాంతినగర్‌లో గల స్పందనా మానసిక పాఠశాలలో 30 మంది విద్యార్థులకు అన్నదానం, నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ మానవహక్కుల కౌన్సిల్ జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ కౌన్సిల్ ఆధ్వర్యంలో అనాథలు మూగ, చెవిటి, బుద్ధిమాంధ్య పిల్లలకు తమవంతు సహాయసహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు నజీర్ అహమ్మద్, యూనస్, విజయ్‌సాయి, లక్ష్మిప్రసన్న, రామాంజనేయులు, నబీల, భీమలింగ, పద్మశాంతి, నాగరాజు, వినీత, రాజేశ్వరీ పాల్గొన్నారు.

పరస్పరం పోలీసులకు ఫిర్యాదు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగరంలోని అరవింద్‌నగర్‌లో శివారెడ్డి, రాజేష్ వర్గాలు వినాయకచవితి నిమజ్జనం సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి పరస్పరం దాడి చేసుకున్నారు. ఆ మేరకు రెండు వర్గాలు టూ టౌన్‌పోలీసులకు పరస్పరం ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సింధూకు రాయల్ మురళి అభినందన


పీవీ సింధును కలిసిన రాయల్ మురళి

ఆంధ్రజ్యోతి, అనంతపురం : ప్రపంచ బ్యాడ్మింటన్ పోటీల్లో రజత పతకం సాధించిన పీవీ సింధును, ఆమె కోచ్ పుల్లెల గోపీచంద్‌ను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీ అభినందించారు. బుధవారం రాష్ట్ర రాజధాని అమరావతి సచివాలయంలో వారిద్దరినీ ఆయన కలిశారు. దేశానికి రజత పతకం సాధించినందుకు పీవీ సింధుకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే క్రమంలో ఆమెను ఆ స్థాయిలో తీర్చిదిద్దిన గోపీచంద్‌కు ఆయన అభినందనలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి

ధర్మవరం

4

గురువారం 31, ఆగస్టు 2017

● ధర్మవరం ● బత్తలపల్లి ● ముదిగుబ్బ ● తాడిమర్రి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట

నేడు రైతుసంఘం ధర్నా

ధర్మవరంరూరల్: రైతు సమస్యలపై నేడు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు మండల వ్యాప్తంగా ఉన్న రైతులు తరలిరావాలని రైతుసంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న పిలుపునిచ్చారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా తదితర సమస్యలపై ధర్నా చేపట్ట నున్నట్లు తెలిపారు. అనంతరం రేగాటిపల్లి, ముచ్చురామి, కామిరెడ్డిపల్లి, కుణుతూరు, చిగిచెర్ల, గరుడంపల్లి, చింతలప ల్లి, వసంతపురం, తదితర గ్రామాలలో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకొని ధర్నాకు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రాయుడు, మారుతి, సీఐటీయూ నాయకులు ఎల్.ఆదినారాయణ పాల్గొన్నారు.

బై.. బై.. గణేశా!

ధర్మవరంఅర్బన్: గణేశ్ నిమజ్జనాన్ని యువకులు, పెద్దలు బుధవారం కూడా పట్టణంలో కోలాహలంగా నిర్వహించారు. పట్టణంలో పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వినాయకవిగ్రహాలకు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టర్లపై ఉంచి నిమజ్జనానికి తీసుకెళ్లారు. యువకులు, పెద్దలు, పిల్లలు ఊరేగింపులో రంగులు చల్లుకుంటూ నృత్యాలు, చెక్కభజనలు కోలాటాలు చేస్తూ డప్పువాయిద్యాల మధ్య నిమజ్జనంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అదే విధంగా వాల్మీకి యువత ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట వేయగా రూ. 6700 బోయరాజ, పోతుకుంట సాయిలు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. ఈ నిమజ్జనంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో సీఐ హరినాథ్, ఎస్ఐలు జయా నాయక్, సురేశ్‌లు గట్టి బందోబస్తు నిర్వహించారు. ప్యాదిండి వద్ద ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు.





ఊరేగింపులో యువకుల కోలాహలం - చెరువులో వినాయకుడ్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

గుండెపోటుతో రైతు మృతి

ధర్మవరంరూరల్: మండలంలోని కామిరెడ్డిపల్లికి చెందిన కె.భాస్కర్‌రెడ్డి(40) అనే రైతు బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్టు బందువులు తెలిపారు. ఛాతిలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలిపోయాడన్నారు. ఆసుపత్రికి తరలించేలోపు రైతు మృతి చెందినట్లు వారు తెలిపారు. అప్పులభాదతో కొద్ది రోజులుగా మథనపడే వారని తెలిసింది. ఈయనకు భార్య సరస్వతి, ఒక కొడుకు కుమార్తె ఉన్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

యాదవవీధిలో మంగళవారం రాత్రి కురుకుల లక్ష్మీ(24) ఉరివేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన విధితమే. ఈమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స బుధవారం మృతి చెందినట్టు బంధువులు తెలిపారు. ఈమెకు భర్త మారుతితోపాటు ఇద్దరు కుమారులున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ముదిగుబ్బ: మండలంలోని మర్తాడు పంచాయతీ బండ్లపల్లి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నారాయణ అనే యువకుడు గాయపడ్డాడు. బూదనాంపల్లి నుంచి ముదిగుబ్బకు వస్తున్న ఆటోలో నారాయణ డ్రైవర్ పక్కన కూర్చొని ప్రయాణిస్తున్నాడు. బండ్లపల్లి వద్దకు రాగానే ఈదులపల్లి నుంచి వస్తున్న ఆటోను ఢీకొంది. దీంతో నారాయణ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాద విషయం తెలుసుకున్న ఏఎస్ఐ బాస్కర్ రాజు తన సిబ్బందితో వెళ్లి బాధితుడను బత్తలప ల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్నారు.

నిత్యావసరాలను సక్రమంగా పంపిణీ చేయండి : తహసీల్దార్

ముదిగుబ్బ: చౌకధాన్యపు డిపోలలో నిత్యావసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దార్ మాధవరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ సెప్టెంబర్ కోటాలో బియ్యంతో పాటు గోధుమపిండి పంపిణీ చేయాలన్నారు. 1వ తేదీ ఉదయం 6 గంటల నుంచే పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదైనా సమస్య ఉంటే డీలర్లు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రైతులు, చేనేతలను ప్రభుత్వం ఆదుకోవాలి

ముదిగుబ్బ: రైతులను, చేనేతలను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ కరువురైతును ఆదుకోవడానికి ప్రభుత్వం సక్రమమైన చర్యలు చేపట్టలేదన్నారు. రుణమాఫీని విడతలుగా కాకుండా ఒకేసారి అమలు చేయాలన్నారు. లేకపోతే రైతులు మరింత అప్పుల ఊబిలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. మిస్‌మ్యాచింగ్‌తో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం తహసీల్దార్ మాధవరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆటో పెద్దన్న, రామకృష్ణారెడ్డి, రైతు సంఘం నాయకులు గణపర్తి వెంకటనారాయణ, చలపతి, వీఆర్ఏ ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: వరుసకరువుతో అల్లాడుతున్న అనంత జిల్లాలో స్వచ్ఛంద కరువు సహాయక చర్యలు చేపట్టాలని సీపీఎం నాయకులు కేవీ.రమణ, హైదర్‌వలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరుస కరువుతో జిల్లా రైతాంగం అతలాకుతలం అవుతోందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తీ చేయాలని, తుంగభద్ర ఆధునీకరణ పనులు వేగవంతం చేయాలని, పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు రుణాలన్నీ మాఫీ చేసి ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీలో అక్రమాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సుధాకర్, షరీఫ్, కార్తీక్, రమణ, ప్రసాద్, నాగేంద్ర పాల్గొన్నారు.



వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

పనికిరాని వస్తువులతో కాకతీయ విద్యార్థుల ప్రతిభ


ధర్మవరంఅర్బన్: స్థానిక కాకతీయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు నిరుపయోగంగా ఉన్న వస్తువులను ఉపయోగకరంగా తయారుచేసి సృజనాత్మకతను వెలికితీశారని పాఠశాల ఫౌండర్ శెట్టిపి రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న వస్తువులతో ఉపయోగకరమైన వస్తువులుగా తయారుచేసి వాటిని ప్రదర్శనగా ఉంచారు.వీటిని పలువురు తల్లిదండ్రులు తిలకించారు. ప్రధానంగా సోలార్ ఫ్యాన్, సెల్‌ఫోన్ స్టాండ్, పెన్‌స్టాండ్, మొక్కలను పెంచడానికి హండీ,కొవ్వత్తులు ఉంచడానికిప్రత్యేకరమైన స్టాండ్ తదితర వస్తువులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులను పాఠశాల ఫౌండర్‌తోపాటు కరస్పాండెంట్ నిర్మలాజయచంద్రారెడ్డి, డైరెక్టర్లు సూర్య ప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.



వస్తువులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నంద్యాల విజయంపై ఎమ్మెల్యేకు తెలుగు యువత అభినందనలు

ధర్మవరంరూరల్: మండలంలోని చిగిచెర్ల గ్రామానికి చెందిన తెలుగు యువత జిల్లా కార్యదర్శి అరవిందరెడ్డి బుధవారం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి విజయం కోసం గోస్పాడు మండలానికి ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఇన్‌చార్జ్ గా కేటాయించిన సంగతి తెలిసిందే. అక్కడ టీడీపీకి మెజారిటీ రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యేను పలువురు అభినందించారు. ఇదే స్ఫూర్తితో ధర్మవరంలో మళ్లీ గోనుగుంట్లనే ఎన్నుకుంటామన్నారు. సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చిగిచెర్ల అరవిందరెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు ఎమ్మెల్యేను కలసి అభినందనలు తెలిపారు.



వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, నాయకులు

మున్సిపాలిటీ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి : సీఐటీయూ

ధర్మవరంఅర్బన్: మున్సిపాలిటీలో పనిచేస్తూ మృతి చెందిన రమేష్, వెంకటేష్ కుటుంబంలోని కుమారులకు వారి స్థానంలో కార్మికులుగా తీసుకుని వారిని ఆదుకోవాలని సీఐటీయూ నాయకులు మున్సిపల్ అధికారి రంగస్వామికి బుధవారం వినతి పత్రం అందించారు. రెండు నెలల క్రితం రమేష్, రెండు రోజుల క్రితం వెంకటేష్ అనే పారిశుద్ధ్య కార్మికుడు గుండెపోటుతో మృతిచెందారు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు ఎటువంటి ఆసరా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు అధికారికి వివరించారు. కావున మృతుల కుటుంబంలోని పిల్లలను కార్మికులుగా తీసుకోవాలని వారు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కార్మిక సంఘం నాయకులు పుల్లన్న, వెంకటేష్, లక్ష్మీఓబులేశు, వెంకట్రాముడు, పెద్దన్న, నాగరాజు, సీఐటీయూ నాయకులు జేవీరమణ, హైదర్ వలీ, పోలా లక్ష్మీ నారాయణలు ఉన్నారు.

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గురువారం నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్నారు. పట్టణంలో జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం పార్టీ కార్యాలయం చేరుకుని ప్రజల వినతులు స్వీకరిస్తారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 30, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్ధార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** గౌతమ్‌నందా, **లక్ష్మీచక్రవర్తి:** గౌతమ్‌నందా, **వరలక్ష్మి:** వీఐపీ-2, **విజయలక్ష్మి:** నిన్నుకోరి, **రంగా సెంట్రల్:** నేనే రాజు నేనే మంత్రి, అర్జున్‌రెడ్డి, వివేకం, ఆనందోబ్రహ్మ

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30,
ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు,
ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, **ధర్మవరం-నెల్లూరు:** సాయంత్రం 6.15కు,
ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు,
ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

బకాయిలున్న కొళాయి కనెక్షన్ల తొలగింపు



బకాయి ఉన్న కొళాయి కనెక్షన్‌ను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ధర్మవరంఅర్బన్: పట్టణంలో బకాయిలు ఉన్న ఇంటి కొళాయి కనెక్షన్‌ను తొలగిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ గుర్రంరవి తెలిపారు. మున్సిపాలిటీలో రూ.6కోట్లదాకా కొళాయి పన్నులు బకాయి ఉన్నాయన్నారు. ఎక్కువ బకాయిలు ఉన్న వారి ఇంటి కొళాయి కనెక్షన్ను బుధవారం మున్సిపల్ సిబ్బంది తొలగించారు. బకాయిలున్నవారు వెంటనే మున్సిపల్ కార్యాలయంలో చెల్లించి, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఇకపై మున్సిపాలిటీలోనూ వివాహ ధ్రువీకరణ

ధర్మవరంఅర్బన్: 2002 వివాహ చట్టం ప్రకారం మున్సిపాలిటీలలో కూడా వివాహ ధ్రువీకరణ పత్రాలను ఇవ్వనుంది. ప్రధానంగా మ్యారేజ్ అయిన 30 రోజులలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్, మ్యారేజ్ రిజిస్ట్రేషన్ అధికారి గుర్రం రవి వివరాలను వెల్లడించారు. 60 రోజులు దాటితే అపరాద రుసుం చెల్లించాల్సి ఉంటుందన్నారు. మ్యారేజ్ అధికారిగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణశర్మలను నియమించారు. రిజిస్ట్రేషన్‌ను మున్సిపాలిటీ పురసేవలో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ సర్టిఫికెట్ పొందాలంటే పెళ్లిఫోటో, వయస్సు నిర్ధారణ ధ్రువీకరణ పత్రం, వధూవరులకు తరపున ఇద్దరు సాక్షిసంతకాలతోపాటు రేషన్, ఆధార్‌కార్డులు, ఓటరు నమోదు కార్డు, కల్యాణ మండపంలో వివాహం అయినట్టు ధ్రువీకరణ పత్రం జతపరచాలి. త్వరలో మున్సిపాలిటీ మ్యారేజ్ సర్టిఫికెట్‌లపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. దేవాలయాలు, కల్యాణమంటపాలు, మసీదులలో కూడా మ్యారేజ్ సర్టిఫికెట్‌కు సంబంధించి నోటీస్ బోర్డులు ఏర్పాటుచేయనున్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ 26.14 కోట్లు విడుదల

ధర్మవరంరూరల్: మండల వ్యాప్తంగా 2016-17 సంవత్సరపు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదలైనట్టు వ్యవసాయాధికారి శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలోని 14,254 మంది రైతులకు రూ.26.14 కోట్లు విడుదలైందని, ఇందులో 12,241 మంది ఖాతాల్లోకి ఇప్పటికే రూ.23.02 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు. 1700 మంది రైతులకు డబుల్ పట్టాదారు పాసు పుస్తకాలు ఉండటంతో అవి విచారణలో ఉన్నాయని, 350 మందికి 4వ బిల్లులో పెట్టడం జరుగుతోందన్నారు. ఇక రెండువారాల్లో ఈ రైతులకు కూడా వారివారి ఖాతాల్లో జమచేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు పై విషయాలు గమనించాలని వారు సూచించారు.


డంపింగ్ యార్డ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

'చెత్త సేకరణతో సంపద'పై శిక్షణ

ధర్మవరంరూరల్: మండల పరిధిలోని గొట్లూరు గ్రామంలో బుధవారం ధర్మవరం, బత్తలపల్లి, తాడిమర్రి, రాప్తాడు, రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు, పంచాయితీ కార్యదర్శులకు చెత్త సేకరణ-సంపద తయారీ అనే అశంపై బుధవారం అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించినట్టు రీసోర్స్ పర్సన్ సౌజన్యకుమారి, గొట్లూరు సర్పంచ్ శివయ్య, తెలిపారు. గ్రామంలో ఇంటింటా చెత్త సేకరణ విధానం, తెచ్చిన వాటిని డంపింగ్ యార్డ్‌లో వేయడం వల్ల అది ఎరువుగా మారి రైతులకు ఉపయోగ పడుతుందదని వివరించారు. అంతేకాకుండా పశుపక్షాదులు, అంతిమ సంస్కార వాటికలు, ఇంధన, భవన వ్యర్థాల నిలువ కేంద్రాన్ని చూపించారు. అవగాహన కార్యక్రమంపై సభ్యులంతా తమ సంతృప్తి వ్యక్తం చేస్తూ తమ పంచాయితీల్లో కూడా ఇటువంటి తయారీ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ త్రిలోక్‌నాథ్‌రెడ్డి, 5 మంది ఫీల్డ్ ఇన్స్‌పెక్టర్లు, స్థానిక హరితరాయబారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయవృత్తి గౌరవప్రదమైనది


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ముదిగుబ్బ ఎంఈఓ

ముదిగుబ్బ: సమాజంలో ఉపాధ్యాయవృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, పిల్లల్ని భావిపౌరులుగా తీర్చిదిద్దేది మనమేనని ఎంఈఓ సుధాకర్‌నాయక్ పేర్కొన్నారు. మండలంలోని గుంజేపల్లి ప్రాథమిక పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయులు ఓబిరెడ్డి, నారాయణస్వామిలను బుధవారం ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ బదిలీ ప్రతి ఉద్యోగికి సాధారణమని, ఎక్కడికి వెళ్లినా నిబద్ధతతో విధులు నిర్వహించి ఆ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, బాలచంద్ర, మహ్మద్‌రఫి, శ్రీనివాసచౌదరి, సీఆర్‌పీ బాబ్జాన్ పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని ముష్టూరు గ్రామ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు బదిలీ కావడంతో వారిని బుధవారం పాఠశాలలో సన్మానించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ చాముండేశ్వరి, సర్పంచ్ వీరప్ప హాజరయ్యారు. అనంతరం బదిలీ ఉపాధ్యాయులు నాగరాజు, నారాయణరెడ్డిలను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బేగ్‌రహీం, సునిత, విజయవాణి, సువార్తవాణి, పుష్పవేణి, ఫకృద్దిన్, మాధవీలత, అలివేలమ్మ, నాగలీల పాల్గొన్నారు.


బత్తలపల్లిలో ఉపాధ్యాయులకు సన్మానం

ప్లీజ్.. ఆర్టీసీ బస్సును ఆపరూ!

తాడిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ఆవేదన



రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లి బస్సు కోసం వేచి చూస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు

తాడిమర్రి: 'సార్.. ప్లీజ్ దయచేసి మా కళాశాల వద్ద బస్సును ఆపండి' అంటూ తాడిమర్రి జూనియర్ కళాశాల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాడిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న 200 మంది విద్యార్థులు కోరుతున్నారు. ఇన్నాళ్లూ తాడిమర్రిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జూనియర్ కళాశాలను నిర్వహిస్తుండేవారు. ఇటీవలే కొత్తగా నిర్మించిన భవనంలోకి కళాశాలను మార్చారు. తాడిమర్రి మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న జూనియర్ కళాశాలకు రోజూ విద్యార్థులు వెళ్లిరావడానికి ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా దాడితోట, కునుకుంట్ల, చిల్లకొండయ్య, పెద్దకోట్ల, యల్లనూరు మండలం మీర్జాంపల్లి విద్యార్థులు రోజూ తాడిమర్రిలో దిగి కళాశాల వరకు నడచివెళ్లే దుస్థితి నెలకొంది. ఈ విషయంపై ఇటీవల ధర్మవరం డిపో మేనేజర్‌ని కలిసి కళాశాల ప్రిన్సిపాల్ వినతిపత్రం సమర్పించడంతో ఈ డిపో బస్సులు మాత్రమే ఇక్కడ ఆగుతున్నాయి. ఈ దారి వెంట పులివెందుల డిపోకు చెందిన బస్సులు అధికంగా తిరుగుతుండటంతో వాటిలో విద్యార్థులు ప్రయాణిస్తున్నారు. అయితే ఆ డిపో బస్సులు మాత్రం ఇక్కడ ఆగడం లేదు. కాగా విద్యార్థులు రోజూ 4 కిలోమీటర్లు నడవాల్సి రావడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కళాశాల వద్ద పులివెందుల డిపో బస్సులు ఆగేలా చూడాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

పేదరిక నిర్మూలనే విన్సెంట్ ఫెర్రర్ లక్ష్యం

బత్తలపల్లి: కరువు జిల్లా అనంతలో ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ కల్పించి పేదరికం లేని జిల్లాగా మార్చాడమే ఫాదర్ ఫెర్రర్ ధ్యేయమని ఆర్డీటీ నిర్మాణాల డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని వెంకటగారిపల్లి గ్రామంలో ఆర్డీటీ ఆధ్వర్యంలో నిర్మించిన 21 గృహాలను బుధవారం స్పెయిన్ బృందంచే ప్రారంభించారు. స్పెయిన్‌బృందం సభ్యుల సహకారంతో నిర్మించిన ఈ గృహాలను వారి చేతనే ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కరువుజిల్లా అనంతలో చాలామంది పేదలకు సొంతిళ్లు లేని అవస్థలు చూసిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వారి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ మల్లికార్జునుడు, ఏటీఎల్ వేమయ్య, సీఓలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీటీ నిర్మాణాల డైరెక్టర్

పశువులకు ముందస్తుగా గాలికుంటు నివారణ టీకాలు

ముదిగుబ్బ: పశువులకు వ్యాధి సోకకుండా వ్యాధి నివారణ కోసం ముందుజాగ్రత్తగా గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్టు పశువైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ పేర్కొన్నారు. మండలంలోని జేకే పల్లి, కమ్మవారిపల్లి, నల్లచెర్లోపల్లి గ్రామాల్లో బుధవారం టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్, అలీఅక్బర్, చెన్నకృష్ణ, కిష్టప్ప పాల్గొన్నారు. మండలంలో మూడు బృందాలుగా వెళ్లి టీకాలు వేస్తున్నామని డాక్టర్ తెలిపారు. 31న ముదిగుబ్బ, ముక్తాపురం, ముక్తాపురంతండా, సెప్టెంబర్ 1న దొరిగల్లు, మర్తాడు, ఏబీ.పల్లితండా, 2న ఇందుకూరు, కొడవండ్లపల్లి, బీడుమర్రి, 4న గంగిరెడ్డిపల్లి, చిన్నకోట్ల, బూదనాంపల్లి, 5న మంగళమడక, నాగులగుబ్బల, సానెవారిపల్లి, 6న ఎన్ఎస్‌పీ.కొట్టాల, ఎం.కొట్టాల, మలకవేమల, 7న యరగుంటపల్లి, పొడరాళ్లపల్లి, మల్లేపల్లి, 8న ఒలిమిచెర్లోపల్లి, చిరగారిపల్లి, సీఎన్ పాలెం, 9న ఎస్.బండ్లపల్లి, దిగువపల్లి, పూజారితండా, 11న గూడన్నకొట్టాల, చెంచువారిపల్లి, చెంచువారిపల్లితండా, 12న యనములవారిపల్లి, గుట్టకిందపల్లి, ఆకుతోటపల్లి, 13న ఇరికిరెడ్డిపల్లి, దేవరగుడిపల్లి, చిన్నకోట్ల, 14న పైపేడు, రామస్వామితండా, 15న రామిరెడ్డిపల్లి, తప్పెటవారిపల్లి, 16న కొండగట్టుపల్లి, ఒడ్డుకిందతండా, నాగులపల్లి, 18న దామానుపల్లి, నక్కలపల్లి, 19న చిత్రవారిపల్లి, మొగలిచెట్లపల్లి, 20న బుడ్డంపల్లితండా, నల్లాయకుంటపల్లి, యాకర్లకుంటపల్లి, 21న వెంకన్నగారిపల్లి, బసిరెడ్డిపల్లి, ఈదులపల్లి, 22న జేకే.పల్లితండా, పెద్దన్నగారిపల్లి, 25న రామిరెడ్డిపల్లి, పి.కొట్టాల, 26న హుస్సేన్‌పురం, రంగాపురం గ్రామాల్లో టీకాలు వేస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఘనంగా పరిటాల రవి జయంతి

ధర్మవరంఅర్బన్: మాజీ మంత్రి దివంగత పరిటాల రవీంద్ర 60 జయంతి వేడుకలను పరిటాల అభిమానులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పీటీఆర్‌టీలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికిపూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్‌చేసి జయంతివేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల అభిమానులు చింతా మధుసూదన్, అల్లూరి చౌదరి, అల్లూరి మల్లికార్జున, కొమ్మినేని చంద్రశేఖర్, రావులచెరువు సురేశ్‌లు మాట్లాడుతూ పరిటాల రవి బడుగల అభ్యున్నతి ఎంతో కృషిచేశారన్నారు. ప్రజల పక్షాననిలబడి ప్రత్యర్థుల గుండెల్లో సింహస్వప్నంలా నిలిచిన వ్యక్తి పరిటాల అన్నారు.


కేక్ కట్ చేస్తున్న పరిటాల రవి అభిమానులు

ప్రత్యామ్నాయ విత్తనాలపై

అన్నదాతల అనాసక్తి

తాడిమర్రి: ప్రభుత్వం పూర్తి ఉచితంగా అందిస్తున్న ప్రత్యామ్నాయ పంటల విత్తనాలపై రైతులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే 11,835 హెక్టార్లలో వర్షాధారం కింద వేరుశనగ పంట సాగైంది. ఇక మిగిలిన వారికి ప్రత్యామ్నాయ విత్తనాలు పెసలు, అలసందలు, ఉలవలు వచ్చాయి. అయితే విత్తన పంపిణీని ప్రారంభించి నాలుగురోజులు పూర్తి అయినా ఇంత వరకు ఆరుగురు రైతులకు 120 కిలోల పెసలు, 50 కిలోల అలసందలు, 50 కిలోల ఉలవలు మాత్రమే తీసుకెళ్లారు. 100 శాతం సబ్సిడీ విత్తనాలు తీసుకున్న వారికి ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా వర్తించదని తెలియడంతో రైతన్నలు ఈ విత్తనాల కోసం ముందుకు రావడం లేదు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

ధర్మవరంఅర్బన్: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు ఆగస్టు 1వతేదీనుంచి మీజిల్స్-రుబెల్లా టీకా కార్యక్రమాన్ని నిర్వహించి లక్ష్యాన్ని సాదించాలని ఆదేశాలు జారీచేసిందని, అయితే ఆ లక్ష్యాన్ని త్వరలో సాధిస్తామని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్ పేర్కొన్నారు. పట్టణంలో మొత్తం 35వేలమంది పిల్లలకు ఎంఆర్ టీకాలు వేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 32వేల మంది పిల్లలకు వేశామన్నారు.ఇక రెండు రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈయన వెంట డాక్టర్ ఉమామహేశ్వరి, ప్రతిభా దీప్తి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మిలియన్‌మార్చ్‌కు తరలిరండి

ముదిగుబ్బ: కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీం ఉద్యోగుల సమస్యల సాధన కోసం సెప్టెంబర్ 1న అమరావతిలో నిర్వహించే మిలియన్‌మార్చ్‌కు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఎస్ ఉద్యోగసంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ముదిగ్గుబలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం గౌరవాధ్యక్షుడు జాక్టో పోతలయ్య, అధ్యక్షుడు మహ్మద్ రఫి, కార్యదర్శి శ్రీనివాసచౌదరి, కోశాధికారి నాగేంద్రగౌడ్‌లు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం రాజీలేని పోరాటం చేయాలని, అందుకోసమే అమరావతిలో భారీగా మిలియన్‌మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫకృద్దిన్, మిమిక్రీ ఆది, నారాయణ, రాజు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

ధర్మవరంఅర్బన్: ధర్మవరం పట్టణంలోని పార్థసారధి నగర్‌కు చెందినహితీష్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం మండల పరిధిలో గొట్లూరు అనాధాశ్రమంలో తల్లిదండ్రులు మురళీక్రిష్ణ, భార్గవి దంపతులు వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సుధా పాల్గొన్నారు. దాతలకు ఆశ్రమ నిర్వాహకులు ఎల్‌పీ చంద్ర, నాగ ప్రదీప్ రాయల్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణాన్ని

వేగవంతం చేయండి : ఎంపీడీఓ

తాడిమర్రి: మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ గంగావతి కోరారు. మండలానికి 4,160 నిర్మాణాలు మంజూరు కాగా, ఇప్పటి వరకు 700 మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. అవి కూడా నార్శింపల్లి, రామాపురం, నిడిగల్లు గ్రామాల్లో మాత్రమే పూర్తిస్థాయిలో నిర్మించుకున్నారని తెలిపారు. మిగిలిన వాటిని 15 రోజుల్లోపు నిర్మించుకోవాలని తెలిపారు.

డీజిల్ షెడ్ వార్షికోత్సవం

గుంతకల్లు: పట్టణంలోని రైల్వే డీజిల్ షెడ్ వార్షికోత్సవాన్ని బుధవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఆర్‌ఎం విజయ్ ప్రతాప్ సింగ్, ఏడీఆర్‌ఎం సుబ్బరాయుడు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గుంతకల్లు డీజిల్ షెడ్ కార్మికులు రైలింజన్లను సమర్థవంతంగా నిర్వహిస్తూ జోనల్ స్థాయిలో మంచి పేరును సాధించారని తెలిపారు. సీనియర్ డీఎంఈలు ఎన్‌ఆర్‌కే రాజు, సిద్ధేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌ఎంకు వినతి: డీజల్ షెడ్లలో 17 పోస్టుల రద్దు నిర్ణయాన్ని రైల్వే బోర్డు ఉపసంహరించుకునేలా చర్యలు చేపట్టాలంటూ కార్మికులు, ఉద్యోగులు డీఆర్‌ఎంకు విన్నవించారు. డీజల్‌షెడ్ ఆవిర్భావ దినోత్సవానికి హాజరైన డీఆర్‌ఎం విజయ్ ప్రతాప్ సింగ్‌కు మజ్దూర్ యూనియన్ ఏ డీఎస్ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని సమర్పించారు.

రైతు సంక్షేమానికి కృషి : మంత్రి కాలవ


ప్రమాణస్వీకారం చేస్తున్న మార్కెట్‌యార్డు పాలకవర్గం


సభలో మాట్లాడుతున్న కాలవ


ఆర్‌అండ్ గెస్ట్ హౌస్‌లో సమావేశమైన మంత్రి కాలవ, ఎంపీ జేసీ, ఎమ్మెల్యే జితేంద్రగౌడ్, టీడీపీ నాయకుడు వెంకటశివుడ్ యాదవ్

గుత్తి: రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో బుధవారం జరిగిన పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా మంత్రి, ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌కు నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటర్లు దిమ్మతిరిగేలా బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఓర్పుగా, నేర్పుగా నడుచుకుంటూ తిరుగులేని రాజకీయ శక్తిగా టీడీపీని తయారు చేస్తున్నారన్నారు. 2019 మళ్లీ టీడీపీ అధికారంలోకి వస్తుందన్న ధీమాను వ్యక్తం చేశారు. గుత్తి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి మాట్లాడుతూ మార్కెట్‌యార్డులు అభివృద్ధి చెందాల్సిన అవసరముందన్నారు. రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఇందు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాటుపడుతున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే మరో సారి చంద్రబాబు అధికారంలోకి రావాల్సిన అవసరముందన్నారు. అనంతరం మార్కెట్‌యార్డు చైర్మన్‌గా కే ప్రభాకర్‌ను, వైస్‌చైర్మన్‌గా వెంకటనారాయణ, మార్కెట్ యార్డు కార్యదర్శి వెంకటేశ్ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేయించారు. మరో 13 మంది డైరెక్టర్ల ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకుడు వెంకటశివుడు యాదవ్, గుంతకల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ, వైస్ చైర్మన్ శ్రీనాథ్‌గౌడ్, పామిడి మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా, జడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ ఆర్‌బీ పురుషోత్తం, అనంతపురం మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఆలం నర్సానాయుడు, గుత్తి, గుంతకల్లు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు బండారు ఆనంద్, శ్రీనివాసయాదవ్, రాష్ట్రఎస్సీ సెల్ కార్యదర్శి దిల్‌కా శీన, జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి శ్రీకాంత్ చౌదరి, గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగారెడ్డి, మండల కన్వీనర్ బర్దీవలితో పాటు పలువురు టీడీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'టీడీపీలోనే కార్యకర్తలకు గుర్తింపు'

పామిడి: తెలుగుదేశంపార్టీలోనే కార్యకర్తలకు సరైన గుర్తింపు లభిస్తుందని గుత్తి మార్కెట్‌యార్డు చైర్మన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి గుత్తిలో చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి బయలుదేరారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ టీడీపీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దొరుకుతుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. 2019లో కూడా టీడీపీదే అధికారమన్నారు. అనంతరం బాణసంచా పేలుస్తూ, పూలవర్షం కురిపించుకుంటూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాలలో గుత్తికి తరలివెళ్లారు.

కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గౌస్‌పీరా, ఎంపీపీ గుర్రంసుమిత్రమ్మ, కౌన్సిలర్లు వైయూ రామాంజనేయులు, డీఆర్ శ్యామ్‌రావు, టీడీపీ జిల్లా కార్యదర్శి సంజీవకుమార్, మాజీ ఎంపీటీసీ బొల్లుశ్రీనివాసరెడ్డి, నల్లబోతులశ్రీనివాసులు, మండల అధ్యక్షుడు ముసలిరెడ్డి, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొమ్మామోహన్‌కృష్ణ, శ్రీరాములు, నాయకులు గుర్రంనారాయణస్వామి, హుసేన్‌పీరా, జాఫర్, రఫి, పత్రాశ్రీనివాసులు, సునీల్, దేవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పామిడిలో కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్తున్న మార్కెట్‌యార్డు చైర్మన్ ప్రభాకర్‌చౌదరి

త్వరలో అమృత్ పానీని ప్రారంభిస్తాం : ఆర్డీ

- మున్సిపల్ శాఖ రీజనల్ డైరెక్టర్ రవీంద్రబాబు

గుంతకల్లు: అమృత్ పానీ పథకంలోని నిబంధనల కారణంగా అమలులో జాప్యం జరుగుతోందని, వీలయినంత త్వరలో పథకాన్ని ఆరంభిస్తామని మున్సిపల్ శాఖ రీజనల్ డైరెక్టర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం ఉదయం గుంతకల్లు పురపాలక సంఘానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. అమృత్ పానీ పథకం 2015-16, 2016-17 సంవత్సరాలకు సంబంధించిన కార్యాచరణ కాంట్రాక్టు అగ్రిమెంటు దశకు చేరుకుందని, వీలయినంత త్వరలో నిర్మాణ కార్యక్రమం ప్రారంభమౌతుందన్నారు. పురపాలక సంఘాల్లో ఇంజనీరింగ్ అధికారుల కొరత ఉందని, రిక్రూట్‌మెంట్ త్వరలో జరుగుతుందన్నారు. పట్టణాల్లోని డబుల్ అసెస్మెంట్లపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామన్నారు. రైల్వే శాఖ నుంచి రావాల్సిన బకాయిలను రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనరు సత్యనారాయణ, కార్యనిర్వాహక ఇంజనీరు ఈశ్వరయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ ఆర్డీకి వైసీపీ వినతి

మున్సిపల్‌కార్యాలయానికి విచ్చేసిన ఆ శాఖ రీజనల్ డైరెక్టరు రవీంద్రబాబును వైసీపీ నాయకులు కలిసి పలు విజ్ఞప్తులు చేశారు. బుధవారం మున్సిపల్ కమిషనరు చాంబరులో మున్సిపల్ ఆర్డీని కలసిన వీరు పట్టణ సమస్యలను ఏకరువుపెట్టారు. మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు ఫ్లయిగ్ మహబూబ్ మాట్లాడుతూ వార్డుల్లో పారిశుధ్య లోపం కారణంగా పలువురు డెంగీ వ్యాపిస్తోందన్నారు. శానిటరీ శాఖలో సిబ్బంది కొరత వేధిస్తోందని, ఇంజనీరింగ్ విభాగంలోనూ అదే పరిస్థితి ఉందన్నారు. దీని వల్ల పురపాలక సంఘంలో అభివృద్ధి కుంటుపడిదని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు టీ గోపి, రంగన్న, నాగరత్న, అహ్మద్‌బాషా, నాయకులు జింకల రామాంజనేయులు, నాగేశ్, సుంకప్ప పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీ రవీంద్రబాబు

కంప్యూటర్ తప్పనిసరిగా నేర్చుకోవాలి

గుంతకల్లుటౌన్: మున్సిపల్ కార్యాలయంలోని పలు సెక్షన్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా కంప్యూటర్ నేర్చుకోవాలని మున్సిపల్ జిల్లా రిజనల్ డైరక్టర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో బుధవారం ఉదయం ఈ-ఆఫీస్, ఈ-ఆర్పీపై ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. కంప్యూటర్ నేర్చుకోని సిబ్బందికి అనంతపురంలోని కార్యాలయానికి పిలిపించి కంప్యూటర్‌లో శిక్షణ ఇప్పిస్తామన్నారు. సమావేశంలో కమిషనర్ వై సత్యనారాయణ, ఏంఈ ఎన్ ఈశ్వరయ్య, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శివన్నారాయణ, డీఈ వెంకట చలపతి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో ఆకస్మికంగా తనిఖీ

గుత్తి: గుత్తి పురపాలక సంఘం కార్యాలయాన్ని బుధవారం సాయంత్రం మున్సిపల్ ఆర్డీ రవీంద్రబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ సర్వీసులను ఆన్‌లైన్ విధానం ఏవిధంగా చేస్తున్నారో పరిశీలించారు. నీటి సమస్య, శానిటేషన్, తదితర సమస్యలపై అధికారులతో సమీక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇబ్రహీంసాబ్, డీఈ శేఖర్, ఆర్వో మంజునాథ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ గురువారం ఉదయం 9-30 గంటలకు గుత్తిలో ఐకేపీఎస్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 11 గంటలకు క్యాంపు కార్యాలయంలో కౌన్సిలర్లతో సమావేశమవుతారు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 15, మిరప రూ. 20, బీరకాయ రూ. 20, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 20, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 30

సినిమా గైడ్

గుంతకల్లు

వాసవి : జయ జానకి నాయక
చైతన్య : అర్జున్‌రెడ్డి
కేపీఎస్: నేనే రాజు నేనే మంత్రి

గుత్తి

అమృత్: నేనే రాజు నేనే మంత్రి
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి

మంజు: ఆనందో బ్రహ్మ
హనుమాన్ : జయ జానకి నాయక

ఉపాధ్యాయులకు సన్మానం



గుంతకల్లురూరల్: మండలంలోని శంకరబండ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు వై నరసింహులు, ఎం మహేశ్‌బాబులకు బుధవారం సన్మానం చేశారు. కార్యక్రమంలో పా ఠశాల హెచ్‌ఎం మాధవరావు, ఎస్‌ఎంసీ చైర్మన్ యయాతీరాజు, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, ఇతర గ్రామాల ఉపాధ్యాయు లు సురేంద్ర, బ్రహ్మానందరెడ్డి, నారాయణప్ప పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్


మాట్లాడుతున్న న్యాయమూర్తి వెంకటేశ్వర్లు

గుంతకల్లుటౌన్: వచ్చేనెల 9న నిర్వహించనున్న జాతీయ లోకదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని గుంతకల్లు రైల్వే కోర్టు న్యాయమూర్తి టీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక కోర్టులో బుధవారం కర్నూలు, కడప, అనంతపురం జీఆర్పీ పోలీసులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువగా కేసులు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. బార్ అసోసియేషన్ కార్యదర్శి క్రిష్ణప్రసాద్, న్యాయవాది హేమాద్రి, ఏపీపీ సుహాసిని, జీఆర్పీ పోలీసులు పాల్గొన్నారు.

అల్లుడిపై మామ కత్తితో దాడి

గుంతకల్లు రూరల్ : మండలంలోని వైటీ చెరువు గ్రామంలో బుధవారం మద్యం మత్తులో పిల్లనిచ్చిన మామే అల్లుడిపై దాడి చేసి గాయపరిచాడు. గ్రామానికి చెందిన ఆంజనేయలు కుమార్తె యల్లమ్మకు ములకలపెంట గ్రామానికి చెందిన కృష్ణతో వివాహం చేశారు. భార్యభర్తల మధ్య వచ్చిన చిన్నపాటి తగువులతో పదిరోజుల క్రితం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అల్లుడిపై మామ ఫిర్యాదు చేశాడు. బుధవారం మామ, అల్లుడు మద్యం మత్తులో ఇంటి ముందర వాదనకు దిగారు. ఆపడానికి వచ్చిన యల్లమ్మను కృష్ణ కొట్టడంతో ఆవేశంతో ఊగిపోయిన మామ ఇంటిలోని పిడిబాకు తీసుకొచ్చి అల్లుడు కృష్ణపై దాడిచేశాడు. తీవ్రంగా గాయపడిన కృష్ణను గుంతకల్లు ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సినిమా టికెట్ అధిక ధరలపై తహసీల్దార్‌కు వినతి

గుంతకల్లురూరల్: పట్టణంలోని సినిమా థియేటర్లలో టికెట్లను అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ నందమూరి బాలకృష్ణ యూనిట్ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దారు హరిప్రసాద్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనిట్ నాయకులు మాట్లాడుతూ గుంతకల్లు థియేటర్లలో టికెట్ ధరలు, పార్కింగ్ ఫీజులు తగ్గించాలన్నారు. కార్యక్రమం లో పట్టణ నందమూరి బాలకృష్ణ యూనిట్ అధ్యక్షుడు లింగన్న, ఉపాధ్యక్షుడు ఆర్‌పీ వెంకటేశ్, కార్యదర్శి నాగన్న, కోశాధికారి ఆటో రుక్కు, సభ్యులు జయరాం, నారాయణ, సతీష్, గోపి, శీన, రంగ, ధన, చంద్ర పాల్గొన్నారు.

'పరిటాల రవి అడుగుజాడల్లో నడుద్దాం'



పరిటాల రవి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

గుంతకల్లు: జిల్లాలో పార్టీ బలోపేతానికి పాటుపడిన గొప్ప వ్యక్తి పరిటాల రవీంద్ర అని, ఆయన అడుగుజాడల్లో అందరం నడవాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్ పిలుపునిచ్చారు. పరిటాల రవి 60వ జయంత్యుత్సవాన్ని బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలను వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇజంతకర్ చంద్రశేఖర్, సంజీవరాయుడు, లక్ష్మయ్య యాదవ్, చంద్రశేఖర్, వాటర్‌షెడ్ మస్తానయ్య, ఆకుల శీన, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుపై వీఆర్వోలతో సమీక్ష సమావేశం

గుంతకల్లురూరల్: 2017 జూన్ 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకూ నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమంపై వీఆర్వోలతో తహసీల్దారు హరిప్రసాద్ సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దారు మాట్లాడుతూ 1,397 మంది అభ్యర్థులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోగా, లెగ్‌వర్క్ చేసి 685 మందికి, ఆన్‌లైన్‌లో 712 మందికి ఓటు హక్కును కల్పించామన్నారు. ఓటర్ల మార్పులు చేర్పులను 38 మందికి చేశామన్నారు. 19 సంవత్సరాలు నిండిన 1088 మంది యువతీయువకులకు ఓటరు జాబితాలో నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో డీటీ రమేష్, ఆర్‌ఐ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు ఎప్పుడు వదులుతారో చెప్పండి

మోదినాబాద్‌లోని బీఎస్‌ఎన్‌ఎల్ ప్రాంత మహిళలు

గుంతకల్లుటౌన్: తాగునీరు ఎప్పుడు వదులుతారో చెప్పాలంటూ పట్టణంలోని మోదినాబాద్‌లోని బీఎస్‌ఎన్‌ఎల్ ఏరియాకు చెందిన మహిళ లు మున్సిపల్ ఏఈ దేవేంద్రను ప్రశ్నించారు. తాగునీరు సరిగా రావటం లేదని బుధవారం మోదినాబాద్‌లోని బీఎస్‌ఎన్‌ఎల్ ఏరియాకు చెందిన మహిళలు మున్సిపల్ కార్యాలయంలో ఏఈ దేవేంద్ర దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బీఎస్‌ఎన్‌ఎల్ ఏరియాకు చెందిన ముంజునాథ్, శేఖర్, ఆంజినేయులు మాట్లాడుతూ 15 రోజులుగా తాగునీరు రావటం లేదని అరగంట మాత్రమే నీరు వదలితే ఎలా అని ప్రశ్నించారు. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని ఏఈ దేవేంద్ర కాలనీవాసులకు చెప్పారు.

బాధితుడికి ఆర్థికసాయం

పామిడి : పట్టణంలోని వెంగమనాయుడు కాలనీలో నివాసముంటున్న తిరుపాల్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో కాళ్లు విరిగి మంచాన పడ్డాడు. దీంతో వైఎస్సార్ ట్రస్టు చైర్మన్ జీవానందరెడ్డి ఇచ్చిన ఆర్థిక సాయాన్ని ఆ ట్రస్టు సభ్యులు బుధవారం ఆ బాధితునికి అందజేశారు. మెరుగైన వైద్య సేవలందించేందుకు రూ. 5వేలు, నడిచేందుకు అత్యవసరమైన స్టాండ్‌కు రూ. 2వేలను అందజేశారు. ట్రస్టు సభ్యులు పత్రా పుల్లయ్య, రామకృష్ణ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఔషధ మొక్కల సాగు చేపట్టండి

ఏపీ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు డిప్యూటీ సీఈఓ రవిశంకర్ శర్మ

గుంతకల్లు: వర్షాధారంతో ఔషధ మొక్కల సాగును చేపట్టి లబ్ధిపొందాలని ఏపీ ఔషధ, సు గంధ మొక్కల బోర్డు ఉప సీఈఓ రవిశంకర్ శర్మ రై తులకు సూచించారు. 'ఔషధ, సుగంధ మొక్కల సాగు, మా ర్కెటింగ్ సదుపాయాలు' అనే అంశంపై బుధవారం ఉదయం పట్టణంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో రైతులకు అవగాహనా సదస్సును నిర్వ హించారు. కార్యక్రమంలో ఉప సీఈఓ రవిశంకర్ శర్మ మాట్లాడుతూ సంప్రదాయ పంటల వల్ల నష్టపోయిన రైతులెందరో ఈ ఔషధ, సుగంధ పంటలను సాగుచేసి లాభపడ్డారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఔషధ, సుగంధ పంటల సాగుకు 30శాతం నుంచి 75 శాతం సబ్సిడీలను మంజూరు చేస్తోందన్నారు. అశ్వగంధ, నేల ఉసరి, వస, సుగంధిపాల, తెల్లమద్ది, కరక్కాయ, పొడపత్రి, పిప్పళ్లు, ఎర్రచందనం, శ్రీగంధం, నేలవేము, కలబంద, తులసి, తదితర 43 రకాల పంటల సాగును ప్రభుత్వ ప్రోత్సహిస్తోందన్నారు. ఫలసాయాలను నిల్వచేసుకోవడానికి గుంతకల్లు మండలంలోని జీ కొట్టాల, తాడిపత్రి, కర్నూలు జిల్లాలో రెండు, విశాఖ పట్నంలో ఒక గోదాములను ఏర్పాటు చేశారన్నారు. ఈ పంట సాగుకు అవసమైన నారును కూడా హైదరాబాదు సీమ్యాప్ ద్వారా పెంచి రైతులకు అందజేస్తున్నామన్నారు. ఔషధ మొక్కలను సాగు చేయదలిచిన రైతులు మీసేవలో పట్టాదారు పాసు పుస్తకం, ఫొటో, ఆధార్, రేషన్ కార్డుల జిరాక్సు కా పీలతో క్లస్టర్ గ్రూప్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూ చించారు. మండలంలోని జీ కొట్టాలలోని ఔషధ మొక్కల ఆదర్శ రైతు జీవీ కొండయ్య ఔషధ మొక్కల సాగు వల్ల తాను పొందిన ప్రయోజనాలను వివరించారు.



మాట్లాడుతున్న ఏపీ ఔషధ మొక్కలు, సుగంధ మొక్కల బోర్డు డిప్యూటీ సీఈఓ రవిశంకర్ శర్మ

బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నరసింహులు, హైదరాబాదులోని సీమ్యాప్ సంస్థ శాస్త్రవేత్తలు అప్పారావు, జ్ఞానేశ్వర్, ఔషధ మొక్కల పంట ఫలసాయాల కొనుగోలుదారులు జీవీ కొండయ్య, దామోదర్, మోహన్, ఔషధ మొక్కల బోర్డు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

49 పోస్టుల సరెండర్‌పై నిరసన

గుత్తి: దక్షిణ మధ్య రైల్వేలోని ఐదు డీజల్ షెడ్లలోని 49 పోస్టులను సరెండర్ చేయాలని సీఈ ఆదేశాలను జారీ చేయడంపై స్థానిక రైల్వే మజ్దూరు యూనియన్ డీజల్ షెడ్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కార్మికుల టీ విరామ సమయంలో క్యాంటిన్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సం దర్భంగా మజ్దూరు యూనియన్ చైర్మన్, కార్యదర్శి నాగరాజు, నారాయణలు మాట్లాడుతూ స్థానిక డీజల్‌షెడ్‌లో మూడు జేఈ పోస్టులు, ఆరు గ్రేడ్‌త్రీ టెక్నిషియన్ పోస్టులను సరెండర్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీజల్ షెడ్‌లో 205 లోకోలు ఉన్నాయని, అయితే 150 లోకోలకు సరిపడే కార్మికులు మాత్రమే ఉన్నారన్నారు. ఇప్పటికేసిబ్బంది అధిక భారంతో ఇబ్బంది పడుతుంటే ప్రస్తుతం డీజల్‌షెడ్‌లో ఖాళీగా ఉన్న 150 పోస్టులను భర్తీ చేయకుండా ఇక్కడ ఉన్న కార్మికులను సరెండర్ చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నాయకులు ప్రసాద్‌రావు, త్యాగరాజు, చంద్రన్న, చక్రవర్తి, పోతులయ్య, దాదా ఖలందర్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన జేడీఏ

గుత్తిరూరల్: మండలంలోని ధర్మాపురం గ్రామంలో బుధవారం పంట పొలాలను జేడీఏ శ్రీరామ్మూర్తి, డీడీఏ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో వర్షాధారణ అభివృద్ధి పథకం కింద రూ. 20 లక్షలతో నిర్మించిన స్టోరేజీని పరిశీలించారు. గ్రామంలోని 50 మంది రైతులకు గొర్రెలు, పొట్టేళ్లను పంపిణీ చేశారు. వేరుశనగ, కొర్ర, సజ్జ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జేడీఏ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం వంద శాతం రాయితీతో జిప్సం, పెసలు, జొన్నలు, ఉలవలను పంపిణీ చేస్తోందన్నారు. ఏడీఏ వెంకట సుబ్బారెడ్డి, ఏఓలు వెంకటరాముడు, శ్రీవాణి, రుఫర్స్ రోనాల్డ్, సర్పంచులు శ్రీనివాస చౌదరి, నాగేంద్ర, ఏఈఓలు పాల్గొన్నారు.

బినామీలకు సబ్సిడీ ఎద్దుల బండ్లు

గుంతకల్లురూరల్: సబ్సిడీ ఎద్దుల బండ్లు బినామీలపాలయ్యాయి. విషయం తెలుసుకున్న దరఖాస్తుదారులు అవాక్కయ్యారు. ఈ విషయంపై దరఖాస్తుదారులు వ్యవసాయాధికారి రామకృష్ణకు బుధవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని పులగుట్టపల్లి చిన్నతండాకు చెందిన జగ్గేలే నాయక్, పెద్దతండాకు చెందిన దీపులు బాయిలు 2016 జనవరిలో సబ్సిడీ ఎద్దులబండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కోటా కింద ఒక ఎద్దులబండికి రూ. 32 వేల సబ్సిడీనిస్తోంది. ఈ నేపథ్యంలో వ్యవసాయాధికారులు ఉద్దేశ్యపూర్వకంగా చేశారో, లేక సాంకేతిక లోపమో తెలియదు కానీ మండలంలోని మల్లేనిపల్లికి సబ్సిడీ ఎద్దుల బండ్లు చేరాయి. మంగవారం సబ్సిడీ ఎద్దుల బండ్లకోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మంజూరైన లబ్ధిదారుల జాబితాను పరిశీలించగా తమ పేర్లు మల్లేనిపల్లి జాబితాలో ఉండటంతో నిర్ఘాంతపోయారు. ఈ విషయంగా ఏఓ రామకృష్ణను వివరణ అడుగగా మంజూరైన సబ్సిడీని బినామీ ఖాతాల్లో పడకుండా నిలిపివేసేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ర్యాగింగ్ జాఢ్యం నుంచి బైటపడాలి : ప్రిన్సిపాల్

గుంతకల్లు: ర్యాగింగ్ ఓ జాఢ్యమని, అందులోంచి సీనియర్ విద్యార్థులు బైటపడి జూనియర్లతో సత్సంబంధాలు కలిగి ఉండాలని ఎస్‌ఎస్‌జీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ నాయుడు పేర్కొన్నారు. ఈ కళాశాలలో బుధవారం ఉదయం ర్యాగింగ్ దుష్ప్రభావాలు, రోడ్డు భద్రత అనే అం శాలపై విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు ఎంవీఐ మాధవరెడ్డి, గుంతకల్లు రూరల్ సీఐ గుర్నాథ్‌బాబు ముఖ్య అతిథిలుగా విచ్చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటైన సీసీ కెమెరాలను వీరు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఆర్‌కే నాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సులో రూరల్ సీఐ గుర్నా థ్‌బాబు మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడేవారి పట్ల కఠిన చట్టాలు అమలైతాయని హెచ్చరించా రు. ఎంవీఐ మాధవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువత వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని సూచించారు.



అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ ఆర్కే నాయుడు

కోడిపిల్లల పంపిణీ

లేపాక్షి : రాష్ట్ర ప్రభుత్వం మహిళలు పెరట్లో పెంచుకునేందుకు సబ్సిడీ ధరలపై పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో కోడిపిల్లలను పంపిణీ చేసింది. స్థానిక పశువైద్యశాలలో బుధవారం డాక్టర్ హేమలత మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 14మంది రైతులు కోడిపిల్లల కోసం డీడీ తీశారని వారికి 14యూనిట్లు పంపిణీ చేశామన్నారు. ఒక్కో యూనిట్‌కు 45కోడి పిల్లలు ఉంటాయని, యూనిట్ ధర రూ.810 అని తెలిపారు.

నేడు రెవెన్యూ గ్రామసభ

లేపాక్షి : మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో గురువారం ఉదయం 10గంటల కు రైతు సమస్యలపై రైతులో సేవలో రెవెన్యూ గ్రామసభ నిర్వహిస్తున్నట్లు వీఆర్‌ఓ సూర్యప్రకాశ్ తెలిపారు. రైతుల సమస్యలను అర్జీల ద్వారా సమర్పించాలని ఆయన సూచించారు.

వర్షాకాలంలోనూ తాగునీటికి కటకట



చిలమత్తూరులో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని అందిస్తున్న దృశ్యం

చిలమత్తూరు : సాధారణంగా వేసవిలో తాగునీటి సమస్య పరిపాటి. అయితే ఈ సంవత్సరం వర్షాకాలంలోనూ మండలంలోని పలు గ్రామాల్లో తీవ్రమైన తాగునీటి కొరత ఎదురవడం ఆందోళన కలిగించే విషయం. రెండేళ్లుగా నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా మండలంలోని ఒక్క చెరువులో కూడా గుక్కెడు నీరు చేరలేదు. దీంతో మండలంలో భూగర్భ జలాలు అడుగంటడంతో చాలా బోరుబావులు ఎండి పోయాయి. ప్రస్తుతం మండలంలో 900అడుగుల నుంచి 1000అడుగుల లోతు వరకు నీరు దొరకని పరిస్థితి. కొన్ని గ్రామాల్లో బోర్లు వేసినప్పటికీ నీరు పడటం లేదు. ప్రస్తుతం మండలంలోని 18గ్రామాల్లో తీవ్ర తాగునీటి సమస్య నెలకొంది. 14గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారు. మరో నాలుగు గ్రామాలకు రైతుల బోర్లను లీజుకు తీసు కుని నీరు అందిస్తున్నారు. మండలంలోని చిలమ త్తూరు, పాతచామలపల్లి, కొత్తచామలపల్లి, వెంకటాపురం, బీదరెడ్డిపల్లి, ఓబుళాపురం, గాల్రాళ్లపల్లి, అప్ప స్నపల్లి, మరువకొత్తపల్లి బీసీ కాలనీ, తిమ్మాడపల్లి, యగ్ని శెట్టిపల్లి, భూపసముద్రం, తుమ్మలకుంట, చేనేపల్లి గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. మోతుకపల్లి, శానగానపల్లి, దాదిరెడ్డిపల్లి, పోతులప్పల్లి గ్రామాలకు రైతుల భూములు లీజుకు తీసుకుని నీటిని అందిస్తున్నారు.

నీరివ్వని శ్రీరామిరెడ్డి పథకం

శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కింద మండలంలోని వివిధ గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి పైప్ లైన్ ఏర్పాటుచేశారు. అయితే ప్రస్తుతం మండలంలో ని ఏ ఒక్క గ్రామానికి కూడా ఆ నీరు అందడం లేదు.

తడిసి మోపెడవుతున్న ఖర్చు

ట్యాంకర్ల ద్వారా తాగునీటిని ప్రజలకు సరఫరా చేస్తుం డటంతో మండలంలో తాగునీటికి చేసే వ్యయం తడి సి మోపడవుతోంది. మండలంలోని 13గ్రామాల కు రూ.8,60,960 తాగునీటి బిల్లులు అందించాల్సిందిగా ప్రభుత్వానికి ప్రతిపా దనలు పంపినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

వేసవిలో పరిస్థితి చేయిదాటే ప్రమాదం

ఈ యేడు ఇలాగే వర్షాభావం కొనసాగితే వేసవిలో పరిస్థితి చేయిదాటే ప్రమాదం ఉందని అధికారులు, ప్రజాప్రతినిధులు బెంబేలెత్తుతున్నారు. సమృద్ధి గా వ ర్షాలు కురిసి చెరువులోకి నీరువస్తే సమస్య ఉండద న్నారు. అరకొర వర్షాలు కురిస్తే తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందంటున్నారు.



తుమ్మకుంటవద్ద వ్యవసాయబోర్లలో నీటిని పట్టుకుంటున్న మహిళలు


లోకల్ గైడ్

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బఠాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్టం (సీబీ) రూ.295.00, (బైవోల్టీన్) 342.00, గరిష్టం(సీబీ)375.00, (బైవోల్టీన్) 523.00, సగటు (సీబీ) 331.00, (బైవోల్టీన్)459.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి -2, **విష్ణు** - వివేకం, **గురునాథ్**- జయ జానకి నాయక, **అమృత్** - బాహుబలి -2, **లక్ష్మి** - అర్జున్‌రెడ్డి, **బాలాజీ** - ఆనందో బ్రహ్మ

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హిందూపురం అర్బన్: వినాయక నిమజ్జనం సందర్భంగా గురువారం పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని ఏడీ చంద్రశేఖర్, ఏఈలు మహబూబ్‌బాషా, రాంప్రసాద్ తెలిపారు. భారీ విగ్రహాలు నిమజ్జనా నికి తరలనున్న కారణంగా రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగిం చనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 9 గంటల నుంచి సరఫరా నిలిపి వేయనున్నారు. పెద్ద విగ్రహాలు ఆయా ప్రాంతాలు దాటిపోయిన తరువాత సరఫరా పునరుద్ధరిస్తామన్నారు. మెయిన్‌బజార్, ఎంఫ్ రోడ్డు, చిన్నమార్కెట్, డీఎల్ రోడ్డు, కేఎల్‌రోడ్డు, మున్సిపల్ కార్యాలయం రోడ్డు, ధర్మపురం, త్యాగరాజనగర్ తదితర ప్రాంతాల్లో ఎక్కువ సమయం అంతరాయం ఉంటుందని, మిగిలిన ప్రాంతాల్లో విగ్రహాలు తరలిన వెంటనే సరఫరా అందిస్తా మన్నారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

డెంగీ ప్రబలకుండా అప్రమత్తంగా ఉండండి

: డిప్యూటీ డీఎంహెచ్‌ఓ

చిలమత్తూరు : మండలంలో డెంగీ వ్యాధి ప్రబలకుండా అప్రమత్తంగా ఉండా లని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వెంకటేశ్వర్లు ప్రజల కు, వైద్యసిబ్బందికి సూచించారు. చిలమత్తూరులోని రహమత్ నగర్‌లో నివాసముంటున్న ఎనిమిదేళ్ల బాలిక రుమా నాకు డెంగీ సోకినట్లు, ఆమె రక్త నమూనాలను పరీక్షించిన హిందూపురం ప్రభు త్వాసుపత్రి వైద్యులు నిర్ధారించినట్లు తెలిపారు. దీంతో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ బుధవారం చిలమత్తూరు పీహెచ్‌సిని సందర్శించారు. ఈ విషయమై స్థానిక పీహెచ్‌సీ సిబ్బందితో సమీక్షించారు. రహమత్‌నగర్‌లో పారిశుధ్య కార్యక్రమం చేపట్టారు. దోమల నివారణకు ఫైరేత్రియం స్ప్రేచేశారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీఓ శివానందనాయక్, ఈఓఆర్డీ శకుంతల, డాక్టర్ శ్రీకాంతి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి శివన్న, సీహెచ్‌ఓ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్యపఠనం పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని

హిందూపురం టౌన్ : సంస్కృతి ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్యపఠన పోటీల్లో సరస్వతి విద్యామందిరం విద్యార్థిని అంకిత ప్రతిభ చాటి నట్లు ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి తెలిపారు. స్థానిక ఎంజీఎం పాఠశాలలో మాతృభాష దినోత్సవం సందర్భంగా పద్యపఠనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పదవతరగతి చదువుతున్న విద్యార్థిని అంకిత, ప్రత్యేక బహుమతి పొందిందన్నారు. ఈమెను ఉపాధ్యా యులు, విద్యార్థులు అభినందించారు.

నవ్యాంధ్ర అభివృద్ధికి నవరత్నాలు : నవీన్



సమావేశంలో మాట్లాడుతున్న నవీన్‌నిశ్చల్

హిందూపురం అర్బన్: నవ్యాంధ్ర అభివృద్ధికి వైసీపీ నేత జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలు ప్రజలకు అందించనున్నారని వైసీపీ పురం నియోజక వర్గ సమన్వయకర్త నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని సూగూరు సడ్లపల్లివద్ద నవరత్నాల పథకాలపై కార్యకర్తలు, కౌన్సిలర్లు, కన్వీనర్లు, అభిమానులు తదితరులతో సమావేశమై వివరించారు. జగన్ ప్రజల కోసం ప్రవేశపెట్టన తొమ్మిది పథకాలు, వాటి ద్వారా ప్రజలు పొందే లబ్ధి తది తర వివరాలను ఇంటింటికి వెళ్లి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏబ్లాక్ అధ్యక్షుడు ఇర్షాద్, బీబ్లాక్ అధ్యక్షుడు మల్లికార్జున, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, కౌన్సిలర్లు శివకుమార్, నాగభూషణరెడ్డి, ఆసిఫ్, అంజనప్ప, రజని, షాజియాబాను, జబీ, మానస తదితరులు హాజరయ్యారు

త్రుటిలో తప్పిన ప్రమాదం

రోడ్డు నిర్మించాలంటూ గ్రామస్థుల ధర్నా

లేపాక్షి : మండలపరిధిలోని గలిబిపల్లికి చెందిన విద్యార్థులను తీసుకెళ్తున్న ప్రైవేట్ పాఠశాల బస్సుకు త్రుటిలో ప్రమాదం త ప్పింది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు... గలిబిపల్లి నుంచి లేపాక్షి వరకు రో డ్డుసౌకర్యం సరిగాలేక దాదాపు 20సం వత్సరాల నుంచి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదు. ఇదే తరుణం లో మూడు రోజుల నుంచి కురుస్తున్న జడి వానకు రోడ్డు బురదమయంగా మా రింది. దీంతో రోడ్డు గుండా వాహనాల రాకపో కలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. బుధవారం హిందూపురంలోని ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు గలిబిపల్లి నుంచి 10మంది చిన్నారులతో బయలుదేరింది. గ్రామం దాటగానే బస్సు బురదలో జారుకుంటూ ఓ పక్కకు వాలిపోగా అప్రమత్తమైన డ్రైవర్ విద్యార్థులను కిందకు దింపేశాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు ప్రధా న రహదారి వద్దకు చేరుకుని రోడ్డుపై బైఠాయించి ధ ర్నా నిర్వహించారు. గ్రా మంలో దాదాపు 40మంది విద్యార్థులు కళాశాలకు వెళ్తున్నా రని అయితే రోడ్డు సరిగాలేనందున ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేకపోతున్నాయ న్నారు. అక్కడికి చేరుకున్న సర్పంచ్ జయప్ప మాట్లాడుతూ ప్రస్తుతం పంచాయ తీ నిధులు రూ.2లక్షలు ఉన్నాయని, దీంతో తాత్కాలిక మరమ్మతులు చేస్తామన్నారు. సెప్టెంబర్ 4న ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం వస్తారని ఈ రోడ్డు సమస్యను వినతిపత్రం అంజేస్తానని తెలియజేయడంతో గ్రామస్థులు ధర్నాను విరమించారు.





ప్రమాదానికి గురైన బస్సు, రోడ్డుపై బైఠాయించిన గ్రామస్థులు

ఉలవల కోసం తరగని రద్దీ



పంపిణీ కౌంటర్ వద్ద భారీగా ఉన్న రైతుల క్యూ

పరిగి : ఖరీఫ్ సీజన్‌లో రైతులు ప్రత్యామ్నాయ పంటగా సాగు చేసుకునేందుకు ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో అందిస్తున్న ఉలువలు పొందేందుకు రైతులు బుధవారం కూడా వ్యవసాయ కార్యా లయం వద్ద బారులుతీరారు. తొలివిడతలో ఎక్కువ మంది రైతులు నిబంధనలతో వెనుతిరిగినప్పటికీ బుధవారం నుంచి ప్రారంభమైన రెండో విడతకు భారీగా తరలివచ్చారు. మోదా, కొడిగెన హళ్లి, శాసనకోట, పైడేటి, విట్టాపల్లి తదితతర గ్రామాలకు చెందిన రైతులు రావడం తో కౌంటర్లవద్ద భారీ క్యూలు కనిపించాయి. దీంతో వ్యవసాయా ధికారులు కౌంటర్ల సంఖ్యను పెంచారు. ఆరు కౌంటర్లలో స్లిప్‌లు పొందిన రైతులకు ఒకే కేంద్రంవద్ద పంపిణీ చేయడంతో రద్దీబాగా పెరిగింది. ఇది గమనించిన ఎంపీపీ సత్యనారాయణ వ్యవసాయాధికారి చైతన్యను సంప్రదిం చి పంపిణీ కేంద్రంవద్ద సిబ్బందిని పెంచి పంపిణీ వేగవంతం చేయించారు. బుధవారం 296మంది రైతులకు 26క్వింటాళ్ల ఉలవలు పంపిణీ చేశామని ఏఓ తెలిపారు. గురువారం జరిగే పంపిణీలో బీచిగానిపల్లి, శీగుపల్లి, ఊటకూరు పంచాయతీకి సంబంధించిన రైతులకు పంపిణీ ఉంటుందన్నారు.

రుణమేళా ఇంటర్వ్యూలు

పరిగి : వివిధ కార్పొరేషన్‌ల ద్వారా రాయితీ రుణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. పరిగి సిండికేట్ బ్యాంక్ పరిధిలోని బీసీ 25యూని ట్లకుగాను 208 దరఖాస్తు చేసుకోగా 68మంది హాజరయ్యారు. కాపు 21యూనిట్ల కు 34దరఖాస్తు చేసుకోగా 23మంది, ఎస్సీ 25యూనిట్లకు 141దరఖాస్తులకు గాను 45మంది హాజరయ్యారు. ఎస్టీ 3యూనిట్లకు ఏడుగురు దరఖాస్తు చేసుకోగా ముగ్గురు, మైనార్టీ 6యూనిట్లకు 41దరఖాస్తుల కుగాను ఎనిమిది మంది హాజర య్యారు. గ్రూపు రుణాలు 3యూనిట్లకు ముగ్గురు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ చౌడప్ప, బ్యాంక్ మేనేజర్ నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంలో విఫలం

25 నిమిషాల్లో మొక్కుబడిగా ముగిసిన కౌన్సిల్ సమావేశం



కౌన్సిల్ సమావేశాని హాజరైనా మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి, కమిషనర్ విశ్వనాథ్

హిందూపురం : పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం మొక్కుబడిగా కేవలం 25 నిమిషాల వ్యవధిలోనే ముగిసింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం చైర్‌పర్సన్ లక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అజెండాలోని అంశాలపై చర్చల్లో భాగంగా ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను సకాలంలో కొత్త బోర్ల తవ్వకానికి ఎందుకు ఉపయోగించలేదని సీపీఐ కౌన్సిలర్ దాదాపీర్ అధికారులను ప్రశ్నించారు. ఇందులో అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. ఫిబ్రవరిలో మంజూరైనా బోర్ల తవ్వకం ఎందుకు చేపట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. అదే విధంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.15వేలు వేతనం ఆమోదం కోసం పెట్టారని ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికులకు ఎందుకు పెట్టలేదన్నారు. ఇందుకు స్పందించిన కమిషనర్ విశ్వనాథ్ కౌన్సిల్ సమావేశంలో చర్చించి చర్యలు చేపడతామన్నారు. కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వకుండా కొత్త బోరుబావుల తవ్వకం ఎలా చేపడతారని టీడీపీ కౌన్సిలర్ రోషన్‌అలీ ప్రశ్నించారు. డీఈ వన్నూరుస్వామి మట్లాడుతూ కొత్త బోర్ల తవ్వకంలో ఆయ వార్డుల కౌన్సిలర్లుకు సమాచారం ఇచ్చామని చెప్పారు. అజెండాలోని 11 అంశాలపై సభ 11.35కు ప్రారంభమై 12 గంటలకు ముగించడం విశేషం. అలాగే ఇటీవలే స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా పదోన్నతి పొందిన విశ్వనాథ్‌కు అభినందనలు తెలపాలని టీడీపీ కౌన్సిలర్ రోషన్‌అలీ సభ ప్రారంభం నుంచి లేవనెత్తిన అజెండాను దాటవేయడం సభలో చర్చంశనీయంగా మారింది. ఈ సమావేశానికి ప్రతి పక్ష కౌన్సిలర్లు కొందరు అలా వచ్చి వెళ్లిపోవడం మరో విశేషం.

ఎస్కేయూ పోటీలకు ఎస్‌డీజీఎస్ విద్యార్థులు

హిందూపురం టౌన్ : ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని శ్రీకృష్ణదేవరాయల విశ్వవిద్యాలయంలో జరిగే పోటీలకు ఎస్‌డీజీఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. కళాశాలలో చదువుతున్న నరసింహారెడ్డి, చరణ్‌లు పేపర్ ప్రెజెంటేషన్ క్విజ్ పోటీల్లో గెలుపొంది ఎస్కేయూలో వచ్చేనెల 6న జరుగనున్న పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరిని ఎన్‌ఎస్‌ఎస్ పీఓ అమరేష్, అధ్యాపకులు, అభినందించారు.

నేటి నుంచి పలు వార్డుల్లో ఉచిత నీరు బంద్

హిందూపురం అర్బన్: పట్టణంలోని మున్సిపల్ పరిధిలో పలు వార్డుల్లో ఉచిత నీరు నిలిచిపోనుంది. పట్టణంలోని 12,13,15,16,17,18,24, 25 వార్డులకు నీరందించేందుకు శ్రీనివాస వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు నరేష్‌కు టెండర్‌లు అలాట్ అయ్యాయి. అయితే సక్రమంగా నీరు అందించినప్పటికీ రాజకీయ కారణాల వల్ల దాదాపు రూ. 60 లక్షల బిల్లులు నిలిపివేశారని అదే విధంగా జులై, ఆగస్టు నెలలకు సంబంధించి రూ.10.25 లక్షలకు గాను కేవలం రూ. 3.75 లక్షలు మాత్రమే ఇచ్చారని నరేష్ పేర్కొన్నాడు. దీంతో విద్యుత్ బకాయిలు పూర్తిగా చెల్లించలేకపోయానన్నారు. బకాయిలు ఉన్న ప్లాంటలకు బిల్లులు చెల్లిస్తామని వెళ్లినా విద్యుత్‌శాఖ అధికారులు అన్ని ప్లాంట్లకు చెల్లిస్తేనే విద్యుత్ సరఫరా ఇస్తామని లేకపోతే కట్ చేస్తామని పేర్కొంటు బుధవారం సాయంత్రం సరఫరా నిలిపివేశారన్నారు. మున్సిపల్ అధికారులు తనకు రావలసిన బిల్లులు అందించి ఉంటే బకాయిలు చెల్లించేవాడినన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ విశ్వనాథ్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి కాస్త నరేష్‌కు గడువు ఇవ్వాలని కోరినా విద్యుత్ సరఫరా నిలిపివేశారన్నారు. ఈ విషయంపై గురువారం నుంచి పట్టణ వాసులకు ఉచిత నీటి సరఫరా నిలిపి వేయడమే కాకుండా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పురం వచ్చినపుడు ట్యాంకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి తనకు జరిగిన అన్యాయంపై వివరిస్తామన్నారు. పరిస్థితి చక్కదిద్దక పోతే యూనియన్ సభ్యులతో మాట్లాడి పట్టణవ్యాప్తంగా నీటి సరఫరా నిలిపివేస్తామని హెచ్చరించాడు.

నేడు పురంలో వినాయక నిమజ్జనం



గుడ్డం కోనేరులో పూర్తి అయిన నిమజ్జనం ఏర్పాట్లు



పురానికి చేరిన పోలీసు బలగాలు

హిందూపురం: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని హిందూపురంలో కొలువుదీరిన వినాయక ప్రతిమల నిమజ్జనం గురువారం వైభవంగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలోనే అత్యంత వైభవంగా వినాయక ఉత్సవాలను హిందూపురంలో ప్రతియేటా నిర్వహించడం ఆనవాయతీగా వస్తోంది. అదే తీరులో నిమజ్జనం కూడా వైభవంగా జరుగుతుంది. ఈ ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని పట్టణంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని వందలాది భారీ వినాయక విగ్రహాలకు వారం రోజులుగా ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. గురువారం శాస్త్రోక్తంగా పూజలు చేసి భారీ ఊరేగింపుతో నిమజ్జనం చేయనున్నారు. ఈ నిమజ్జన ఉత్సవాలను తిలకించేందుకు జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు కర్ణాటక సరిహద్దు గ్రామాల నుంచి భారీగా జనం తరలివస్తారు. ఈ నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. కోలాటాలు, చెక్కభజనలు, వివిధ రూపాల్లో యువత నృత్యాలు, కేరింతలు, డప్పుల మోత, బాణాసంచా కాలుస్తూ, డిజిటల్ లైటింగ్, లేజర్‌షోలతో ఉత్సాహంగా నిమజ్జనం ర్యాలీ సాగనుంది. పట్టణంలోని గుడ్డం కోనేరులో నిమజ్జనానికి మునిసిపల్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ర్యాలీ ఉదయం 10 గంటలకే మొదలై రాత్రి వరకు కోలాహాలంగా కొనసాగనుంది.

గుడ్డం కోనేరులో ఏర్పాట్లు పూర్తి

వినాయక నిమజ్జనం కోసం పట్టణంలోని గుడ్డం కోనేరును పూర్తిగా నీటితో నింపేశారు. వారం కిందట కురిసిన వర్షానికి కొంత నిండగా మూడు రోజులుగా పీఏబీఆర్ ఫైప్‌లైన్, వాటర్ ట్యాంక్‌ల ద్వారా మునిసిపల్ అధికారులు కోనేరును నింపారు. కోనేరు చుట్టూ బారిక్యేడ్లు, క్రేన్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాట్లను బుధవారం మునిసిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి, వైస్‌చైర్మన్ జేపీకే రాము, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, తహసీల్దార్ విశ్వనాథ్, టీడీపీ నాయకులు నాగరాజు పరిశీలించారు. నిమజ్జనంలో ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంతగా నిర్వహించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకున్నట్లు ఛైర్‌పర్సన్ తెలిపారు. ఈ ర్యాలీ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి గురునాథ్ సర్కిల్ చేరుకుని అంబేద్కర్, ఎన్టీఆర్ సర్కిళ్లు, పేట వెంకటరమణస్వామి రహదారి మీదుగా చిన్న మార్కెట్, ఎంఎఫ్ రోడ్డు, బండిమోటు, గాంధీసర్కిల్, డీఎల్ రోడ్డు, బాలజీ సర్కిల్ చేరుకుంటుంది. అక్కడ నుంచి మున్సిపల్ కార్యలయం వెనుక రహదారిలో బైపాస్ రోడ్డు, ఎంజీఎం మైదానం పక్కనుంచి గుడ్డం కోనేరు చేరుకునేలా రూట్‌మ్యాప్‌ను రూపొందించినట్లు పోలీసులు తెలిపారు.

భారీ బందోబస్తు

వినాయక విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం సందర్భంగా పట్టణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ అశోక్‌కూమార్ పర్యవేక్షణలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక బలగాలను వినియోగించనున్నారు. ఇప్పటికే పట్టణంలో ప్రత్యేక పోలీస్ బలగాలు మొహరించగా... అడిషనల్ ఎస్పీతో పా టు ఆరుగురు డీఎస్పీలు, 18 మంది సీఐలు, 70 మంది ఎస్ఐలు, ఏఎస్ఐ, హెడ్ కానిస్టే బుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు కలిపి 700 మందికి పైగా గురువారం మోహరించనున్నారు. ఏఆర్, స్పెషల్ పార్టీ బృందాలు-16, టియర్‌గ్యాస్-1, రోబోటీంలు-2, వజ్రా-1, ఎన్‌సీసీ క్యాడెట్‌లు 70 మంది తో పాటు స్థానిక పోలీసులతో భద్రత కల్పిస్తున్నారు. ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలు, డ్రోన్ పర్యవేక్షణ చేపడుతున్నట్లు పెనుకొండ డీఎస్పీ కరీముల్లా షరీష్ తెలిపారు.

'కరువు నివారణ చర్యలు చేపట్టాలి'

హిందూపురం టౌన్ : కరువునివారణ చర్యలు చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆటోజాతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకుడు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కరువు నివారణ చర్యలు చేపట్టకుండా అలసత్వం వహిస్తోందని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ప్రవీణ్, సిద్దారెడ్డి, చంద్రశేఖర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : వరుస కరువుతో తల్ల డిల్లుతున్న జిల్లా ప్రజానీకానికి ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే కరువు ని వారణ చర్యలు చేపట్టాలని సీపీఎం డివి జన్ కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చం ద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సీపీఎం ఆధ్వ ర్యంలో బుధవారం ఆటో జాతా నిర్వహించారు.

పరిగి : ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలంటూ సెప్టంబర్ 4, 5 తేదీల్లో జిల్లా వ్యవసాయ కార్యాలయం వద్ద జరుగనున్న ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఏపీ రైతు సంఘం పిలుపునిచ్చింది. ఆ సంఘం నాయకులు మండలంలో బుధ వారం ఆటోజాతా కార్యక్రమం నిర్వహించారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

పరిగి : మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశాన్ని బుధవారం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించారు. ఛైర్మన్ ఇబ్రహీం అధ్యక్షత వహించగా జిల్లా డిప్యూటీ వైద్యాధికారి వెంకటేశులు, ఎంపీడీఓ బాలమునయ్య, మండల వైద్యాధికారి ఆదిశేషు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రిలో మౌలి క సదుపాయాల కల్పనకు గతంలో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించారు. పూర్తిస్థాయిలో మందులు ఉంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

మణేసముద్రంలో పౌరహక్కుల దినోత్సవం

హిందూపురం రూరల్ : మండలంలోని మణేసముద్రం పంచాయతీ గ్రామం ఎస్సీ కాలనీలో బుధవారం మండల డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొని ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులు, భద్రతలు, వివిధ పథకాల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు ఒక్కసారిగా లేచి నిలబడి తమ కాలనీలో నాలుగు మద్యం బెల్ట్‌దుకాణాలు నడుస్తున్నాయని వెంటనే వాటిని మూయించాలన్నారు. దీనికి ఆయన స్పందిస్తూ ఎవరెవరూ మద్యం దుకాణాలు నిర్వహిస్తున్నారో గుర్తించి తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అధికారి వేమనారాయణ రావు, హెడ్‌కానిస్టేబుల్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి : ఎంపీడీఓ

తలుపుల : మండలంలో శుక్రవారం నుంచి లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ కే పోలప్ప తెలిపారు. మండల వ్యాప్తంగా 5124 మంది పింఛన్ దారులకు గాను రూ. 56,10,500 మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఇందులో తలుపుల గ్రామ పంచాయతీకి 63, బండ్లపల్లి పంచాయతీకి 10 పింఛన్లు కొత్తగా మంజూరైనట్లు ఎంపీడీఓ కే పోలప్ప తెలిపారు.

సోలార్ హబ్‌లో..

భూసేకరణ చట్టం అమలయ్యేనా..?



పవర్‌గ్రిడ్ ముఖద్వారం



పవర్‌గ్రిడ్ చుట్టూ ప్రహరీ



సోలార్ సబ్‌స్టేషన్

నంబులపూలకుంట : సోలార్‌హబ్ కోసం మూడేళ్ల క్రితం భూములు కోల్పోయిన రైతులు నేటికీ పరిహారం అందక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. సమీపంలోని కడప జిల్లా వెలిగల్లు, తూముకుంట ప్రాంతాల్లో చేపడుతున్న సోలార్‌హబ్ నిర్మాణంలో రైతులకు పరిహారం చెల్లించారు. కానీ ఈ ప్రాంత రైతులకు ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదు. వారికి 2013 భూసేకరణ చట్టం అమలైతే... భూములు కోల్పోయిన రైతులందరికి పరిహారంతో పాటు పునరావాసం, పున:స్థాపన కలిగే అవకాశాలు ఉన్నాయి. మండల కేంద్రానికి సమీపంలోని పీ కొత్తపల్లి, ఎన్పీకుంట రెవెన్యూ గ్రామాల పరిధిలో 7688.08 ఎకరాల్లో సోలార్‌హబ్ నిర్మాణాన్ని ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో చేపడుతున్నారు. మొదటి విడతగా 1250 ఎకరాల్లో 250 మెగా వాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. మిగిలిన భూముల్లో రైతులకు పరిహారం అందక పోవడంతో దిక్కుతోచని ఆ రైతులు ఎన్నో సార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. భూములు కోల్పోయిన చాలా కుటుంబాలు జీవనోపాధి భారమై వలస బాట పడుతున్నట్లు మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూహక్కు చట్టం ప్రకారం భూములు కోల్పోయిన రైతులకు ఆయా ప్రాంతాల్లో పునరావాసం కల్పించి ఇళ్లు, నీరు, జీవనోపాధి తదితర సౌకర్యాలు కల్పించాల్సి ఉంది. ఏదో పెద్ద ప్రాజెక్టు వస్తే తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో భూములను సోలార్‌హబ్‌కు అప్పగించామని, సంవత్సరాలు గడిచే కొద్దీ వారు ఏమాత్రం ఈ గ్రామాల అభివృద్ధికి సహకరించక పోవడంతో.. రైతులు మానసికంగా కృంగిపోతున్నారు. పెడబల్లి, వెలిగల్లు జలాశయాలు, హంద్రీనీవా కాలువ సమీపంలోనే ఈ సోలార్‌హబ్‌కు సేకరించిన సారవంతమైన భూ ములు ఉండటంతో ఆ ప్రాంతం వైపు వెళ్లిన వృద్ధ రైతులు కన్నీళ్ల పర్యంతమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా హంద్రీనీవా కాలువ ద్వారా చిత్తూరు జిల్లాకు నీరు తరలించేందుకు చేపడుతున్న ఈ జలాశయాల నిర్మాణాల ద్వారా ఈ పొలాల గుండా నీరు వెళ్లాల్సి ఉంది. జలాశయాల నిర్మాణాలు పూర్తైతే.. ఈ భూములలో రైతులు పంటలు సాగు చేసుకోవడానికి వీలుగా ఉంటుంది. భూమి పరిహారం విషయంలోనూ డీపట్టా ..పాత పట్టా.. సాగుదారుల కింద రైతులను ఎంపిక చేసి... డీ పట్టా పొందిన పీ కొత్తపల్లికి చెందిన రైతులకు ఎకరాకు రూ. 2 లక్షలు, ఎన్పీకుంటకు చెందిన రైతులకు రూ. 2.10 లక్షలు, పాత పట్టా పొందిన పీ కొత్తపల్లికి చెందిన రైతులకు రూ. 3 లక్షలు, ఎన్పీకుంట రైతులకు రూ. 3.10 లక్షలు చొప్పున ఒక్కొక్కరికి పరిహారం ఇచ్చారు. ఎంతో కాలంగా సాగు చేసుకుంటూ ఆ భూములకు పట్టాలు పొందలేని వారిని గుర్తించి సాగుదారులుగా నమోదు చేశారు. వారికి ఒకొక్కరైతుకు రూ. లక్ష చొప్పున ఇవ్వడానికి ప్రభుత్వం ఎన్‌టీపీసీ సయోధ్యతో 1156 మందిని గుర్తించి రూ. 11.56 కోట్లను బ్యాంక్‌కు జమ చేశారు. అయితే వీటిలో అవకతవకలు చోటుచేసుకున్నాయని.. బ్యాంక్‌కు ఇచ్చిన నగదును ప్రభుత్వం వెనక్కు తీసుకుందే కానీ, దానిపై నేటికి చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం రైతుల సమస్యలపై దృష్టి సారించి, రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

అందరికీ పరిహారం అందించాలి



సోలార్‌హబ్‌లో భూములు కోల్పోయిన రైతులందరికి పరిహారం అందించాలి. పరిహారం అందక పోవడంతో జీవనోపాధి లేక ఎన్నో కుటుంబాలు మదనపల్లి, బెంగ ళూరు, తిరుపతి, హైదరాబాద్ వంటి పట్టణాలకు వలస బాట పడుతున్నారు. అలాగే ఈ ప్రాంత నిరు ద్యోగులకు ఉపాధి కల్పించాల్సి ఉంది. సోలార్‌హబ్ నిర్మాణం చేసేటప్పుడు చుట్టూ గ్రీన్‌పార్కు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పశువులను మేపుకోవడానికి 500 ఎకరాల భూములను గుర్తిస్తామన్నారు. వాటినన్నిటినీ నెరవేర్చి , ఈ ప్రాంత రైతులను , నిరుద్యోగులను ఆదుకోవాలి.

- సోమిరెడ్డి, మండల మాజీ ఉపాధ్యక్షుడు పీ కొత్తపల్లి

ఉన్న భూములు కూడా తీసుకోవాలని చూస్తున్నారు



తాతల కాలం నుంచి సంపాదించిన భూములను సోలార్‌హబ్‌లో పోగొట్టుకున్నాము. అప్పట్లో వాటికి రెవెన్యూ రికార్డులు చేయించుకోక పోవడంతో పరిహారం కోల్పోయాము. గ్రామానికి సమీపంలోనే బోరుబావి కింద సాగవుతున్న భూములను కూడా సోలార్‌హబ్ సేకరణకు గుర్తించే ప్రయత్నాలు జరుగు తున్నాయి. మాకుటుంబంలో ఇద్దరు గ్రాడ్యుయేట్స్ ఉన్నాము. వాటినీ కోల్పోతే ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్ళాల్సి వస్తోంది.

- నాగేంద్రకుమార్‌రెడ్డి, బత్తినగారిపల్లి

లోకల్ గైడ్

localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.21, టమోటా 30, బెండ 30, బీరకాయ 30, కాకరకాయ 40, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 65, ముల్లంగి 40, పచ్చిమిర్చి 30, ఉర్లగడ్డ 22, కోసుగడ్డ 30, మునగ 50, కాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - వివేకం, **రాధిక** - వీఐపీ-2
,**వేమల** - అర్జున్‌రెడ్డి , **మౌనిక** - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి టౌన్ : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా గురువారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కదిరిఅర్బన్ : కదిరి మున్సిపల్ సమావేశం గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాలు నందు ఛైర్‌పర్సన్ సురయా బాను అధ్యక్షతన జరుగనున్నట్లు కమిషనర్ భవానీ ప్రసాద్ తెలిపారు. కావున కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు సమావేశానికి హాజరు కావాల్చని ఆయన కోరారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓ

నల్లచెరువు : మండలంలోని పెద్దఎల్లంపల్లి, గాజేఖాన్‌పల్లి ఆదర్శ పాఠశాలలను బుధవారం ఎంఈఓ తిరుపాల్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. మధ్యా హ్న భోజన పథకం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, సీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను నాణ్యంగా నిర్మించుకోవాలి

నల్లచెరువు : స్వచ్ఛ భారత్ కింద మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లను లబ్ధిదారులు నాణ్యంగా నిర్మించుకోవాలని ఎంపీడీఓ మక్బుల్‌బాష పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ మండలంలోని పంతుల చెరువు దళితకాలనీలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు మార్కింగ్ ఇచ్చారు. గతంలో నిర్మించుకున్న 134 మంది లబ్ధిదారులకు రూ. 15 వేలు చొప్పున వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చిన్న ఎల్లంపల్లి, జోగన్నపేట, బొమ్మరెడ్డిపల్లి గ్రామాల్లో, తలమర్లవాండ్లపల్లి పంచాయతీలో ఏపీఓ మరియమ్మ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు.

15 రోజుల్లోగా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందజేస్తాం

సర్వసభ్య సమావేశంలో ఏడీఏ

నంబులపూలకుంట : మండల వ్యాప్తంగా మిస్ మ్యాచింగ్ జాబితాలో ఉన్న 300 మంది రైతులకు 15 రోజుల్లోగా ఇన్‌పుట్ సబ్సిడీ అందజేస్తామని ఏడీఏ రామసురేష్‌బాబు పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ వేడిగింజల నాగమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి అజెండాను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గత యేడాది పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేసిందన్నారు. సాగుచేసిన పంటల ఆధారంగా 8860 మంది రైతులకు రూ. 12 కోట్లు పై బడి మంజూరైందన్నారు. అర్హులందరికీ అందజేస్తామన్నారు. ఎంఈఓ గోపాల్‌నాయక్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా ఉపాధ్యాయుల పోస్టులు పది ఖాళీగా ఉన్నాయన్నారు. మండల కేంద్రంలోని మెయిన్ స్కూల్ శిథిలావస్థకు చేరుకుంటోందని, నూతన భవనాలు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ రేషన్‌కార్డులు లేని వారు ఉంటే కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఏఈ శ్రీరామరాజు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 1308 మందిని ఇళ్లు లేని నిరుపేదలగా గ్రామ సభల ద్వారా గుర్తించామన్నారు. 2016-17 సంవత్సరానికి గాను 208, 2017-18 సంవత్సరానికి గాను 233 , 2018-19 సంవత్సరానికి గాను 183 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యా యన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఫరీదా మాట్లాడుతూ మండలంలో తాగునీరు సమస్య లేని గ్రామాలను గుర్తించి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తామన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంలో అలసత్వంపై ఎంపీడీఓ సీరియస్

తనకల్లు: మండలంలో మరుగుదొడ్ల నిర్మాణం నత్తనడకన జరగడానికి వెలుగు సిబ్బందే కారణమని, వెంటనే నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీఓ రమేష్ బాబు మండిపడ్డారు. బుధవారం తన కార్యాలయంలో వెలుగు ఏపీఎం సూర్యనారాయణ, సీసీలు, మండల సమాఖ్య, గ్రామైక్య సంఘాల సభ్యులతో ఆయన సమీక్షించారు. మండలంలోని టీసదుం, కొక్కంటి, బాలసముద్రం, తవలం, ముండ్లవారిపల్లి, కోటపల్లి గ్రామ పంచాయతీల్లో 1127 మరుగుదొడ్ల నిర్మాణానికి ఒక్కొక్కరికి రూ .5వేల చొప్పున అడ్వాన్సుగా ఇవ్వడానికి రూ.50 లక్షలు మంజూరు చేశారని, అయితే ఇంత వరకు రూ.17లక్షలు మాత్రమే లబ్దిదారులకు చెల్లించారన్నారు. మిగిలిన మొత్తాన్ని మండల సమాఖ్య ఖాతాలోనే ఉంచుకోవడం ఏమిటన్నారు. గుర్తించిన లబ్ధిదారులను ప్రోత్సహించి వెంటనే అడ్వాన్సులు చెల్లించాలని ఆయన ఆదేశించారు.

స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం అవసరం

న్యాయమూర్తి సూర్యక్రిష్ణ



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి వాణి

కదిరిఫీచర్స్ : ఎవరిపైనా ఆధార పడకుండా తన కాళ్లపై తాను నిలబడేలా ఆర్థిక స్వాతంత్ర్యం స్త్రీకి అత్యంత అవసరమని కదిరి న్యాయమూర్తి కే సూర్యక్రిష్ణ అభిప్రాయ పడ్డారు. సరస్వతి విద్యా మందిర్ ఆవరణలోనూ, నిమ్స్‌మీ సంస్థ వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఏర్పాటు చేసిన రెండు చోట్ల న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయనతో పాటు మరో న్యాయమూర్తి జీ వాణి పాల్గొన్నారు. ఈ సమావేశల్లో వారు మాట్లాడుతూ... ఆర్థిక వనరులు లభిం చే వాటి పైనే స్త్రీలు ఎక్కువ శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే వారు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోగలరన్నారు. భారత దేశంలో ఐదువేలుకు పైగా చ ట్టాలు ఉన్నాయని, కేవలం ఏది తప్పు, ఏది ఒప్పు అనే విషయాలు తెలుసుకుని జీవించాలన్నారు. అలాగే అవసరమైన చట్టాలు తెలియక ఎన్నో సందర్భాల్లో మోస పోతూ ఉంటారని అలాంటి పరిస్థితులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే మహిళ సంక్షేమం, సంరక్షణ కోసం పలు చట్టాలు ఆవిర్భవించాయని వాటిని తెలుసుకుని సద్వినియోగపరుచుకోవాలని పేర్కొన్నారు. మానసిక పరిపక్వత మనిషికి చాలా అలసరమని గుర్తు చేశారు. క్షణికావేశానికి లోనై జీవితాలను దుర్భరం చేసుకో వద్దని హితవు పలికారు. ఈ సదస్సులలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు క్రిష్ణమూర్తి, న్యాయవాదులు సుబ్బరాజు గుప్తా, వెంకటేష్, వీరనారాయణ, సభ్యులు, నిమ్స్‌మీ ప్రతినిధులు, వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలల బీమా ప్రీమియం చెల్లింపు

తనకల్లు: మండల పరిధిలోని ఈతోడు గ్రామ ఉన్నత పాఠ శాలలో చదువుతున్న 136మంది విద్యార్థుల బాల బీమా ప్రీమియంను గ్రామానికి చెందిన కే జయనా రాయణరెడ్డి చెల్లించారు. ఆ సొమ్మును పాఠశాల హెచ్ఎం రాజగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగరాజు, అశోక్‌కు ఆయన బుధవారం అందించారు.


బాలల బీమా ప్రీమియం అందిస్తున్న జయనారాయణ రెడ్డి

నిమజ్జనానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : కందికుంట

కదిరి : పట్టణంలో మంగళవారం ప్రశాంతంగా గణేష నిమజ్జ నానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ పేర్కొ న్నారు. ఆయన తన నివాస గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కదిరిలో మంగళవారం జరిగిన నిమజ్జనానికి కులమతాలకు అతీతంగా పట్టణ ప్రజలు, విగ్రహాల నిర్వాహకులు, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారు లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది విద్యుత్ సిబ్బంది సహకరిం చారని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నిమజ్జనం సంద ర్భంగా పట్టణంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో పట్టణ వాసులు ఇబ్బందులు పడ్డారని, భవిష్యత్తులో అలాంటి సమస్యలు లేకుండా శాశ్వత చర్యలకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్‌బాను, మార్కెట్‌యార్డు చైర్మన్ రామక్రిష్ణారెడ్డి, వైస్ చైర్మన్ రెడ్డెప్ప,నాయకులు బాబ్‌జాన్, జిలాన్, ఇస్మాయిల్, కౌన్సిలర్లు రాజశేఖర్ ఆచారీ, కళ్యాణ్‌కుమార్ నాయుడు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పరిటాల రవీంద్ర జయంతి


కేక్ కట్ చేస్తున్న కందికుంట

కదిరి : మాజీ మంత్రి పరిటాల రవీంద్ర జయంతిని బుధవారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ నివాస గృహంలో ఘనంగా నిర్వహించారు. మొదట పరిటాల రవీంద్ర చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరంకందికుంట కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచి పెట్టారు. ప్రతి ఒక్కరు పరిటాల రవీంద్ర ఆశ య సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మహిళా కమి షన్ సభ్యురాలు పర్వీన్‌బాను, మార్కెట్‌యార్డు చైర్మన్ రామ క్రిష్ణారెడ్డి, బాబ్‌జాన్, రెడ్డెప్ప, ఇస్మాయిల్, కళ్యాణ్‌కుమార్, రాజశే ఖర్‌ఆచారీ, చిన్నరెడ్డెప్ప, జిలాన్, పాల రమణ, వెంకట రమణా రెడ్డి, వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలం ఎంపిక కోసం గ్రామస్థులతో చర్చిస్తున్న ఎంపీడీఓ పోలప్ప

తలుపుల : మండలంలోని ఓబీఆర్ కొత్తపల్లిలో ప్రభుత్వ ప్రాథ మిక పాఠశాల సమీపంలోని ప్రభుత్వ స్థలంలో అంగన్‌వాడీ కేం ద్రం భవన నిర్మాణం కోసం బుధవారం ఎంపీడీఓ కే పోలప్ప స్థలం పరిశీలించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రం పక్కా భవ నం నిర్మాణం కోసం ప్రభుత్వం రూ. 7.50 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకట్రా ముడు, సర్పంచు వెంకటసుబ్బయ్య, గ్రామ కార్యదర్శి చంద్ర మోహన్‌నాయక్, సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఓబీఆర్ కొత్త పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలోని గాలివానకు పడి పో యిన చెట్టుకు బుధవారం సర్పంచు వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో ఎంపీడీఓ పోలప్ప వేలం పాట నిర్వహించారు. స్థానికులు రూ. 7,500 దక్కించుకున్నారు.

గాజులవారిపల్లితండా బిడ్డనవుతా

సామాజిక సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులు కొనసాగిస్తా : పరిటాల శ్రీరామ్


పరిటాల రవీంద్ర చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీరామ్


గ్రామస్థుల సమస్యలు వింటున్న పరిటాల శ్రీరామ్, సిద్దార్థ, స్నేహలత

కదిరి : కదిరి : "అన్నివిధాలుగా వెనుకబడిన గాజుల వారిపల్లి తండాను తాను దత్తత తీసుకుంటున్నానని, సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులు పూర్తి చేసి తాను కూడా తాండా బిడ్డను అవుతా" అని పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మాజీ మంత్రి పరిటాల రవీం ద్ర 60 వ జయంతి సందర్భంగా బుధవారం గాండ్లపెంట మండలం గాజులవారిపల్లి తాండాను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్దార్థ, పరిటాల స్నేహలతలు సందర్శించారు. తొలుత వారు పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ గ్రామంలో గిరిజనులతో సమావేశమయ్యారు. శ్రీరామ్ మాట్లాడు తూ గతంలో కదిరి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి తమ ఇంటికి వచ్చి వ్యభిచార కూపంలో ఆయన కుమార్తె నలిగిపోతోందని, విడిపించాలని ప్రాధేయపడటంతో తాను చలించిపోయానని, అందుకే ఇపుడు తాను తాను ఈ తాండాను దత్తత నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించుకున్నానన్నారు. తన తండ్రి పరిటాల రవీంద్రతో పాటు తమ కుటుంబానికి మహిళలు అంటే ఎంతో గౌరవం, అభిమానాలు ఉన్నాయని, మహిళల కష్టాన్ని బాధను తాము భరించలే మన్నారు. తన తండ్రి ఆశయం కోసం ఆరోజు ఇప్పటి దాకా కట్టుబడి ఉన్నామన్నారు. ఇది రాజకీయంగా పార్టీలకు అతీతంగా జరిగే కార్యక్రమమన్నారు. మొదట గ్రామంలో శిథిలావస్థలో ఉన్న కమ్యూనిటీ షెడ్‌ను మరమ్మతులు చేయించామన్నారు. గ్రామస్తుల అభిప్రాయం మేరకు గ్రామం అభివృద్ధికి రూ. 5 లక్షలు డిపాజిట్ చేసి, జాయింట్ అకౌంట్ ద్వారా అభివృద్ధి పనులకు వ్యయం చేస్తారన్నారు. అంతే కాకుండా గ్రామస్తుల అభి ప్రాయం మేరకు ఏవేవి చేయాలో , వారి కోరిక మేరకు తన వంతుగా సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. స్థానికంగా ఉపాధి కల్పించేందుకు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమీషన్ సభ్యురాలు పర్వీన్‌బాను, చంద్రశేఖర్ నాయుడు, వెంకటరమణారెడ్డి, దామోదర్‌రెడ్డి, కొండ య్య, రమణానాయక్, సీఎండీ ఇస్మాయిల్, బాబ్‌జాన్, మధు, శంకర్ , ఫౌల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్‌కు విరాళాలు

గాజులవారిపల్లితండాలో పరిటాల రవీంద్ర మెమోరి యల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు తన వంతుగా పరిటాల రవీంద్ర అభిమానులు నల్లచెరువు మండలం చిన్నఎల్లంపల్లి క్రిష్ణమోహన్‌నాయుడు రూ. లక్ష, గుంటూరుకు చెందిన శివశంకర్ రూ. 50 వేలు, ఎన్పీకుంటకు చెందిన చంద్రశేఖర్‌నాయుడు రూ. 5 వేలు విరాళాలను శ్రీరామ్‌కు అందజేశారు.

పరిటాల కుటుంబ సభ్యులకు ఘనస్వాగతం

పరిటాల రవీంద్ర జయంతి సందర్భంగా బుధవారం గాండ్లపెంట మండలం గాజులవారిపల్లి తండాకు వస్తున్న సందర్భంగా పరిటాల కుటుంబసభ్యులు కదిరి సమీపంలోని కాళసముద్రం వద్ద పూల మాలలు వేసి, బాణా సంచా పేల్చి, బైక్‌ల ద్వారా ర్యాలీగా కదిరికి వచ్చారు. అనంతరం కదిరి, కుమ్మరవాండ్లపల్లి, కమతంపల్లి, గాండ్లపెంట, రెక్కమాను, గాజులవారిపల్లి లో ఘనంగా పూలు చల్లి, టపాసులు పేల్చి ఘనస్వాగతం పలికారు.

కరాటే పోటీల్లో 'బ్లూమూన్'కు బంగారు పతకాలు

కదిరిఅర్బన్ : కడప జిల్లా రాజంపేటలో ఈ నెల 27 న నిర్వహించిన నాలుగో రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో బ్లూమూన్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనపరచి బం గారు పతకాలు సాధించినట్లు బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ ఎం శివశంకర్ తెలి పారు. కటా విభాగంలో అనురుద్, శివ బం గారు పతకాలతో పాటు కుమితే విభా గంలో సిల్వర్ పతకాలు సాధించారు. భగ త్ కటాలో సిల్వర్, కుమితే విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించారు. ఆ విద్యార్థు లను పాఠశాల చైర్మన్ అభినందించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ సురేంద్రరెడ్డి, ఇన్‌చార్జ్ రమణ, కరాటే మాస్టర్లు షేక్షా, షాకీర్‌లు పాల్గొన్నారు.

తవళంమర్రి పాఠశాల భవనానికి రూ. 50 వేల విరాళం

నల్లచెరువు : మండలంలోని తవళంమర్రి జడ్పీ ఉన్నత పాఠశాలలో భవన నిర్మాణాని కి అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి రిటైర్డ్ ఉద్యోగి శివన్న రూ. 50 వేల విరాళా న్ని ప్రధానోపాధ్యాయురాలు విజయభారతి కి బుధవారం అందజేశారు.ఈ సందర్భంగా శివన్న మాట్లాడుతూ తవళంమర్రి పాఠశా లలో ఆర్డీటీ సహకారంతో పాఠశాల భవనా న్ని నిర్మించడానికి కాంట్రీబ్యూటరీ పది శా తం చెల్లించాలని గ్రామస్తులు తెలపడంతో ఈ మొత్తాన్ని చెల్లించాల న్నారు. తన కుమారుడు చక్రవర్ధన్ సహకారంతో పాఠ శాలకు తన వంతు అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో సర్పంచు జింకా శివయ్య, గ్రా మస్థులు హరిప్రసాద్, తోపుల నరసింహులు, శీనప్ప తదితరులు పాల్గొన్నారు.

సర్పంచు ఆధ్వర్యంలో రహదారి ఏర్పాటు

నల్లచెరువు : మండల కేంద్రం నుంచి దేవరింటిపల్లికి వెళ్లే రహదారికి సర్పంచు రవికుమార్‌రెడ్డి మట్టి వేయించి చదును చేయించారు. ఇటీ వల కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడటంతో ఆ గ్రామస్థులు మండల కేంద్రానికి రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. అదే విధంగా ప్రసిద్ధి గాంచిన పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి దర్శనానికి ఈ మార్గాన భక్తు లు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారు. గ్రామస్థుల విన్న పం మేరకు స్థాని క సర్పంచు స్పం దించి తన నిధుల నుంచి రహదా రి లో మట్టి వేయిం చారు.


ట్రాక్టర్‌తో మట్టిని తోలుతున్న దృశ్యం


గుంతలు పూడ్చి చదును చేసిన దృశ్యం

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోండి

అమరాపురం: అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శ్యామల, సత్యవతి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పౌష్టికాహారంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఇళ్ల మంజూరు పట్ల హర్షం

మడకశిర అర్బన్: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పట్టణానికి 2116 ఇళ్లు మంజూరు చేయించడం పట్ల ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్నకు టీడీపీ పట్టణాధ్యక్షుడు మనోహర్, కౌన్సిలర్లు నాగిరెడ్డి, గోపాల్, రమేష్, నాగరాజు, జేవీఎస్ నాగరాజు, రాజా, మాజీ మున్సిపల్ చైర్మన్ ఓబన్న తదితరులు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన

గుడిబండ: మండలంలోని కేఎన్‌పల్లి గ్రామంలో బుధవారం జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, ఎంపీడీఓ శివయ్యల ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ గ్రామాలలో స్వచ్ఛతను కాపాడేందుకు ప్రభుత్వం ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించే కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరు తప్పని సరిగా మరుగుదొడ్డి నిర్మించుకుని పరిసరాల పరిశుభ్రతను కాపాడాలన్నారు. మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సన్నీరప్ప, ఉపాధిహామీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

మడకశిర అర్బన్: మండలంలోని బుళ్లసముద్రం గ్రామంలో బుధవారం వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. యువకులు ఐదు రోజులుగా వివిధ పూజాకార్యక్రమాలు నిర్వహించి చివరి రోజు బుధవారం నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం గ్రామ సమీపంలోని బావి వద్దకు తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మా రెండు గ్రామాలపై
ఎందుకు వివక్ష..?

సబ్సిడీ రుణాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలు
మాపరిధిలోకి రాదంటూ బ్యాంకు అధికారుల దాటవేత
అధికారులతో వాగ్వాదానికి దిగిన యువకులు



అధికారులను ప్రశ్నిస్తున్న యువకులు

అమరాపురం: పది సంవత్సరాలుగా సబ్సిడీ రుణాలకు నోచుకోవడం లేదని తాము ఏ బ్యాంకు పరిధిలోకి వస్తామో అధికారులే తెల్పిచెప్పాలని మండలంలోని ఆలదపల్లి, కనకనపల్లి గ్రామాల యువకులు ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులతో వాగ్వాదానికి దిగారు. బుధవారం ఎస్సీ, బీసీ, కాపు, మైనారిటీ రుణాల కోసం ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా పై గ్రామాల యువకులు ఇంటర్వ్యూకు హాజరయ్యాయి. అయితే బ్యాంక్ అధికారులు ఆలదపల్లి, కనకనపల్లి గ్రామాలకు సంబంధించి మంగళవారమే ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు సిండికేట్ బ్యాంకు మేనేజరు రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మీ గ్రామాలు మా బ్యాంకు పరిధిలోకి రావని, బసవనపల్లి ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పరిధిలోకి వస్తాయన్నారు. అయితే ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజరు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ మీ గ్రామాలు మా బ్యాంకు పరిధిలోకి రావని అంటున్నారని వారు వాపోయారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామారావు, ఎంపీపీ నాగవేణి రామలింగేశ్వరప్ప కలుగజేసుకుని లీడ్‌బ్యాంక్ మేనేజరుకు, ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామనడంతో వారు శాంతించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కెంచప్ప, ఎంపీటీసీ లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి 2116 ఇళ్లు మంజూరు: ఎమ్మెల్సీ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

మడకశిర టౌన్: మున్సిపాల్టీకి కొత్తగా ఎన్టీఆర్ గృహ కల్ప కింద 2,116 ఇళ్లు ప్రభుత్వం మంజూరుచేసిందని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ మడకశిర నగర పంచాయతీ కొత్తగా ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున 2116 ఇళ్లు మంజూరు కావడం హర్షించదగ్గ విషయమన్నారు. దాదాపు రూ.70 కోట్లతో ఎన్టీఆర్ గృహ కల్ప కింద ఇళ్లులేని పేదలందరికీ ఇళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ.3.50 లక్షలు ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. అందులో ప్రభుత్వం రూ.2.50 లక్షల వరకు సబ్సిడీ ఇవ్వగా మరో లక్ష బ్యాంక్ లింకేజీ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా మున్సిపాల్టీ పరిధిలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్లునిర్మించాలన్న లక్ష్యంతో 2116 ఇళ్లు అవసరమని ప్రతిపాదనలు పంపగా అందుకు సానుకూలంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గృహ నిర్మాణశాఖమంత్రి కాల్వశ్రీనివాసులు మంజూరుచేయడంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఇళ్లులేని వారందరికి ఇళ్లు నిర్మించుకునే విధంగా కృషి చేస్తామన్నారు.

భద్ర నీటి కోసం చేపట్టిన బంద్ విజయవంతం



రోడ్డుకు కంప వేసి నిరసన తెలుపుతున్న రైతు సంఘం నాయకులు

పావగడ: భద్రనీటి కోసం రైతు సంఘం, స్వచ్ఛంద సేవా సంస్థలు, వామపక్షాలు చేపట్టిన బంద్ బుధవారం పావగడలో విజయవంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు థియేటర్లు, దుకాణాలు, విద్యాసంస్థలు పూర్తిగా మూతపడ్డాయి. రవాణా సంస్థ పూర్తిగా స్తంభించిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చళ్లకెర రోడ్డు, పెనుకొండ రోడ్డు, హిందూపురం రోడ్డులలో ఆందోళనకారులు రోడ్డుకు అడ్డంగా కంపచెట్లువేసిన నిరసన తెలిపారు. గత 23 రోజుల నుంచి తాలూకా కార్యాలయం ముందు రైతు సంఘం స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో సామూహిక ధర్నా చేపట్టినప్పటికీ మంత్రులు కానీ, ప్రజాప్రతినిధులు కాని సమస్యను పరిష్కరించకపోవడంతో రైతు సంఘం బుధ, గురువారాలలో బంద్‌కు పిలుపునిచ్చింది. ఆటో డ్రైవర్లు, విద్యార్థులు బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ మహేష్, ఎస్ఐ కాంతరాజు గట్టి పోలీసు బందో బస్తు నిర్వహించారు.

సజావుగా ఇంటర్వ్యూలు

అమరాపురం: మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీఓ రామారావు తెలిపారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. అమరాపురం సిండికేట్ బ్యాంక్ పరిధిలో ఎస్సీ సంబంధించి 13 యూనిట్లకు గాను ఇద్దరు మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. బీసీ రుణాల కోసం 23 యూనిట్లు, మైనార్టీలకు సంబంధించి ఆరు యూనిట్లు అందించినట్లు తెలిపారు.

రొళ్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వివిధ కార్పొరేషన్ రుణాల కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలు సజావుగా జరిగాయి. మండల వ్యాప్తంగా 383 మంది యువతీ, యువకులు కార్పొరేషన్ రుణాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులుచేసుకున్నారు. అందులో 296 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎంపీడీఓ సరస్వతి తెలిపారు

నీటిని పొదుపుగా వాడుకోవాలి

మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు



మడకశిర: వర్షాభావ పరిస్థితుల కారణంగా భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటిపోతుండడంతో తాగునీరు అందించే బోర్లు సైతం ఎండుకునిపోతున్నాయని ఉన్న నీటిని పొదుపుగా వాడుకోవాలని మున్సిపల్ కమిషనర్ సంపం శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ పట్టణానికి 42 బోర్ల నుంచి నీటిని సరఫరా చేస్తున్నామని, అయితే ఇటీవల కాలంలో బోర్లలో నీరు తగ్గడం, కొన్ని బోర్లు ఎండుకునిపోవడంతో నీటి సమస్య తలెత్తుతోందన్నారు. నీటి సమస్య తలెత్తుతున్న వార్డులకు ప్రస్తుతం రెండు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని, మరో రెండు రోజుల్లో మరో ట్యాంకర్లు పెంచి నీటి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా తాగునీటి సమస్య నెలకొంటే మున్సిపల్ ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఫోన్: 7993317599కు సమాచారం అందిస్తే వెంటనే ఆ ప్రాంతానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు. చెరువు దగ్గర మూడు బోర్లు, శివాపురం వద్ద ఒక బోరు, ఆదిరెడ్డిపాళ్యం వద్ద ఒక బోరు, వడ్రపాళ్యం వద్ద రెండు బోర్లు, మల్లినాయకనపల్లి వద్ద ఒక బోరు మరో రెండు చోట్ల కూడా బోర్లు ఎండుకునిపోయాయి. ఆ ప్రాంతంలో నీటి సమస్య పరిష్కరించేందుకు బోర్లు తవ్వించేందుకు పైపులైన్లకు సంబంధించి రూ.1.40 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టి నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు.నీటి సమస్య ఉన్నకారణంగా అందరికి నీరు అందాల్సి ఉందని ఉన్న నీటిని పొదుపుగా వాడుకునేందుకు సహకరించాలని కోరారు.

నైపుణ్యాభివృద్ధిపై యువత దృష్టిపెట్టాలి: ప్రిన్సిపాల్

మడకశిర టౌన్: నైపుణ్యాభివృద్ధిపై యువత దృష్టి పెట్టడం ద్వారా అపార ఉపాధి అవకాశాలను చేజిక్కించుకోవచ్చని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బయ్య అన్నారు. బుధవారం డిగ్రీ కళాశాలలో ఆంగ్లవిభాగం, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా నిర్వహించిన కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్‌మెంట్ సెమినర్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. యువత అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలను పొందేందుకు ఆంగ్లభాషను ఆయుధంగా ఉపయోగించుకోవచ్చన్నారు. విద్యార్థులకు తరగతి గదిలో సెమినార్స్ నిర్వహించడం వలన వారి భయాలను పోగొట్టవచ్చన్నారు. ఆంగ్లరచయితలపై ప్రాజెక్టు అసైన్‌మెంటు ద్వారా సెమినార్స్‌ను నిర్వహిస్తున్న అధ్యాపకులు రంగనాయకులు, శారదలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

మడకశిర అర్బన్: రైతుల సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నట్లు సీపీఎం డివిజన్ కార్యదర్శి రామాంజనేయులు, మండల కార్యదర్శి నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే ఈ ధర్నా కార్యక్రమానికి ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఇంధన పొదుపుపై వ్యాసరచన పోటీలు

మడకశిర టౌన్: ఎల్‌పీజీ, పెట్రోల్, డీజిల్ వంటి ఇంధనాల పొదుపు పాటించడంపై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నారు. బుధవారం సరస్వతీ విద్యామందిరంలో మడకశిర ఇండియన్ గ్యాస్ నిర్వాహకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. విద్యార్థుల్లో వీటిపై అవగాహన పెంపొందించడం వలన పొదుపు పాటిస్తారన్నారు.

సాంఘిక దురాచారాలపై అవగాహన

మడకశిర రూరల్: అంటరానితనం సాంఘిక దురాచారమని ఎంపీడీఓ శ్రీనివాసరావు, సర్పంచు జయపాల్ తెలిపారు. బుధవారం బుళ్లసముద్రం ఎస్సీకాలనీలో సాంఘిక దురాచారాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీ ఓ సంజీవరెడ్డి, గ్రామ కార్యదర్శి ఫరూక్‌అబ్దుల్లా, టీపీ రవి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కూరగాయల విత్తనాల పంపిణీ

అమరాపురం: మండల పరిధిలోని బసవనపల్లి గ్రామంలో బుధవారం వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యమంలో సర్పంచు శివలింగమ్మ, వాటర్‌షెడ్ ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్, కమిటీ సభ్యులు మల్లికార్జున పాల్గొని బెండకాయ, మిర్చి, టమోటా, ముల్లంగి, సొరకాయ తదితర కూరగాయల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు.

ఏపీటీఎఫ్ 1938 కార్యవర్గం ఎన్నిక

రొళ్ల: ఏపీటీఎఫ్ 1938 నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎంపిక చేసినట్లు ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గౌసులాజం తెలిపారు.రొళ్ల మండల గౌరవాధ్యక్షుడిగా ఎం.శ్రీనాథ్‌రెడ్డి, అధ్యక్షులుగా వినోద్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా రవినాయక్, కోశాధికారిగా డానియల్ విజయ్, కార్యదర్శులుగా నూర్‌బాషా, జమీల్, సాయినాథ్, జగదీష్, హరిబాబు, హరీష్‌నాయక్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా నరేంద్ర సభ్యులుగా వీరారెడ్డి, మారుతీప్రసాద్, జిల్లా కౌన్సిలర్లుగా ఈరన్న, రియాజ్, దానం, హరీష్, వెంకటరమణ, ప్రేమ్, శ్రీకాంత్, మహిళా కమిటీ కన్వీనర్ గౌసబీ, సభ్యులుగా త్రివేణి, యాసింతాజ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

అగళి: మండలంలోని రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు ఏఈఓ అమరేష్‌రెడ్డి తెలిపారు. వేరుశనగ పంటసాగుచేయని రైతులకు ఉలవ, పెసర, అలసంద వంటి పంటల విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ జట్టుకు మౌలాసాబ్ ఎంపిక

పెనుకొండ : స్థానిక సత్యసాయి జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న రొద్దం గ్రామానికి చెందిన విద్యార్థి మౌలాసాబ్, రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఎస్‌ఓ ప్రతాప్ తెలిపారు. మంగళవారం హిందూపురంలో జరిగిన ఎంపిక ప్రక్రియలో మౌలాసాబ్‌ను 16మంది జట్టు సభ్యుల్లో ఒకడిగా కమిటీ ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మౌలాసాబ్‌ను ఎస్‌ఓ ప్రతాప్, ప్రిన్సిపాల్ శ్రీరాములు అధ్యాపకులు అభినందించారు.

బకాయిదారులకు పంచాయతీ నోటీసులు

గోరంట్ల రూరల్: స్థానిక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో వివిధ బకాయిల కింద 48మంది రూ.26,08,980ల బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో నోటీసులు జారీచేసినట్లు కార్యదర్శి రామక్రిష్ణ తెలిపారు. 2011-12కుగాను కూరగాయల మార్కెట్‌ద్వారా గోపాల్ రూ.90వేలు, మహబూబ్‌ఖాన్ స్టాండు ఫీజు రూ.16వేలు బకాయిపడ్డారు. అలాగే 2014-15కుగాను ప్రసాద్‌రెడ్డి బస్టాండు స్టాండ్‌ఫీజు రూ.58,800, 2015-16లో సాబ్‌జాన్ రూ.1.01లక్షలు 2016-17లో స్టాండు ఫీజు ఉస్మాన్ రూ.2.34లక్షలు, తర్కారీ మార్కెట్ ఫీజు ఆంజనేయులు రూ.7.20లక్షలు బకాయిలు పంచాయతీకి చెల్లించాల్సి ఉంది. వీటితోపాటు జేఆర్‌పై దుకాణం గదులు బస్టాండు దుకాణాలఫ్లాట్‌లు వివిధ రకాల పద్దులకు సంబంధించి పలువురు బకాయిపడ్డారు. వారు చెల్లించకపోవడంతో నోటీసులు జారీచేస్తూ మీపై న్యాయపరమైన చర్యలు చేపడతామని కార్యదర్శి హెచ్చరించారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన

రొద్దం: స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో నగదు రహిత లావాదేవీలపై బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పుట్టపర్తి, ఆర్థిక సాక్షరత కేంద్రం కౌన్సిలర్ శ్రీనివాసులు ఈ సమావేశంలో మాట్లాడారు. ప్రతి రైతు బ్యాంకులో ఖాతాలు ప్రారంభించి ప్రభుత్వం అందించే రాయితీలు నేరుగా పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు టైలర్ ఆంజనేయులు, సబ్ డివిజన్ కోఆపరేటివ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణరెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ మురళీ కృష్ణ, సొసైటీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కాటేపల్లిలో వైద్యశిబిరం

గోరంట్ల రూరల్: మండలంలోని కాటేపల్లి గ్రామంలో విషజ్వరాలు ప్రబలడంతో బుధవారం వైద్య చికిత్స శిబిరాన్ని ఏర్పాటుచేశారు. గ్రామానికి చెందిన సరోజమ్మ అనే మహిళ జ్వరం తగ్గకపోవడంతో అనంతపురంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరింది. అప్రమత్తమైన ఉన్నతాధికారులు చర్యల కోసం ఆదేశించారు. దీంతో మెడికల్ ఆఫీసర్ బండి రాజా ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించి చికిత్సలు నిర్వహించారు. రెండేళ్లుగా రక్షిత మంచినీటి పథకం ట్యాంకును శుభ్ర పరచకపోవడంతో నీటిలో లార్వాలు ఉత్పత్తి అయినట్లు అధికారులు గుర్తించారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సింది గా గ్రామసర్పంచ్ కార్యదర్శులను కోరినట్లు డాక్టర్ తెలిపా రు.

'ఒప్పందం మేరకు ఉప సర్పంచ్ పదవి ముస్లిం మైనార్టీలకు ఇవ్వాలి'

పెనుకొండ : పెనుకొండ గ్రామ పంచాయతీకి సంబంధించిన ఉప సర్పంచ్ పదవీకాలం 2.30సంవత్సరం ముగిసిందని ఒప్పందం మేరకు ఉప సర్పంచ్ పదవిని వేరొకరికి ఇవ్వాలని సర్పంచ్‌తో వాగ్వాదానికి దిగారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అశ్వత్థనారాయణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొందరు సభ్యులు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల సమయంలో ఉప సర్పంచ్ పదవి ముందుగా రెండున్నర్ర సంవత్సరాలు సుబ్రహ్మణ్యంకు ఇచ్చేవిధంగా మరీ రెండు సంవత్సరాలు ముస్లిం మైనార్టీకి ఇవ్వాలని ఒప్పందం కుదిరిందన్నారు. ఇందుకు సర్పంచ్ సమాధానమిస్తూ ఉప సర్పంచ్ విషయమై ఎమ్మెల్యేతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటానన్నారు.

ఘనంగా పరిటాల రవీంద్ర జయంతి

పెనుకొండ: పెనుకొండ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 60వ జయంతిని టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో నాయకులు మాధవనాయుడు, కేశవ య్య, జడ్పీటీసీ, నారాయణస్వామి, మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులు, కుమారస్వామి, త్రివేంద్ర, బాబుల్‌రెడ్డి, జప్రుల్లాఖాన్, హుజురుల్లాఖాన్, నజీర్, అమాన్, గోనిపేట వెంకటేశులు, సింగిల్‌విండో అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కన్వీనర్ శ్రీరాములు, బొక్సంపల్లి రామక్రిష్ణ, వైస్ సర్పంచ్ సుబ్రమణ్యం, నాయకులు, కార్యకర్తలు, పరిటాల చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీకే పార్థసారథి



మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పెనుకొండ: ముస్లిం మైనార్టీ అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని టీడీపీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే బీకే పార్థసారథి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో గ్రీన్‌ఫీల్డ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా టైలరింగ్ శిక్షణ పొందిన 40మంది మహిళలకు ఎమ్మెల్యే కుట్టు మిషన్లు పంపి ణీ చేశారు. అనంతరం శివసాయి క్రిష్ణ, ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికపరంగా అభివృద్ధి సాధించి తమ కాళ్లపై తాము నిలబడాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలుచేస్తుందన్నారు. ప్రస్తుతం టైలరింగ్‌కు మంచి డిమాండ్ ఉందన్నారు. టైలరింగ్‌లో శిక్షణ పొందే మహిళలు సొంతంగా టైలరింగ్ చేస్తూ జీవించవచ్చన్నారు. గార్మెంట్స్‌లో కూడా పనిచేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ముస్లిం, క్రిస్టియన్ మహిళలు జీవన ప్రమాణాలు పెంపొందించడానికి, వారిని ఆర్థికపరంగా అభివృద్ధిచేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇలాంటి కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. అందుకు నిదర్శనం నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ సాధించిన మెజార్టీయే ఇందుకు ఉదాహరణన్నారు. పెనుకొండ నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడానికి చంద్రబాబు నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో పెనుకొండ అనంతపురం జిల్లాలో తలమానికంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ర మణా, తిప్పన్న, అమృతాయాదవ్, ఎంపీడీఓ శివశంకరప్ప, తహసీల్దార్ హసీనా సుల్తానా, రొద్దం జెడ్పీటీసీ చిన్నప్పయ్య, పెనుకొండ సర్పంచ్ అశ్వర్థనారాయణ, కేశవయ్య, కుమారస్వామి బొక్సంపల్లి రామక్రిష్ణ, మహిళా నాయకురాలు సవితమ్మ, మాధవనాయుడు, జప్రుల్లాఖాన్, కన్వీనర్ శ్రీరాములు, హుజురుల్లాఖాన్, అమాన్, అక్కులప్ప, వైస్ ఎంపీపీ సిద్దయ్య, రొద్దం సర్పంచ్ అశ్వత్థనారాయణ, బీజేపీ నాయకులు పాలూరీక్రిష్ణమూర్తి, రామకృష్ణ, రామాంజినేయులు, సాయిప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైస్తవ కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయించాలి

గోరంట్ల రూరల్ : ఎంతో మంది క్రైస్తవులుగా మారినా వారి ఆర్థికస్థితిగతులు మారలేదని ప్రభుత్వ పథకాలు అందించాల్సిందిగా క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమ అధ్యక్షుడు మిల్కీసెదెక్ కోరారు. గోరంట్లలోని రాజీవ్ కాలనీ చర్చిలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. 2008లో ఏర్పాటైన క్రైస్తవ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రతియేటా రూ.500కోట్లు కేటాయించాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో అందరికీ సమాన ప్రాధాన్యం కల్పించాల్సి ఉందని అయితే మనదేశంలో కేవలం 20శాతం జనాభా కలిగిన సామాజిక వర్గాలవారే అధికారం అనుభవిస్తున్నారన్నారు. సామాజిక న్యాయం కోసం అన్ని వర్గాలతో కలిపి సెప్టెంబర్ 14న విజయవాడలోని గాంధీనగర్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రైస్తవులుగా మారిన వారికి సామాజిక సమస్యలు ఉత్పన్నం అవుతాయని ఇందుకోసం దళిత క్రిస్టియన్ బిల్లుపై పార్లమెంట్ స్థాయిలో పో రాటం చేస్తున్నామన్నారు. సమావేశంలో క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమం జిల్లా కన్వీనర్ శ్యామ్‌సుందర్, గోరంట్ల మండల కన్వీనర్ దినకరన్, జాయింట్ కన్వీనర్ శాలేమ్‌రాజు, లేపాక్షి డేవిడ్‌రాజ్, సుందర్‌రాజు, ప్రభుదాస్, ఎలిషా తదితరులు పాల్గొన్నారు.

దర్గాకు మంచినీటి బోరు

వాల్మీకి సంఘం డివిజన్ అధ్యక్షుడి దాతృత్వం

పెనుకొండ: పట్టణ సమీపంలోని జాతీయ రహదారి పక్కన వెలసిన అతిపురాతనమైన అహ్మద్ మియావలి దర్గావద్ద భక్తుల సౌకర్యార్థం అమ్మవారిపల్లి గ్రామానికి చెందిన వాల్మీకి సంఘం డివిజన్ అధ్యక్షుడు పొగాకు రామచం ద్ర బోరువేయించాడు. 11న దర్గా ఉరుసు మహోత్సవం నిర్వహిస్తున్న విషయం తెలుసుకుని భక్తుల సౌకర్యార్థం తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశాడు. తాము అడిగిన వెంటనే స్పందించి బోరువేయించిన దాత రామచంద్రను దర్గా నిర్వాహకులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుట్టూరు శ్రీరాములు, శ్రీకాంత్‌రెడ్డి, మతీన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

బడి ఇట్లా.. చదువులెట్లా..?

శిథిలావస్థకు చేరుకున్న గదులు.. చెట్లకిందే చదువులు..

కాంపౌండ్ లేక పాఠశాలలోకి పశువులు.. అసాంఘిక కార్యకలాపాలకు నెలవు



శిథిలావస్థకు చేరుకున్న తరగతి గదులు

సోమందేపల్లి : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పాలకులు చెబుతున్న మాటలు ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదు. దీంతో పాఠశాలలో సమస్యల వలయంలో చిక్కుకుంటున్నాయి. కనీసం గదులు కూడా లేకపోవడంతో విద్యార్థులు చెట్లకింద విద్యనభ్యసించే పరిస్థితి నెలకొంది. మండల కేంద్రమైన సోమందేపల్లిలో ప్రభుత్వం తరుపున ఏకైక విద్యా సంస్థ ఉందంటే అది కేవలం గ్రామంలో 40సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఉన్నత పాఠశాల మాత్రమే. కనీసం ఇక్కడ కళాశాల కూడా లేదు. ఇంత పురాతనమైన పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోంది. గ్రామంలో ఈ పాఠశాలలో సుమారు వెయ్యిమంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పాఠశాల వద్ద కాకుండా మరోచోట నూతన భవనాలు నిర్మించి అక్కడే తరగతులు ఏర్పాటు చేశారు. అయితే విద్యార్థుల సంఖ్య అధికం కావడంతో పాత ఉన్నత పాఠశాల భవనంలో 6,7 తరగతులను ప్రస్తుతం నిర్వహిస్తున్నారు. కనీసం సరైన గదులు కూడా లేక విద్యార్థులు నానా ఇ బ్బందులు పడుతున్నారు. కనీసం వాకిళ్లకూడా లేవు. దీం తో రాత్రివేళల్లో కొంతమంది ఆకతాయిలు పాఠశాల గదుల్లోనే మద్యం తాగి బాటిళ్లను అక్కడే పడేసి వెళ్తున్నారు. ఉదయం పాఠశాలకు వచ్చిన విద్యార్థులు నిత్యం వాటిని శుభ్రపరుచుకోవడం ఒకపనిగా మారిపోయింది. ఇంత పురాతనమైన పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా తరగతి గదులు ఏర్పాటు చేయకపోవడంపై స్థానిక ప్రజలు ఆ గ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిథిలావస్థకు చేరుకున్న గదుల ను పునర్‌నిర్మించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అయితే అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరైన ప్పటికీ గదులు నిర్మించకపోవడంతో వచ్చిన నిధులు కూడా వెనక్కు మళ్లే పరిస్థితి నెలకొంది. రెండు చోట్ల తరగతులు విధిస్తుండటంతో అటు ఉపాధ్యాయులు కూడా నా నా ఇబ్బందులు పడుతున్నారు. ఇదిలా ఉంటే కనీసం మ ధ్యాహ్న భోజనం సయంలో విద్యార్థులకు తాగు నీరు కూడా లభించని పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు ఇంటి నుంచి నీటిని తెచ్చుకుని దప్పిక తీర్చుకుంటున్నారు. అంతేకాక ఈ పాఠశాలకు మైదానంకూడా సరిగాలేకపోవడంతో ఎంతో ప్రతిభ ఉన్న క్రీడాకారులుకూడా క్రీడల్లో రాణించేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు.



చెట్ల కింద తరగతులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



పైకప్పు నుంచి పెచ్చులూడిన దృశ్యం

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

బుక్కపట్నం: మండలంలోని బుచ్చయ్యగారిపల్లి సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...మండలంలోని రామసాగరం గ్రామానికి చెందిన రామాంజినేయులు, వెంగముని ద్విచక్రవాహనంలో బుక్కపట్నం వస్తుండగా..బుచ్చయ్యగారిపల్లి గ్రామసమీపంలో బుక్కపట్నం మీదుగా వస్తున్న గ్యాస్ లారీ తగిలింది. దీంతో ద్విచక్రవాహనం కింద పడింది. ఈ ప్రమాదంలో రామాంజినేయులు, వెంగముని గాయపడ్డారు. వీరిని 108 అంబులెన్స్‌లో పుట్టపర్తి ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

తాగు, సాగునీటి కోసం ఉద్యమాలకు సిద్ధంకండి...

-సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి

పుట్టపర్తిరూరల్: జిల్లాలో తాగు, సాగునీటి కోసం ఉద్యమించడానికి సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ పిలుపునిచ్చారు. బుధవారం పర్తిసాయి ధర్మశాలలో హిందూపురం పార్లమెంటు నియోజకవర్గంలోని మండలాలకు తాగు, సాగునీటిపై పార్టీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ...జిల్లాకు కృష్ణాజలాలే శరణ్యమన్నారు. దక్షిణ తాలూకాలు అత్యంత వెనుకబడ్డాయని, వలసలు ఈ ప్రాంతంలోనే అధికమయ్యాయన్నారు. పొట్టకూటి కోసం పేదరికంలో మగ్గుతున్న మహిళలు వ్యభిచార గృహాలకు తరలిపోతున్నారన్నారు. తాగునీరు లేక జిల్లాలో 740 గ్రామాలకు ట్యాంకర్లు సరఫరా చేస్తున్నాయన్నారు. నదులు ఎండిపోవడంతో భూగర్భజలాలు అడుగంటి పోయాయన్నారు. వరుసకరువుతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. అయినప్పటికీ జిల్లాలో ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు. కమ్యూనిస్టు యోధుడు వీకే ఆదినారాయణరెడ్డి జయంతి ఉత్సవాల సందర్భంగా నీటికోసం ఉద్యమిస్తున్నామన్నారు. హంద్రీనీవా పనులు నత్తనడకన నడుస్తున్నాయని, జిల్లాకు 100 టీఎంసీలను కేటాయించేలా జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతున్నా కియా పరిశ్రమ తప్ప మరేమీ తీసుకురాలేదన్నారు. వచ్చేనెల 8, 9, 10 తేదీల్లో ఆయా మండలాల కేంద్రాల్లో రిలే దీక్షలు చేపడతామన్నారు. రాప్తాడు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ...జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయక కార్యదర్శులు పాలెం నారాయణస్వామి, జాఫర్, రైతుసంఘం కార్యదర్శి కాటమయ్య, నాయకులు వేమయ్యయాదవ్, రామకృష్ణ, జింకా చలపతి, బయన్న, శ్రీరాములు, సురేశ్, మహిళా సమాఖ్య కార్యదర్శి పద్మావతమ్మ, ఏఐఎస్ఎఫ్ నాయకులు మధు, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్వ్యూలు

ఓబుళదేవరచెరువు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపులకు సంబంధించిన వ్యక్తిగత రుణాలకు బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో రుణమేళా నిర్వహించారు. ఆన్‌లైన్‌లో 1325 మంది దరఖాస్తు చేసుకోగా.. వాటిలో బీసీలకు 150, ఎస్సీ 23, ఎస్టీ 57, మైనార్టీ 65, కాపు 52, బీసీ గ్రూపులకు సంబంధించి 20 మంది హాజరైనట్లు ఎంపీడీఓ కావలి నాగరాజు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలో బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చేస్తే కఠినచర్యలు

బుక్కపట్నం: ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినా, ప్రయత్నించినా వారి తల్లిదండ్రులపై చర్యలు తప్పవని చైల్డ్‌లైన్ అధికారులు రామాంజినేయులు, నవీన్ తెలిపారు. సిద్ధరాంపురం గ్రామానికి చెందిన వారికి తహసీల్దార్ కార్యాలయంలో బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. గ్రామానికి చెందిన శంకర తన మైనర్ కుమార్తెకు వివాహం చేస్తున్నట్టు 1098 నెంబర్‌కు గుర్తు తెలియని వ్యక్తులు సమాచారం ఇచ్చారు. చైల్డ్‌కేర్ అధికారులు రామాంజినేయులు, నవీన్ మైనర్ బాలిక తల్లిదండ్రులను, అబ్బాయి తరపు తల్లిదండ్రులను తహసీల్దార్ కార్యాలయానికి బుధవారం పిలిపించి అవగాహన కల్పించారు. మేజర్లు అయ్యేవరకు తమ బిడ్డకు వివాహం చేయమంటూ తల్లిదండ్రులతో ఒప్పంద పత్రాలను..డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వరయ్య, ఏఎస్ఐ గోవిందప్ప సమక్షంలో రాయించుకున్నారు.

ఓబుళదేవరచెరువు: బాల్య వివాహాలను ప్రతి ఒక్కరు కలసికట్టుగా అరికట్టాల్సిన అవసరం ఉందని తహసీల్దార్ ఎల్‌రెడ్డి, ఎంపీడీఓ కావలి నాగరాజులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కస్తూర్బా పాఠశాలలో ఎస్ఓ ధనలక్ష్మీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, వీఆర్ఓ బాలప్ప, ఎస్ఓ ధనలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నల్లమాడ హైస్కూల్‌కు క్రీడా ప్రతిభా అవార్డు

నల్లమాడ : నల్లమాడ జడ్పీ ఉన్నత పాఠశాలకు క్రీడా ప్రతిభా అవార్డు దక్కింది. ఈ మేరకు బుధవారం అనంతపురంలో పీడీల సర్వసభ్య సమావేశం సందర్భంగా డీఈఓ, డిప్యూటీ డీఈఓ ఈ అవార్డును ప్రదానం చేసినట్టు పాఠశాల హెచ్ఎం రమణ తెలిపారు. గతంలో ఇక్కడ ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేసిన అయూబ్‌ఖాన్ విద్యార్థులకు ఇచ్చిన తర్ఫీదు, ప్రోత్సాహం వల్లే ఈ అవార్డు తమ పాఠశాలకు దక్కిందని ఆయన కొనియాడారు.

మంచినీటి కోసం విద్యార్థుల ధర్నా

నల్లమాడ: మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని పాఠశాల విద్యార్థులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ అబ్దుల్ హమీద్‌కు వినతిపత్రం అందించారు.

సాక్షర భారత్ కేంద్రాలను తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్


వయోజన విద్యా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీడీ

ఓబుళదేవరచెరువు: మండలంలోని డబురువారిపల్లి, మామిళ్ళకుంట్లపల్లి, ఓడీసీలోని వయోజన విద్య కేంద్రాలను సాక్షర భారత్ వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ ఉమాదేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలో అభ్యాసకుల హాజరును పరిశీలించారు. వీటి పై ఆమె మాట్లాడుతూ అభ్యాసకుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు. సెప్టెంబర్ 8 న అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని జరపాలని ఆదేశించారు. వీరితో పాటు సూపర్‌వైజర్ మధుసూదన్, ఎంసీఓ రమణానాయక్, వీసీఓలు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

కొత్తచెరువు: కనీస వేతనం అమలు కోసం సెప్టెంబర్ 12 నుంచి చేపట్టే సమ్మెను విజయవంతం చేయాలని సత్యసాయి నీటి సరఫరా విభాగ కార్మిక నాయకులు కోరారు. స్థానిక పంప్‌హౌస్‌లో పుట్టపర్తి జోన్ కార్మికులతో బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు ఉపేంద్ర మాట్లాడుతూ... సత్యసాయి నీటి విభాగంలో పనిచేసే కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కార్మిక హక్కుల కోసం ఐకమత్యంతో పోరాడాలని సూచించారు. తాము చేస్తున్న సమ్మె ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదని, తమ సమస్యల పరిష్కారం కోసమన్నారు. యాజమాన్యం స్పందించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శంకర రామాంజినేయులు, కోశాధికారి రాము, ఓబిలేశు, తిరుపాలు, నాగేంద్ర, రామచంద్ర, కార్మికులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పంపిణీ

పుట్టపర్తిరూరల్: నగరపంచాయతీ పరిధిలోని సాయినగర్‌లో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన యనముల పోతన్న భార్య నాగలక్ష్మికి బుధవారం చంద్రన్నబీమాను పంపిణీ చేశారు. తక్షణ సాయంగా మంజూరైన రూ.5 వేలను చైర్మన్ బెస్త చలపతి అందించారు. మిగతా రూ.25 వేలను ఆమె ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. గతంలో యనముల పోతన్న చంద్రన్న బీమా పథకం కింద రూ.15 ప్రీమియం చెల్లించడని, అందుకు ఈ పథకం వర్తించి కుటుంబానికి ఆసరాగా నిలిచిందని చైర్మన్ బెస్త చలపతి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మెప్మా కోఆర్డినేటర్ మాదవి, సభ్యులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

కొత్తచెరువు: మండలంలోని బైరాపురం, బండ్లపల్లి పంచాయతీల్లో సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలను బుధవారం నిర్వహించారు. రెండుపంచాయతీ పరిధిలో బీసీలకు 10, కాపులకు 6, ఎస్సీలకు 4 యూనిట్లు మంజూరయ్యాయి. వందమంది వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 30 మంది మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ రఘునాథగుప్తా, ఎంపీపీ వాణిశ్రీనివాస్, జన్మభూమికమిటీ సభ్యులు మారుతీనాయుడు, కిష్టప్ప, నరసింహులు, కేశప్ప, కార్యదర్శి రమేశ్‌నాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రికి మందుల వితరణ

బుక్కపట్నం: సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ప్రభుత్వ ఆస్పత్రిలో కొరతగా ఉన్న మందులను బుక్కపట్నం గ్రామానికి చెందిన దాత రామసుబ్బారెడ్డి, డాక్టర్ సునీల్‌కు బుధవారం మందులను అందజేశారు. రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ...వివిధ కారణాలతో అనారోగ్యంతో ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులను తనవంతుగా అందజేస్తున్నట్టు తెలిపారు. దాత రామసుబ్బారెడ్డిని డాక్టర్ సునీల్, ఆస్పత్రి కమిటీ చైర్మన్ సుబ్బారెడ్డి సన్మానించారు.

ఘనంగా పరిటాల రవీంద్ర జయంతి


పరిటాల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న తెలుగుయువత నాయకులు

పుట్టపర్తిరూరల్: పరిటాల రవీంద్ర 60వ జయంతి వేడుకలను తెలుగుయువత నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం హనుమాన్ సర్కిల్‌లో రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. బడుగుల కోసం రవీంద్ర ఎంతో కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుయువత నాయకులు పుట్ట గంగాధర్, మైనార్టీ నాయకుడు షామీర్, వాల్మీకి సేవాదళ్ నాయకులు షోకే జనార్దన్, షాకీర్, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం: మండల కేంద్రంలో దివంగత పరిటాల రవీంద్ర జయంతి వేడుకలను బుధవారం టీడీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. పరిటాల రవీంద్ర చిత్రపటానికి ఎంపీపీ చింతకాయల రవి, సర్పంచ్ యశోద, కన్వీనర్ వెంకటనారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పరిటాల రవీంద్ర ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బారెడ్డి, అశోక్, గంగాధర్, సయ్యద్, నారాయణస్వామి, జనార్దన్, మంజునాథ్, రామకృష్ణ, జయరాం, రవి, మల్లిరెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

ఓబుళదేవరచెరువు: మండలంలోని చింతమానుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ముదిగుబ్బ మండలం చిన్నకోట్లకు బదిలీ అయిన ఉపాధ్యాయుడు అంజనేరెడ్డిని బుధవారం పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి సర్పంచు బోయపాటి కవిత, ఎంపీటీసీ జగన్‌మోహన్ చౌదరి, ఎంఈఓ లలితమ్మ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

పుట్టపర్తి: నగరపంచాయతీ పరిధిలోని 19వ వార్డులో ఏర్పడిన తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆ వార్డు ప్రజలు..చైర్మన్ బెస్త చలపతికి, కమిషనర్ విజయభాస్కర్‌రెడ్డికి విన్నవించారు. కొన్నిరోజులుగా తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని బుధవారం ప్రశాంతి గ్రామవాసులు మొరపెట్టుకున్నారు. రక్షిత మంచినీటి పథకం బోర్లు అడుగంటాయన్నారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని చైర్మన్, కమిషనర్ వారికి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ లోకేశ్వరనాయుడు, రామప్ప, గంగాద్రి, చెన్నమ్మ, అరుణ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

పుట్టపర్తి: కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ...పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ బిల్లులు చెల్లించాలని, విరివిగా కూలీలకు పనులు కల్పించాలని, రైతులకు ఇవ్వాల్సిన పంటనష్ట పరిహారం అందించాలని, ఇంకా అందని బీమా మొత్తాన్ని ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గౌస్‌లాజం, రాము, బ్యాళ్ల అంజి, బాబావలి పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇన్‌పుట్ సబ్సిడీ

మండల సమావేశంలో ఏఈఓ

అమడగూరు: గత ఏడాది పంట సాగు చేసి నష్టపోయిన రైతులు అందరికీ ప్రభుత్వం అందించిన ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తామని వ్యవసాయ శాఖ అధికారి కవితారాణి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ చంద్రారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అగ్రికల్చర్ అధికారి మాట్లాడుతూ పెట్టుబడి రాయితీ పంపిణీలో అనేక సమస్యలు ఎదురు కావడంతో సకాలంలో రైతులు అందరికీ పరిహారం అందజేయడంలో జాప్యం జరుగుతోందన్నారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ మాట్లాడుతూ 1885 మంది కుటుంబాల వారికి సాధికార సర్వేలో గృహాలు లేవని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ లక్ష్మీదేవమ్మ, ఎంపీపీ వెంకటరమణమ్మ, జడ్పీటీసీ ఉమాదేవి, ఎంపీడీఓ చంద్రారెడ్డి, తహసీల్దార్ సుబ్బలక్ష్మమ్మ, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి 200 మి.లీ. విజయపాలు సరఫరా

రాప్తాడు: అనంతపురం నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం నుంచి ప్రభుత్వ డెయిరీ విజయపాలు 500 మిల్లీ లీటర్ల పాలప్యాకెట్లతో పాటు 200 మి.లీ. పాల ప్యాకెట్లు కూడా విక్రయిస్తామని ప్రభుత్వ డెయిరీ డీడీ ఎం శ్రీనివాసులు తెలిపారు. నగరంలోని పాతవూరు, గుత్తిరోడ్డు, కోర్టు రోడ్డు, రామ్‌నగర్, విజయనగర్ కాలనీ, కలెక్టర్ ఆఫీస్, లలిత కళాపరిషత్, సంగమేష్ నగర్, నీలిమ థియేటర్, రామచంద్రానగర్, లక్ష్మీనగర్, ఏస్పీ ఆఫీస్, విజయక్లాత్ తదితర ప్రాంతాల్లో డెయిరీ సిబ్బంది ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకూ అందుబాటులో ఉంటూ పాలప్యాకెట్లు విక్రయిస్తారన్నారు. 500 మిలీ లీటర్ల పాలప్యాకెట్ రూ. 17లు, 200 మి.లీ. పాలప్యాకెట్ రూ.8 కే విక్రయిస్తున్నామన్నారు. స్వచ్ఛమైన విజయపాల ప్యాకెట్లు కావాల్సిన వారు ఆయా ప్రాంతాల్లో పొందవచ్చని తెలిపారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

అనంతపురం సప్తగిరిసర్కిల్: సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా మలేరియా నియంత్రణాధికారి దోశారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని పంతుల కాలనీ, చంద్రబాబు నగర్‌లో డెంగీ కేసులు నమోదు కావడంతో వైద్యాధికారులు బుధవారం ఆయా కాలనీలలో పర్యటించారు. డీఎంఓ దోశారెడ్డి, మెడికల్ ఆఫీసర్ నారాయణస్వామి, ఇతర సిబ్బంది కాలనీలోని ఇంటింటా తిరిగారు. ఇళ్లలోని నీటి తొట్టెలు, ఇతరత్రా వాటిలో ఉన్న దోమ లార్వాలు ఉన్నట్లు గుర్తించారు. ఎక్కువ రోజులు నీటినిల్వలు ఉంచుకోవడం కారణంగానే వ్యాధులు ప్రబలుతున్నాయని డీఎంఓ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ నాగేశ్వరయ్య, ఏఎన్ఎం భారతి, ఆశాలు, పంచాయతీరాజ్, మలేరియా సబ్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

రాప్తాడు: ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని సర్పంచ్ గోపాల్ తెలిపారు. బుధవారం హంపాపురం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు సులభ పద్ధతిలో విద్యనందించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పిల్లల చదువుపై తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు నల్లప్ప, ప్రధానోపాధ్యాయులు ఓబుళపతి పాల్గొన్నారు.

బాల్య వివాహాలను వ్యతిరేకించాలి : ఎంపీపీ

అనంతపురం సప్తగిరిసర్కిల్: సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని అనంతపురం రూరల్ మండల ఎంపీపీ మాధవి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బాల్య వివాహాలపై మండల స్థాయి చర్చా వేదికను నిర్వహించారు. తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎంపీపీతో పాటు ఐసీడీఎస్ కూడేరు సీడీపీఓ శ్యామలమ్మ, ఎంపీడీఓ ఓబులమ్మ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మండల అన్ని శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గర్భకోశ కేన్సర్ శిబిరం

చెన్నేకొత్తపల్లి: పరిటాల ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం సీకే పల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భకోశ కేన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ యుగంధర్ తెలిపారు. ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని, రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాల్లో 400 మందిని గుర్తించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి మంత్రి పరిటాల సునీతతో పాటు కుమార్తె పరిటాల స్నేహలత కూడా హాజరవుతున్నారన్నారు.

గుండెపోటుతో రైతు మృతి

కనగానపల్లి: మండల కేంద్రంలో ఓ రైతు బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు...గ్రామానికి చెందిన హరిజన పెద్దన్న(38)కు 5 ఎకరాల పొలం ఉంది. వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. బోర్లు, వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం రూ.4 లక్షల వరకు అప్పులు చేశాడు. పొలం పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన రైతు ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. ఈయనకు భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో మేము ఎలా బతికేదిరా దేవుడా అంటూ భార్యాపిల్లలు బోరున విలపించారు.

'స్థానిక హమాలీలకే పని కల్పించాలి'

అనంతపురం సప్తగిరిసర్కిల్: ఐఎంఎల్ డిపోలో స్థానిక హమాలీలకు పనులు కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీ పంచాయతీ హమాలీలు ఐఎంఎల్ డిపో సరుకు లోడింగ్, అన్ లోడింగ్ నిలిపేశారు. ఇంతలోనే ట్రాఫిక్ పోలీసులు అక్కడికి చేరుకుని నాయకులు, హమాలీలు డిపో మేనేజర్‌తో చర్చించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి 15 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌కాలనీ పరిధిలో ఉన్న హమాలీలకు ఐఎంఎల్ డిపోలో పనులు కల్పించడంతో డిపో మేనేజర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు గోవిందు, రాజేష్ గౌడ్, క్రిష్ణుడు, హమాలి యూనియన్ నాయకులు షబ్బీర్, ఇమామ్, మౌలా, కుళ్ళాయప్ప తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర

జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు





కనగానపల్లిలో కేక్ కట్ చేస్తున్న మంత్రులు, రాప్తాడులో స్వీట్లు తినిపిస్తున్న ఎంపీపీ దగ్గుపాటి ప్రసాద్, అనంతపురంలో కేక్ కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు

చెన్నేకొత్తపల్లి/కనగానపల్లి: బడుగుల ఆశాజ్యోతి దివంగత పరిటాల రవీంద్ర అని, ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి టీడీపీ కార్యకర్త పనిచేయాలని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. రవీంద్ర 60వ జయంతి వేడుకలను చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కనగానపల్లిలోని ముక్తాపురంలో మంత్రి పరిటాల సునీతతో కలిసి దేవినేని ఉమ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి పరిటాల సునీత ఎంతో కృషి చేస్తున్నారని, రవీంద్ర ఆశయాలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, నాయకులు శంకర్, శ్రీరాములు, కిష్టప్ప, బయన్న, శివారెడ్డి, రామాంజినేయులు, బాబు, అంజినప్ప, నెట్టెం వెంకటేశు, ముకుందనాయుడు, ఆంజనేయులు, రామసుబ్బమ్మ, సూర్యశేఖర్‌రెడ్డి, రాజాకృష్ణ, సుధాకర్‌చౌదరి, రాజప్ప, రామకృష్ణ, బాలునాయక్, ముత్యాలు, దామోదర్, సుబ్రహ్మణ్యం, చలపతి, బాలకృష్ణ పాల్గొన్నారు. అదే విధంగా మామిళ్లపల్లి ప్రాథమిక, జిల్లాపరిషత్ పాఠశాలల్లో విద్యార్థులకు టీడీపీ నాయకుడు ముకుందనాయుడు, కన్వీనర్ జోగి అంజినప్ప, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజప్ప, రాజాకృష్ణ, దామోదర్, శివశంకర్‌రెడ్డి, ఓబుళపతి, దేవరాజు, నారాయణస్వామి, చంద్ర, మారుతి, నరేంద్రరెడ్డి పాల్గొన్నారు.

రాప్తాడులో: మాజీమంత్రి దివంగత పరిటాల రవీంద్ర ఆశయ సాధనకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. పరిటాల రవీంద్ర 60వ జయంతి సందర్భంగా రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు. కేక్ కట్‌చేసి పలువురికి పంచిపెట్టారు. టీడీపీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం గౌరవాధ్యక్షుడు ఆకుల వెంకటరాముడు, టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, తహసీల్దార్ నాగభూషణం, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు నాగేంద్రరెడ్డి నాయకులు గోపాల్, నారాయణస్వామి, లక్ష్మినారాయణరెడ్డి, రవీంద్రరెడ్డి, శీనా, వెంకటేశ్, ప్రతాప్ పాల్గొన్నారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: ప్రజల గుండెల్లో చెరగని ముద్ర పరిటాల రవీంద్రదని అనంతపురం రూరల్ మండల నాయకులు కొనియాడారు. బుధవారం పరిటాల రవీంద్ర 60వ జయంతిని పురస్కరించుకుని రూరల్ మండల పరిధిలోని కురుగుంట అంధ మహిళా ఆశ్రమంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ చల్లా జయక్రిష్ణా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ గంగాధర్‌రెడ్డి, నాయకులు లక్ష్మినారాయణ, చంటి, డిష్ నాగరాజు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తొలుత కేక్ కట్‌చేసి అంధ మహిళలకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు లింగమయ్య, ఇమాముల్, సూరి, సుశీలమ్మ, రామాంజినేయులు, గంగాధర్, సర్దానప్ప, క్రిష్ణారెడ్డి, ప్రకాశ్, దస్తగిరి, హరి, నాగభూషణం, హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరులో: మండలంలో బుధవారం పరిటాల రవీంద్ర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్డు పంపిణీ చేశారు. వడ్డుపల్లిలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు, సర్పంచ్ నారాయణస్వామి పరిటాల రవీంద్ర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మారెక్క, వైస్ ఎంపీపీ ప్రతాప్, జడ్పీటీసీ కుళ్లాయప్ప, మండల కన్వీనర్ సూరి, నాయకులు రవీంద్రరెడ్డి, ఓబుళపతి, హనుమప్ప, వెంకటరమణ, పుల్లయ్య, రామదాసు, నరసింహచౌదరి, బాలానాయక్, రాము, పోతన్న, రఘునాథరెడ్డి, నాగేంద్ర, నాగన్న, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



చెన్నేకొత్తపల్లిలో నివాళులర్పిస్తున్న టీడీపీ శ్రేణులు



ఆత్మకూరులో రవీంద్ర జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం




రామగిరిలో ఉపాధ్యాయులను సన్మానించిన దృశ్యం

రామగిరి: మండలంలోని పోలేపల్లి, రామగిరి ఉన్నతపాఠశాలల్లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. రామగిరిలో హెచ్‌ఎం జగదీశ్వర, జే ఆంజనేయులు, రామాంజినేయులు, ప్రసూన, పోలేపల్లిలో బీ నాగరాజు, నారాయణస్వామి, రామకృష్ణ, వెంకటశివారెడ్డి, మహ్మద్‌ఇషాక్, టీ నాగరాజు, విజయలక్ష్మి, జయమ్మ, చెన్నకేశవులు, మహబూబ్‌బాషా, పీఈటీ నారాయణస్వామిలను ఆయా పాఠశాలల్లో పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం గ్రామంలో ఊరేగించారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, ఎంపీపీ బడగొర్ల ఆంజనేయులు, మాజీ జడ్పీటీసీ రామ్మూర్తినాయుడు, మాజీ సర్పంచ్ చంద్రప్ప, పెద్దన్న, ప్రభాకర, తిమ్మయ్య, శ్రీనివాసులు, నారాయణ, శ్రీరాములు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లిలో: మండలంలోని వెంకటంపల్లి ఉన్నతపాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. స్థానిక పాఠశాలలో హెచ్‌ఎం లోకేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి పది మంది ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ వెంకటరెడ్డి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎంపీపీకి ఎంపీ పరామర్శ



ఎంపీపీ అమరేంద్రను పరామర్శిస్తున్న ఎంపీ నిమ్మల

చెన్నేకొత్తపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సీకే పల్లి ఎంపీపీ అంకే అమరేంద్రను ఎంపీ నిమ్మల కిష్టప్ప పరామర్శించారు. శంషాబాద్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. దీంతో బుధవారం సీకే పల్లికి వచ్చిన ఎంపీ నిమ్మల ఆయన ఇం టికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంకే ఆంజనేయులు, రమేశ్ పాల్గొన్నారు.

రైతు సమస్యలపై సీపీఎం ధర్నా

కనగానపల్లి: రైతులు, కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం రైతుసంఘం నాయకులు ధర్నా చేపట్టారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం రైతులతో కలిసి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న మాట్లాడుతూ..బీజేపీ, టీడీపీ మూడేళ్ల పాలనలో ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సుధామణికి అందజేశారు.




నియోజకవర్గ సమన్వయకర్త అశోక్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న బుక్కరాయసముద్రం, గార్లదిన్నె టీడీపీ నాయకులు

నిరాడంబరంగా అశోక్ జన్మదిన వేడుకలు

శింగనమల: శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ శమంతకమణి తనయుడు బలపనూరు అశోక్ జన్మదిన వేడుకలు బుధవారం నిరాడంబరంగా జరిగాయి. మొదట అశోక్ కేక్ కట్‌చేసి తల్లికి, సోదరి ప్రభుత్వ విప్ యామినీబాలకు తినిపించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎమ్మెల్సీ నివాసం వద్ద తెలుగు తమ్ముళ్లు, ప్రజాప్రతినిధులు భారీగా వచ్చి అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు డేగల కృష్ణమూర్తి, మసూల చంద్రమోహన్, రవీంద్రారెడ్డి, దండు విజయ్ కుమార్, డీలర్ల సంఘం అధ్యక్షుడు గుత్తిరెడ్డి అమర్‌నాథ్‌రెడ్డి, నాగేంద్ర, దాసరి గంగాధర్, ఈడిగ శ్రీనివాసులు, చంద్రాయుడు సూర్యప్రతాప్‌రెడ్డి కేక్ కట్‌చేయించి గజమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. శింగనమల మండల మాజీ అధ్యక్షుడు అమ్మలదిన్నె చితంబర దొర, దండు శ్రీనివాసులు, గుత్తా అదినారాయణ, మారుతి నాయుడు, గుర్రం లక్ష్మీనారాయణ, కొట్టాల సురేష్, రహంతుల్లా, వెంకటరమణ, వెంకటరాముడు శుభాకాంక్షలు తెలిపారు. సలకం చెరువు విద్యాకమిటీ చైర్మన్ ఈడిగ శ్రీనాథ్, నాగలింగ, బాలరాజు, నార్పల మండలం నాయకులు నాగప్రసాద్, నెట్టికంటి చెన్నయ్య, ప్రతాప్, పెద్దిరెడ్డి, అనంత చౌదరి, రాఘవరెడ్డి, జిలాన్, భాస్కర్‌రెడ్డి, సాధిక్ వలి, నాగభూషణం, ఎర్రిస్వామి, బండి పరుశురాం, కొండయ్య, పుల్లయ్య, రమేష్, నాగేంద్ర, ముంతా వెంకటేశ్, ఓబిలేసు, సంజీవరాయుడు, రాజశేఖర్ యాదవ్, ఓబిలేసు నాయుడు, ఎంపీటీసీ కుళ్లాయప్ప, అనిల్ కుమార్, శంకర్, గరుడు రాజశేఖర్‌రెడ్డి, నల్లయ్య, సీ వెంకటేశ్, అనంతయ్య, ఫక్రుద్దీన్, ప్రకాశ్, శంకర్, సైపుల్లా, ఖాదర్ వలి స్వీట్స్, పూలమాలలతో సత్కరించారు.



అశోక్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న యల్లనూరు మండల నాయకులు

నియోజకవర్గం అభివృద్ధికి కృషి : అశోక్

శింగనమల నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని సమన్వకకర్త బలపనూరు అశోక్ తెలిపారు. జన్మదినం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ యామినీబాల, ఎమ్మెల్సీ శమంతకమణి చొరవతో నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు.

బుక్కరాయసముద్రంలో : నియోజవర్గ సమన్వయకర్త బలపనూరు అశోక్ జన్మదిన వేడుకలు టీడీపీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం అనంతపురంలోని ఆయన ఇంటి వద్ద ఉదయాన్నే కార్యకర్తలు తెచ్చిన భారీగజమాలతో విప్ యామినీబాల, ఎమ్మెల్సీ శమంతకమణి, యువనేత అశోక్‌లకు వేశారు. అనంతరం 50 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యాక్షులు డేగల క్రిష్ణమూర్తి, కన్వీనర్లు అశోక్, గుత్తాఆదినారాయణ, ఎర్రినాగప్ప, బాలరంగయ్య, చితంబరదొర, కుళ్లాయిరెడ్డి, ఎస్ నారాయణస్వామి, పర్వతినేని శ్రీధర్‌బాబు, సుదర్శన్ నాయుడు, రాంభూపాల్ రెడ్డి, దాసరి గంగాధర్ పాల్గొన్నారు.

గార్లదిన్నె: ఎమ్మెల్సీ పామిడి శమంతకమణి తనయుడు బలపనూరు ఆశోక్ జన్మదిన వేడుకలను స్థానిక టీడీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి పలువురికి పంచారు. అనంతరం అనంతపురంలోని ఎమ్మెల్సీ నివాసంలో ఆశోక్‌కు పూలమాలలు, పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జయరాం, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌నాయుడు, గేటుక్రిష్ణారెడ్డి, గుత్తాబాలకృష్ణ, పాండు, కిష్టయ్య, ఈశ్వరయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పుట్లూరులో : నియోజకవర్గ టీడీపీ నాయకుడు అశోక్ జన్మదిన వేడుకలు మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు అశోక్‌కు పూలమాలలు వేసి కేక్ కట్‌చేయించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలరంగయ్య, సుదర్శన్‌నాయుడు, శివశంకర్‌రెడ్డి, చంద్ర, నారాయణరెడ్డి, రంగనాథరెడ్డి, నాగేశ్వరరెడ్డి, బాలాపురం ఓబుళనాయుడు, రమణ, పవన్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, వైకుంఠం లక్ష్మయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

1.5 టీఎంసీల నీరు ఇవ్వండి

ఇన్‌చార్జి మంత్రికి విజ్ఞప్తి చేసిన విప్

బుక్కరాయసముద్రం : వరుస కరువులతో మూడేళ్లుగా హెచ్చెల్సీ ఆయకట్ట భూమి బీడుగా ఉందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తమ వాటా 1.5 టీఎంసీల నీరును విడుదల చేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి దేవినేని ఉమామహేశ్వరావుకు విప్ యామినీబాల, డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కుళ్లాయిరెడ్డి, ఆయకట్ట అధ్యక్షులు కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. బుధవారం అనంతపురంలో మంత్రిని కలిసి నియోజకవర్గంలోని హెచ్చెల్సీ కాలువ కింద ఉన్న ఆయకట్టు భూమికి సాగునీరు విడుదల చేయాలని కోరారు. వీటితో పాటు తాగునీటి అవసరాల నిమిత్తం 22 చెరువులకు నీటిని విడుదల చేయాలని కోరారు. మంత్రి స్పందిస్తూ ప్రస్తుతం తుంగభద్ర డ్యాంలో 64 టీఎంసీలు నీరు ఉందని ఇంకా పెరిగే అవకాశం ఉందని, తప్పకుండా ఆయకట్ట భూమికి సాగునీరు విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్చెల్సీ అయకట్ట అధ్యక్షుడు బాలక్రిష్ణ, కిష్టప్ప, పెద్దిరెడ్డి, సోముశేఖర్, గోపాల్ నాయుడు, దండు శ్రీనివాసులు, మనోహర్‌నాయుడు, ఆలం వెంకటనారాయణ, రమణారెడ్డి, సత్యం, పామరాయి రఘు పాల్గొన్నారు

నేడు పంచాయతీ రూముల వేలం

గార్లదిన్నె: మండల కేంద్రంలోని పంచాయతీ రూములను గురువారం వేలం వేస్తున్నట్లు కార్యదర్శి ముత్యాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు సంవత్సరాలకు ఒక్కసారి రూమలుఉ వేలం వేస్తామన్నారు. 31వ తేదీన వేలం నిర్వహిస్తున్నామన్నారు. 10 రూములు ఉండగా అందులో ఒకటి ఎస్సీకి, 9 ఎవరైనా పాడుకోవచ్చన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.1000 ఎంట్రీ ఫీజు చెల్లించి, రూ.20వేలు డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. రూం దక్కించుకున్న వారు మూడు నెలలకు సంబంధించిన అద్దె ముందే చెల్లించాలన్నారు. ఆసక్తిగల వారు మధ్యాహ్నం 1 గంటలోపు ఎంట్రీ ఫీజు, రూ.20వేలు డిపాజిట్ చేయాలని సూచించారు.

రైతు సదస్సును వియవంతం చేయండి

గార్లదిన్నె : రైతు సమస్యలు, ఆయకట్టు నీటివాటాపై గురువారం గార్లదిన్నెలో నిర్వహించే రైతు సదస్సుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సీపీఐ జిల్లా సభ్యుడు ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ఎంపీఆర్ ప్రాజెక్టుకింద ఆయకట్టుకు హెచ్ఎల్సీ నీరు విడుదల చేయలేదన్నారు. దీంతో భూములకు సాగునీరందక బీళ్లుగా మారాయన్నారు. సదస్సుకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

శింగనమలలో : గార్లదిన్నెలో గురువారం జరిగే రైతు సదస్సుకు రైతులు, సీపీఐ కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని మండల కార్యదర్శి చెన్నప్ప యాదవ్ కోరారు. హెచ్చెల్సీ ఆయకట్టుకు హంద్రీనీవా నుంచి కృష్ణా జలాలను కేటాయించాలనే డిమాండ్‌పై సదస్సును ఏర్పాటు చేశామన్నారు.

మండల సమాఖ్య అధ్యక్షురాలిగా లక్ష్మీదేవి

గార్లదిన్నె: మండల సమాఖ్య అధ్యక్షురాలిగా జంబులదిన్నె గ్రామానికి చెందిన లక్ష్మీదేవిని ఎంపీక చేశారు. బుధవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో వార్షిక మహాసభ నిర్వహించారు. కార్యక్రవనిఇకి జిల్లా సమాఖ్య ఉపాధ్యక్షురాలు దిల్‌షాద్ హాజరయ్యారు. ఆమె ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షురాలిగా లక్ష్మీదేవి, కార్యదర్శిగా శశికళ, కోశాధికారిగా నల్లమ్మ, ఉపాధ్యాక్షురాలిగా శాంతమ్మ, సహాయ కార్యదర్శిగా షాబీరా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏసీ నాగరాజు, ఏపీఎం ఈశ్వరయ్య, ఈసీ మెంబర్లు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

హెచ్చెల్సీ ఆయకట్టుకు నీరు విడుదల చేయాలి

బుక్కరాయసముద్రం : ఈ ఏడాది హెచ్చెల్సీ కాలువ కింద ఉన్న ఆయకట్టుభూమికి సాగునీరు విడుదల చేయాలని నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సీపీఐ కార్యదర్శి నారాయణస్వామి డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ నేతలు కాలువ నీటిని విడుదల చేయాలని కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో బండల రామాంజి, కర్ణా చిన్న తిరుపతయ్య పాల్గొన్నారు.

రైతుల వలసలు నివారించాలి

పుట్లూరు : రైతుల ఆత్మహత్యలను, వలసలను ప్రభుత్వం నివారించాలని రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులు పంటలకు పెట్టిన పెట్టుబడులు రాక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని చెప్పి ఇంతవరకు పూర్తిగా చేయలేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలు జీవో 421 ప్రకారం 14 రకాల పత్రాలను సమర్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 14పత్రాలను సమర్పించలేక, ఎక్స్‌గ్రేషియా రాక వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ డిమాండ్లపై సెప్టెంబర్ 4, 5 తేదీల్లో జిల్లా వ్యవసాయ కార్యాలయాల ముందు ధర్నా చేస్తున్నామని, రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు బాలగుర్రయ్య, చిన్నగుర్రప్ప, రామమునిరెడ్డి, రామాంజినేయులు, సూరి, వెంకటనారాయణ పాల్గొన్నారు.

గిడ్డంగి నిర్మాణ పనులు వేగవంతం చేయండి



వ్యవసాయ గోడౌన్ నిర్మాణపు పనులును పరిశీలిస్తున్న జేసీ-2

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న వ్యవసాయ గిడ్డంగి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జేసీ-2 ఖాజామెహిద్దీన్ సంబంధించిన శాఖ అధికారులు, క్రాంట్రాకర్‌ను ఆదేశించారు. బుధవారం గిడ్డంగి నిర్మాణ పనులను ఆయన తనిఖీ చేశారు. సెప్టెంబర్ 15లోగా పూర్తి చేయాలని క్రాంటాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఏఓ చిన్నమ్మ, రెవెన్యూ అధికారలు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ కేంద్రాన్ని జేసీ-2 పరిశీలించారు. వ్యవసాయ కార్యాలయంలో స్టాక్ రిజస్టర్‌ను పరిశీలించారు.

సైలేజ్ గడ్డిని పెంచుకోండి : ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులున్న దృష్ట్యా ప్రతి రైతు సైలేజ్ గడ్డిని పెంచుకోవాలని జేసీ-2 ఖాజామెహిద్దీన్ రైతులకు సూచించారు. బుధవారం రైతు అశోక్ కూమార్ తోటలో సాగు చేసిన సైలేజ్ గడ్డి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రైతులు సైలేజ్ గడ్డిని సాగు చేసుకుంటే పశుగ్రాసం కొరత ఉండదన్నారు. మండలంలో ఎంత మంది రైతులు ఉన్నారని సబ్సిడీ కింద ఎంత మంది తీసుకున్నారని నివేదిక ఇవ్వాలని పశుసంవర్ధక శాఖ జేడీ సన్యాసిరావు, ఏడీ రామచంద్రారెడ్డిని ఆదేశించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి రాధిక పాల్గొన్నారు.

గణపయ్యకూ నీటి కరువు!

చెరవుగట్టునే వినాయక విగ్రహాలు

శింగనమల: విజ్ఞానాన్ని ప్రసాదించే వినాయకుడికి నీటి కష్టాలు తప్పలేదు. శింగనమల చెరువులో మంగళవారం రాత్రి జరిగిన నిమజ్జనాల్లో అరకొర నీటిలో నిమజ్జనం చేయడంతో వినాయకుడు ఒడ్డునే తేలుతున్నాడు. అనంతపురం నుంచి దాదాపు 8 అడుగులకుపైగా ఉన్న వెయ్యి విగ్రహాలు చెరువులో నిమజ్జనం చేశారు. చెరువులో మూడు, నాలుగు అడుగుల లోతు నీరు ఉండటంతో 8 అడుగులు విగ్రహాలు తేలుతున్నాయి. నిమజ్జనం కోసం నాలుగు క్రేన్లు ఏర్పాటు చేశారు. మంగళవారం మధ్యాహ్నం నుంచి బుధవారం తెల్లవారుజామున వరకు నిమజ్జనం కొనసాగింది. తెల్లవారుజామున అధిక సంఖ్యలో పెద్దవిగ్రహాలు రావడంతో మత్స్యకారులు, అగ్నిమాపక సిబ్బంది వారివెంట ఉండి నిమజ్జనం చేశారు. ఎక్కువ విగ్రహాలు కావడంతో క్రేన్ల సహాయంతో గట్టు చివరిభాగంలోనే వేశారు. దీంతో నిమజ్జనం వద్ద విగ్రహాలు గుట్టలు గుట్టలుగా ఉన్నాయి.




రోడ్డుపక్కన వదిలేని విగ్రహం, చెరువు గట్టునే ఉన్న విగ్రహాలు

ఆంధ్రజ్యోతి

4

తాడిపత్రి

గురువారం 31, ఆగస్టు 2017

● తాడిపత్రి ● తాడిపత్రి రూరల్ ● యాడికి ● పెద్దపప్పూరు ● పెద్దవడుగూరు

అన్ని గ్రామాలకు విత్తన పంపిణీ

తాడిపత్రిరూరల్ : తాడిపత్రి వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని తాడిపత్రి, పెద్దపప్పూరు, పుట్లూరు, యల్లనూరు, నార్పల మండలాలన్నింటిలోను వ్యవసాయ కార్యాలయాల్లో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ చేస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఏడీఏ రవీంద్ర తెలిపారు.

ఉపాధినివ్వని సబ్సిడీ రుణాలు

- గత ఏడాదివి అందించిన బ్యాంకర్లు
- బ్యాంకుల చుట్టూ లబ్ధిదారుల ప్రదక్షిణలు
- ఈ ఏడాది 202 యూనిట్లు మంజూరు



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంకు అధికారులు

యాడికి : చదువుకుని నిరుద్యోగులుగా ఉన్నవారికి చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేసి స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తోంది. స్థానిక బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది వల్ల ఏడాదైనా ఇంతవరకు రుణాలు చేతికి అందడంలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. ప్రతిఏడాది క్రెడిట్‌క్యాంపులు నిర్వహించి అర్హులైనవారికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీతో రుణాలు అందచేయాల్సి ఉంది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి మండలంలోని ఎస్సీలకు 29యూనిట్లు, బీసీలకు 66, కాపులకు 39, మైనార్టీలకు 9, ఎస్టీలకు 4యూనిట్లను మంజూరుచేశారు. ఈ యూనిట్లకు జన్మభూమి కమిటీవారు అర్హులను ఎంపికచేసి సంబంధిత కార్పొరేషన్లకు లబ్ధిదారుల వివరాలను పంపారు. అక్కడి నుంచి వారి ఖాతాల్లో సబ్సిడీ మొత్తం జమ అయింది. బ్యాంకు మేనేజర్లు బ్యాంకు రుణాలను అందచేయాల్సి ఉంది. కానీ ఏడాదైనా ఇంతవరకు లబ్ధిదారులకు రుణాలు చేతికి అందలేదు. దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వలేదన్న చందంగా సంబంధిత కార్పొరేషన్ల వారు సబ్సిడీ మొత్తాన్ని జమచేసి మూడు నెలలు కావస్తున్నా బ్యాంకు మేనేజర్లు మాత్రం లబ్ధిదారులను తిప్పుకుంటున్నారు. సంవత్సరం క్రితం ఇంటర్వ్యూలు నిర్వహించినా ఇప్పటివరకు రుణాలు చేతికందలేదు. ఈ ఏడాది మళ్లీ 202 యూనిట్లు మంజూరయ్యాయి. మంగళ, బుధవారాల్లో 1800మందికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. వారికైనా సకాలంలో రుణాలు అందచేస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా ఉంది. లబ్ధిదారులు బ్యాంకుల వద్దకు వెళ్లినపుడు క్రాప్ రుణాలు ఇవ్వాలని ఆగస్టు మొదటి వారం వరకు కుంటిసాకులు చెప్పారు. తర్వాతైనా రుణాలు ఇస్తారేమోనని లబ్ధిదారులు ఎదురుచూసినా వారికి ఇంతవరకు రుణాలు అందచేయలేదు. రాయలచెరువు సిండికేట్ బ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారు రుణాలు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తంచేశారు. కానీ యాడికి సిండికేట్ మేనేజర్ ఇంతవరకు రుణాల లబ్ధిదారులకు సరైన సమాధానం చెప్పడంలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు సబ్సిడీ రుణాలను మంజూరు చేసేలా చర్యలు తీసుకొని నిరుద్యోగుల స్వయం ఉపాధికి సహకరించాలని పలువురు కోరుతున్నారు.

అనారోగ్యంతో విద్యార్థి మృతి

యల్లనూరు : మండలంలోని వెన్నపూసపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విజయ్ అనారోగ్యంతో మృతిచెందినట్లు హెడ్మాస్టర్ పరమేశ్వరరెడ్డి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం విద్యార్థి మృతిచెందిన వార్త తెలియగానే తోటి విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కలిసి దుగ్గుపల్లికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించినట్లు ఆయన తెలిపారు.

దోమల నివారణకు ఫాగింగ్

గార్లదిన్నె: మండల కేంద్రంలో బుధవారం రాత్రి దోమల నివారణకు పంచాయతీ సిబ్బంది ఫాగింగ్ చేశారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు చేపట్టామని పంచాయతీ కార్యదర్శి ముత్యాల్‌రెడ్డి తెలిపారు.

నాణ్యమైన ఎరువులను విక్రయించాలి

గార్లదిన్నె: రైతులకు నాణ్యమైన ఎరువులను విక్రయించాలని ఎరువుల దుకాణ యాజమానులకు వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి సూచించారు. బుధవారం స్థానిక వరసిద్ధి వినాయక షాపు, బాలజీ ఆగ్రోఏజెన్సీ, గురుఆగ్రో ఏజెన్సీ, కోరమండల్ ఎరువు దుకాణాల్లో ఎరువులను ఆయన పరిశీలించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

గార్లదిన్నె: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీహెచ్‌ఓ నాగరాజు సూచించారు. బుధవారం మండల పరిధిలోని కేశవాపురం, ముంటిమడుగు గ్రామాల్లో వైద్యాధికారులు పర్యటించారు. సీహెచ్‌ఓ మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రకాష్, వైద్య సిబ్బంది ధనుంజయ, శివానంద, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

యల్లనూరు : మండలంలోని జంతలపల్లి క్రాస్ వద్ద ఆటోను కారు ఢీకొనడంతో సోమశేఖర్‌నాయుడు(23), ఆటో డ్రైవర్ తీవ్ర గాయాలయ్యాయి. నీర్జాంపల్లి వైపు నుంచి ఆటో వస్తుండగా.... పులివెందుల నుంచి వెళ్తున్న కారు ఢీకొంది. ప్రమాదంలో ఆటో డ్రైవర్ మునీంద్రకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరిని చికిత్స నిమిత్తం పులివెందుల ఆస్పత్రికి తరలించారు. అయితే సోమశేఖర్‌నాయుడు పరిస్థితి విషమంగా ఉంది.

విద్యార్థులకు ఐడెంటిటీ కార్డుల పంపిణీ

తాడిపత్రిరూరల్ : మండలంలోని పెద్దపొలమడ గ్రామంలో ఉన్న ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో బుధవారం దాత లలితా మెగామాల్ విష్ణువర్ధన్‌రెడ్డి 115 మంది విద్యార్థులకు రూ.10వేల విలువచేసే బెల్టులు, ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ నాగరాజు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులతో, పచ్చదనం పరిశుభ్రతతో, క్రమశిక్షణకు మారుపేరుగా కొనసాగుతోందన్నారు. ప్రధానోపాధ్యాయుడు హరినారాయణరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులు, బెల్టులు ఇవ్వడం అభినందించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ జ్ఞానప్రసూనాంబ, మాజీ ఉపసర్పంచ్ వెంకటరాముడు, ఉపాధ్యాయులు సూర్యనారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృపావతి, హబీబ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

గోపాల మిత్రల వినూత్న నిరసన

అనంతపురం కలెక్టరేట్ : తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ... గోపాల మిత్రలు వినూత్న నిరసన తెలిపారు. పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట గోపాల మిత్రలు చేపట్టిన ధర్నా కార్యక్రమం బుధవారం 12వ రోజు కొనసాగింది. ఇందులో భాగంగా పశుసంవర్ధక శాఖ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు మూకటి చేతపట్టుకొని భిక్షాటన చేస్తూ గోపాల మిత్రలు నిరసన తెలిపారు. తమను గత ఏడాది నిర్దాక్షిణ్యంగా తొలగించడం వల్ల తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ... జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ప్రజాప్రతినిధులు తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని జేడీకి ఆదేశాలు జారీ చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఆ మేరకు సంబంధిత అధికారులు గత ఏడాది తొలగించిన 67 మందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు.

ఉచిత నేత్ర వైద్యశిబిరానికి స్పందన

యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామంలో లయన్స్, లియోక్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్రవైద్యశిబిరానికి మంచి స్పందన లభించింది. బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్యులు 400మందికి నేత్ర వైద్యపరీక్షలు నిర్వహించి అందులో కళ్లలో శుక్లాలు, పొర, దృష్టి లోపం ఉన్న 200 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారిని ఉచితంగా బెంగళూరుకు తీసుకెళ్లి శస్త్రచికిత్సలు చేయించి తిరిగి స్వగ్రామానికి చేరుస్తామని నిర్వాహకులు తెలిపారు. నేత్ర వైద్యశిబిరానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎంపీపీ రంగయ్య నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు రమేష్, సూర్యనారాయణ, రంజిత్‌కుమార్, రవిప్రసాద్, టీడీపీ నాయకులు నాగమునిరెడ్డి పాల్గొన్నారు.

పెద్దపప్పూరులో : మండలంలోని దేవునుప్పలపాడు గ్రామంలో బుధవారం వైద్యాధికారి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి వ్యక్తికి వైద్యపరీక్షలు నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వైద్యసిబ్బంది ఆయా రోగులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా ఉండడం వల్ల దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని, వివిధ రకాల అంటువ్యాధులు టైఫాయిడ్, మలేరియా, డెంగీ లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. దోమతెరలు తప్పక వాడాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-15, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : ఆనందో బ్రహ్మ (సెల్ ఫోన్ :08558222772), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: వీఐపీ2 (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: అర్జున్‌రెడ్డి (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: వివేకం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.150, స్కిన్‌లెస్ చికెన్ : 170, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 350 హెచ్‌పీ గ్యాస్ : 335

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి గురువారం ప్రజలకు అందుబాటులో ఉండరు.

ఘనంగా గణేష్ విగ్రహాల నిమజ్జనం

నార్పల : మండల కేంద్రంలోని రైస్‌మిల్, మరో మూడు కాలనీల్లో ఉన్న విగ్రహాలను బుధవారం ఘనంగా నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రాంప్రసాద్, టీడీపీ నాయకులు డొక్కా కృష్ణ, చిలమకూరి విజయ్‌భాస్కర్, మిషన్ కిష్టా, వజీర్‌వలి, బారిక సుబ్బు పాల్గొన్నారు.

విషరహిత కూరగాయల దుకాణం ప్రారంభం

నార్పల : స్థానిక సంత బజారులో బుధవారం నార్పల న్యాచురల్ ఫార్మర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో విషరహిత కూరగాయల దుకాణాన్ని బుధవారం ప్రారంభించారు. సొసైటీ సభ్యులు బంగి విజయ్, తిరుపతయ్య మాట్లాడుతూ ఆవు పేడతో చేసిన ఎరువులు వాడి పండించిన కూరగాయలు మాత్రమే విక్రయిస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు ఈడిగ రాధ, శివశంకర్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎస్‌ఐ పర్యటన

నార్పల : మండలంలోని నడిమిదొడ్డి, గూగూడు, రంగాపురం, నరసాపురం గ్రామాలలో బుధవారం ఎస్‌ఐ రాంప్రసాద్ పర్యటించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ఎవరూ గొడవలజోలికి వెళ్లకుండా కలిసిమెలిసి ఉండాలన్నారు. ఏదైనా సమస్య వస్తే సామరస్యంగా పరిష్కరించుకోవాలని, వ్యక్తిగత కక్షలుజోలికి వెళ్లకూడదన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు రామచంద్రారెడ్డి, ప్రవీణ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు

గార్లదిన్నె: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైందని ఎంఈఓ చంద్రానాయక్ పేర్కొన్నారు. కోటంక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, ఫిజికల్ అసిస్టెంట్ సుదర్శన్ ఇటీవల బదిలీ అయ్యారు. బుధవారం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు వారికి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచు పెద్దక్క, ఎంపీటీసీ అనిత, ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఓబుళపతి, గ్రామ పెద్దలు సుబ్రహ్మణ్యం, తాతిరెడ్డి, యల్లారెడ్డి, రామలింగారెడ్డి, పాఠశాల చైర్మన్ వెంకటరాముడు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

శింగనమల: మండలంలో బుధవారం రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేసినట్లు ఏఓ సత్యనారాయణ తెలిపారు. అలసందలు, పెసర, జొన్న విత్తనాలు ఉచితంగా అందించామన్నారు. కార్యక్రమంలో శైలజ, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

తాగునీరు ఇవ్వండి

తాడిపత్రిరూరల్ : మూడేళ్లుగా తాగునీటి ఎద్దడితో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బుధవారం కలెక్టరేట్ వద్ద 200మంది రైతులు ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దేవినేని ఉమా వద్దకు వెళ్లి తమ గోడు వెళ్లబోసుకున్నారు. మూడు సంవత్సరాల నుంచి తుంగభద్ర నుంచి నీరు రాకపోవడంతో మండల ప్రజలు తీవ్ర నీటిఎద్దడి ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి సానుకూలంగా స్పందించి ఈసారి ముందుగా తాడిపత్రి మండల వాసులకే నీటిని వదలడానికి ప్రయత్నిస్తానన్నారని మార్కెట్‌యార్డు వైస్‌చైర్మన్ యుగంధర్ తెలిపారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తంచేశారు.

నేడు కౌన్సిల్ సమావేశం

తాడిపత్రిటౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణ తెలిపారు. ఉదయం 11.45గంటలకు జరగనున్న సమావేశానికి సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీల సమావేశం

యల్లనూరు : మండలకేంద్రంలోని నరసింహస్వామి దేవాలయంలో బుధవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీల సమావేశాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణి ఏర్పాటుచేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటుపరం చేయనుందన్నారు. దీంతో అనేకమంది మహిళలు ఉపాధి కోల్పోతారన్నారు. కాంట్రాక్టర్ల ద్వారా అందిస్తున్న కోడిగుడ్లు నాణ్యంగా లేవని, నేరుగా ఏజెన్సీలకే ఇవ్వాలని తెలిపారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థుల ర్యాలీ


ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

తాడిపత్రిటౌన్ : జీవోనెం.64ను రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జేసీడీర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు సర్కిల్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు బ్యానర్లు చేతబట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. జీవోనెం.64ను తక్షణమే రద్దుచేసి జీవో నెం.16ను యథాతథంగా అమలుచేయాలన్నారు. జీవోనెం.64 వల్ల మన రాష్ట్రంలోని వ్యవసాయ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఉద్యోగాల్లో నష్టం కలుగుతుందన్నారు.

మురుగుకాలువల్లో పూడికతీత


మట్టిని చదును చేస్తున్న కార్మికులు

పెద్దవడుగూరు : మండలకేంద్రంలోని తాగునీటి ట్యాంకు సమీపంలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీని ప్రభుత్వ నిధులతో సర్పంచ్ మాధవి పూడికతీత పనులు చేపట్టారు. తాగునీటి పరిసర ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా ముందస్తుగా గుంతలు ఉన్న లోతట్టు ప్రాంతాల్లో మట్టిని తోలించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున డ్రైనేజీ వ్యవస్థ ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపడతామన్నారు.

ట్రాన్స్‌పోర్టు యజమాని మృతికి సంతాపం

యాడికి : మండలంలోని రాయలచెరువు గ్రామానికి చెందిన రమేష్‌రెడ్డి అనే లారీ ట్రాన్స్‌పోర్టు యజమాని మంగళవారం రాత్రి రోడ్డుప్రమాదంలో మృతిచెందిన విషయం విదితమే. ఇతని మృతికి ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి, ఎంపీపీ రంగయ్య, పలువురు పారిశ్రామికవేత్తలు, ఎంవీఐ శివప్రసాద్, కరుణసాగర్‌రెడ్డి నివాళులర్పించారు.

ఉచిత వైద్య శిబిరం

సీ మట్లగొంది (శింగనమల): మండలంలోని సీ మట్లగొంది గ్రామంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు తరిమెల పీహెచ్‌సీ వైద్యుడు రమణానాయక్ తెలిపారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు అధికమవుతున్నాయని, వాటిని నివారించేందుకు అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లి, తొట్టెల్లో నీటిని తొలగించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, శివప్రసాద్, వెంకటరమణ, సరోజమ్మ పాల్గొన్నారు.


యాడికిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంకు అధికారులు, వేచి ఉన్న లబ్ధిదారులు

సబ్సిడీ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

తాడిపత్రిరూరల్ : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు, వికలాంగులకు రుణాల మంజూరు కోసం కర్ణాటక బ్యాంకు, సిండికేట్ బ్యాంకుల పరిధిలోని వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. చల్లవారిపల్లి, బొందలదిన్నె, వంగనూరు, కొండేపల్లి, హుసేనాపురం, వీరాపురం, ఆలూరు, వెలమకూరు, బోడాయిపల్లి గ్రామాల వారికి ఇంటర్వ్యూలు చేశారు. గ్రామాల నుంచి బీసీ రుణాల కోసం 300 మంది, ఎస్సీలు 295, మైనార్టీలు 30, కాపులు 50 మంది హాజరై దరఖాస్తులు ఇచ్చారని ఎంపీడీఓ చలపతి తెలిపారు.

యాడికిలో : స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో బుధవారం రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. యాడికి సిండికేట్ బ్యాంకు పరిధిలోని వెయ్యి మంది దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రంగయ్య, ఎంపీడీఓ యోగానందరెడ్డి, సిండికేట్ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ నరసింహులు, కార్యదర్శులు గీత, ధనలక్ష్మి, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ శివయ్య, జూనియర్ అసిస్టెంట్ పురుషోత్తం పాల్గొన్నారు.

యల్లనూరులో : మండలంలో బుధవారం లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 420మంది హాజరైనట్లు ఎంపీడీఓ యాదవేంద్ర తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. 182యూనిట్లకు గాను 420మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. వెన్నపూసపల్లి, తిమ్మంపల్లి, యల్లనూరు ఆంధ్రాబ్యాంకు మేనేజర్లతో పాటు ఫీల్డు ఆఫీసర్లు హాజరయ్యారని తెలిపారు.

పట్టణంలో వాహనాల తనిఖీ

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని నంద్యాల రోడ్డులో బుధవారం ఎస్ఐ శివప్ప వాహనాలు తనిఖీ చేశారు. ఆర్సీలు, లైసెన్సులు, హెల్మెట్లు, రికార్డులు లేని, ట్రిపుల్ రైడింగ్ వెళుతున్న, పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్న ఆటోలు 31వాహనాలకు రూ.4,400 జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.


యాడికిలో వాహదారుడికి హెల్మెట్ అందజేస్తున్న ఎస్ఐ

యాడికిలో : మండలంలోని రాయలచెరువు గ్రామంలో బుధవారం ఎస్ఐ కత్తిశ్రీనివాసులు వాహనాలు తనిఖీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగినపుడు ప్రాణాలు కోల్పోయే అవకాశముందని అవగాహన కల్పించారు. హెల్మెట్ లేని వాహనదారులకు అపరాధరుసుం విధించి, ఆ డబ్బుతో హెల్మెట్లను అందచేశారు. మొత్తం 30మంది ద్విచక్రవాహనదారులకు హెల్మెట్లు అందించారు. ఎస్ఐతో పాటు పోలీసుసిబ్బంది వెంకటరాముడు, బాషా, రామయ్య, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన చెన్నై బృందం

తాడిపత్రిటౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయానికి బుధవారం చెన్నై నుంచి ఐఎస్ఓ బృందం వచ్చింది. మున్సిపల్ కమిషనర్ శివరామక్రిష్ణతో సమావేశమై పలు విషయాలు తెలుసుకున్నారు. ఐఎస్ఓ సర్టిఫికేషన్ కోసం వివరాల సేకరణ నిమిత్తం బృందం వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, మున్సిపాలిటీ కార్యకలాపాల గురించి తెలుసుకున్నారన్నారు. బృందం సభ్యులు ఉమాశంకర్, చలపతి, జయక్రిష్ణలతో పాటు మున్సిపల్ ఇంజనీర్ రాచయ్య, రసూల్, మేనేజర్ సాంబశివరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరసింహారెడ్డి, చాంద్‌బాషా, భరత్, నాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.


మున్సిపల్ అధికారులతో మాట్లాడుతున్న చెన్నై బృందం

మోడల్ స్కూల్‌ను పరిశీలించిన రాష్ట్ర కమిటీ మెంబర్లు

పుట్లూరు : మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌ను బుధవారం రాష్ట్ర కమిటీ మెంబర్లు ఓబులేసు, శ్రీనివాసులు పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని, భోజన వసతి గురించి ప్రిన్సిపాల్ లావణ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలపై ఆరాతీశారు. విద్యాబోధన, ఉత్తీర్ణతాశాతం తదితర విషయాల గురించి తెలుసుకున్నారు.

నేడు ఎంపీడీఓ పదవీ విరమణ సభ

నార్పల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీడీఓ జయచంద్రారెడ్డి పదవీ విరమణ సన్మానసభ నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డీ సాల్మన్ తెలిపారు. సభకు ప్రభుత్వవిప్ యామినీబాల, ఎమ్మెల్సీ శమంతకమణి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు, జడ్పీటీసీ ఆలం శిరీషా, ఎంపీపీ ఆకుల అరుణ, అధికారులు హాజరువుతారన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం


మాట్లాడుతున్న తహసీల్దార్ గోపాల్‌రెడ్డి

గార్లదిన్నె: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని నేరమని తహసీల్దార్ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఆదర్శపాఠశాలలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరీ ఆధ్వర్యంలో బాల్య వివాహలపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు తహసీల్దార్, ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సులోపు ఉన్న పిల్లలకు పెళ్లిళ్లు చేయరాదన్నారు. ఆడపిల్లలకు 10వ తరగతి తరువాత చదువు మాన్పించకుండా ఉన్నతచదువులు చదివించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బాస్కర్‌రెడ్డి, ఐసీడీఎస్ఐ, ఏఎస్ఐ శేషగిరి, ప్రిన్సిపాల్ పద్మజ పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రంలో : పది తర్వాత పిల్లలకు బాల్యవివాహాలు చేయరాదని తహసీల్దార్ రామక్రిష్ణయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, ఎంఈఓ గురుప్రసాద్ పాల్గొన్నారు. తహసీల్దార్, ఎంఈఓ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అనంతరమే ఆడపిల్లలకు వివాహాలు చేయలన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ నాగసత్య, ప్రధానోపాధ్యాయరాలు రమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణిశ్రీ పాల్గొన్నారు.

రైతుసేవలో రెవెన్యూ సదస్సు

పుట్లూరు : మండలంలోని కుమ్మనమల గ్రామంలో బుధవారం రైతుసేవలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పలు భూసమస్యలపై రైతులు ఇచ్చిన అర్జీలను అధికారులు స్వీకరించారు. అడంగళ్, భూమికొలతలు తదితర సమస్యలుంటే అర్జీలు ఇవ్వాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.


అర్జీలను పరిశీలిస్తున్న తహసీల్దార్

సినిమా గ్రేడ్

ఉరవకొండ

మల్లేశ్వరి	: జయ జానకి నాయక
వెంకటేశ్వర	: జయ జానకి నాయక
బాలాజీ	: వివేకం

రైతులకు జిప్సం పంపిణీ

వజ్రకరూరు: స్థానిక వ్యవసాయ కార్యాలయంలో బుధవారం ఏఓ మధుకర్ మండలంలోని వివిధ గ్రామాల రైతులకు బుధవారం ఉచితం గా జిప్పంను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 30 టన్నుల జిప్సం వచ్చిందన్నారు. వివిధ గ్రామాల్లో సాయిల్ హెల్త్‌కార్డు పొందిన రైతులు ఆధార్, పట్టాదారు పాసుపుస్తకాన్ని చూపి జిప్సం తీసుకెళ్లాలన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ


సభ్యత్వ కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రతాప్‌నాయుడు

విడపనకల్లు: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ కార్డులను పంచాయతీల వారిగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎంపీపీ ప్రతాప్‌నాయుడు మాట్లాడుతూ విడపనకల్లు మండలంలో 4,200 మందికి సభ్యత్వ కార్డులు వచ్చాయన్నారు. ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీల ద్వారా సభ్యత్వ కార్డులను పంపిణీ చేస్తామన్నారు.

కేశవ్‌కు అభిందనలు

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపొందడానికి తనవంతు కృషి చేసిన ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్‌ను టీడీపీ నాయకులు అభినందించా రు. నంద్యాలలో 15 రోజులు అక్కడే ఉండి గెలుపునకు కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సొసైటీ అధ్యక్షుడుభీమలింగప్ప, మండల టీడీపీ అధ్యక్షుడు బీడీ చిన్నమారయ్య, కాలువ మారయ్య, రమణ, నాగరాజు, వన్నప్ప, ఖాదర్‌బాషా, లక్ష్మిరెడ్డి, ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


చెక్ అందజేస్తున్న పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ: ప్రభుత్వం అందజేసే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆమిద్యాల గ్రామానికి చెందిన నాగలతకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన రూ. 1.50 లక్షల చెక్‌ను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓబన్న, తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలపై సీపీఎం ధర్నా

వజ్రకరూరు: రైతు సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద బుధవారం సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కన్వీనర్ విరుపాక్షి మాట్లాడుతూ మిస్‌మ్యాచ్ అయిన రైతుల వివరాలను ఉన్నతాధికారులకు పంపి ఇన్‌పుట్ సబ్సిడీ అందేలా చూడాలన్నారు. అనంతరం ఆర్‌ఐ సావిత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. రంగమ్మ, నారాయణ రెడ్డి, రామాంజినేయులు, వెంకటేశులు, అంజినమ్మ పాల్గొన్నారు.

విడపనకల్లు: ఉరవకొండ డివిజన్‌లోని అన్ని మండలాల రైతులకు న్యా యం చేయాలని సీపీఎం నియోజకవర్గ నాయకుడు రంగారెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాయలం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డీటీ చంద్రశేఖర్‌కు అందజేశారు. కార్యక్రమంలో తిమ్మయ్య, నాయకులు శివశంకర్, రామాంజినేయులు, నాగేంద్ర, పాల్గొన్నారు.

కేజీబీవీలో ఇంటర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

బెళుగుప్ప: స్థానిక కేజీబీవీలో ఇంటర్ కళాశాల ఏర్పాటుకు ఎమ్మెల్సీ ప్రత్యేక చొరవ చూపారని టీడీపీ నాయకులు తెలిపారు. బుధవారం వారు 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ మండలంలో జూనియర్ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. దీంతో ఎమ్మెల్సీ కేశవ్ ఈ సమస్యను మం త్రి గంటా దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్థానిక టీడీపీ నాయకులు ఉమామహేశ్వరనాయుడు, మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, వైస్ ఎంపీపీ తిమ్మప్ప, పెద్ద తిప్పయ్య, మురళి కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీని నష్టాల నుంచి గట్టెక్కిస్తాం

ఉరవకొండ: ఆర్టీసీని నష్టాల నుంచి గట్టెక్కించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రీజినల్ మేనేజర్ (ఆర్ఎం) చిట్టిబాబు పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపోను ఆయన బుధవారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీని రీజియన్ పరిధిలో ఆగస్టులో రూ. 3 కోట్ల నష్టం వచ్చిందన్నారు. గతంలో కంటే ఆర్టీసీలో 50 శాతం నష్టాలు తగ్గాయన్నారు. సమావేశంలో డీఓ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

108 సేవలపై ఎన్‌సీసీ విద్యార్థులకు అవగాహన


ప్రమాదంలో గాయపడ్డవారిని ఎలా తరలించాలన్న అంశంపై వివరిస్తున్న 108 సిబ్బంది

కూడేరు: మండలంలోని ఎన్‌సీసీనగర్‌లో 108 సేవలపై ఎన్‌సీసీ విద్యార్థుకు అవగాహన కల్పించారు. బుధవారం క్యాంపులో 108 ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ అంజన్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ శివప్రసాద్, అశోక్ కుమార్, ఫైలెట్ మణి, ఈఎంటీ నాగేంద్ర పాల్గొన్నారు. 28 ఆంధ్ర బాలిక బెటాలియన్ కమాండెంట్ కల్నల్ మధుసుధన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రోడ్డు ప్రమాదాలు, ఫైర్, కరెంట్ తదితర ప్రమాదాల్లో గాయపడ్డ వారిని ఎలా రక్షించాలో డెమో ద్వారా తెలిపారు. ఎన్‌సీసీ క్యాంపు కర్నూల్, అనంతపురం జిల్లాలకు చెందిన విద్యార్థులు, ఎన్‌సీసీ మేజర్ పీవీ శివయ్య, లెఫ్‌నెంట్ భాస్కర్‌రెడ్డి, ఆఫీసర్ రఘుపతి , నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి : విశ్వ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

ఉరవకొండ: వైసీపీ అధ్యక్షుడు జగన్ ప్రకటించిన నవరత్నాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని వీరశైవ కల్యాణ మండపంలో వైసీపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాల పథకాలు రాబోయే రోజుల్లో పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపుతాయన్నారు. త్వరలో జగన్ చేపట్టబోయే పాదయాత్ర ద్వారా పార్టీకి మరింత బలం చేకూరుతుందన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు నిరమ్మ, లలితమ్మ, ఎంపీపీ వెంకటమ్మ, ఆ పార్టీ నాయకులు ఆశోక్, తేజోనాథ్, సుంకన్న, గోవిందు, మండల కన్వీనర్లు జయేంద్రరెడ్డి, రాజశేఖర్, నరసింహులు, బసన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మందకొడిగా హౌసింగ్ జియోట్యాగింగ్

బెళుగుప్ప: గ్రామాల్లో హౌసింగ్ జియో ట్యాగింగ్ కార్యక్రమం మందకొడిగా కొనసాగుతోంది. పంచాయతీ వనరులను తెలుసుకునేందుకు సులభతరంగా ధ్రువీకరణ పత్రాలను అందించేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. ఆధార్ నెంబర్‌తో అనుసంధానించి ప్రతి ఇంటి విస్తీర్ణం, వాటి విలువ, తదితర విషయాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. మండల వ్యాప్తంగా 9,600గృహాలు ఉండగా, ఇప్పటివరకు 30శాతం మాత్రమే జియోట్యాగింగ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని పూర్తి చేస్తే ఆ ఇంటిపై య జమానికి పూర్తి హక్కు ఉండేలా ధ్రువీకరణ పత్రాలను అందిస్తామని ఈఓఆర్డీ శ్రీనివాసులు తెలిపారు.

'విద్యా, వైద్యానికి పెద్దపీట వేసిన ఆరో పీఠాధిపతి'

ఉరవకొండ: గవిమఠం ఆరవ పీఠాధిపతి విద్యా, వైద్యానికి పెద్ద పీట వేశారని గవిమఠం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వామి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరవ పీఠాధిపతి విగ్రహ 14వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలువేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆర వ పీఠాధిపతి ఆసుపత్రికి, పాఠశాలకు గవి మఠం స్థలాలను ఇచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగరాజు, అడాక్ కమిటీ సభ్యులు ఈడిగ గోపాల్, శ్రీనివాసులు రెడ్డి, చౌడప్ప పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విడపనకల్లు విద్యార్థులు


ప్రతిభా విద్యార్థులతో ఉపాధ్యాయినులు

విడపనకల్లు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముగ్గురు జిల్లా స్థాయిలో ప్రతిభ చాటారు. దీంతో పాఠశాలలో బుధవారం విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్నలక్ష్మి మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన అనంతపురంలో జరిగిన గిడుగు వెంకటరామ్మూర్తి జయంతి సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వం, పద్యపఠనం పోటీల్లో ముగ్గురు విద్యార్థులు ప్రథమ, తృతీయ బహుమతులను గెలుపొందారన్నారు. పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థులు కుళ్లాయి స్వామి పద్య పఠనంలో మొదటి బహుమతిని, వక్తృత్వ పోటీలో కే సాయియశ్వంత్ తృతీయ బహుమతిని, 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ప్రకాశ్ వ్యాస రచన పోటీలో తృతీయ బహుమతిని గెలుపొందారన్నారు. గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయులు సన్మానించారు.

సబ్సిడీ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

కూడేరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సబ్సిడీ రుణాల కోసం బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి 187 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మండలంలోని అన్ని బ్యాంకుల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారితో రుణాలు మంజూరు చేస్తే ఎలా వినియోగించుకుంటారని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ లక్ష్మీనారాయణ ఇంటర్వ్యూలను పర్యవేక్షించారు.

లారీ ఢీ కొని దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు

కూడేరు: కూడేరు నుండి తలుపూరు గ్రామం వైపు వెళ్తున్న లారీ విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టడంతో 12 స్తంభాలు, వైర్లు దెబ్బతిన్నట్లు పోలీసులు తెలిపారు. ట్రాన్స్‌కో అధికారుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు వారు తెలిపారు.

బదిలీ టీచర్లకు సన్మానం

కూడేరు: కూడేరు ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు బాల మురళీకృష్ణ, రోహిణీలకు బుధవారం పాఠశాలలో సన్మానం చేశారు. హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసులు ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు రామన్న, వెంకటేశ్, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బదిలీ అయిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.

వాహనాల తనిఖీ

విడపనకల్లు: మండల కేంద్రంలోని ఉరవకొండ, బళ్లారి 4వ జాతీయ రహదారిలో విడపనకల్లు పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ మహమ్మద్‌రఫీ మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేపట్టామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రికార్డులు లేకుండా వెళ్తున్న వారికి జరిమానా విధిస్తున్నామన్నారు. రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

4న వాహనాల వేలం

ఉరవకొండ: స్థానిక ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో సెప్టెంబర్ 4న వాహనాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ పవన్‌కుమార్ తెలిపారు. వివరాలకు స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. అనధికారికంగా బెల్ట్‌షాపులను నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

'కార్మికుల పక్షానే మా పోరాటం'

ఉరవకొండ: ఆర్టీసీ కార్మికుల పక్షాన పోరాటాలు చేసింది తమ యూనియన్ మాత్రమేనని నేషనల్ మజ్దూరు యూనియన్ డిపో కార్యదర్శి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఎన్ఎంయూ యూనియన్ ప్రారంభించి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ఆ యూనియన్ జెండాను ఎగురవేశారు. అనంతరం కార్మికులు మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్రమంలో ఎన్ఎం యూ నాయకులు రామాంజనేయులు, నారాయణస్వామి, రమణ, రాముడు పాల్గొన్నారు.